తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 214, పేజీలు : 10+4 వెల : 6.50



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



వివేకా హత్యకేసు: సిబిఐ కోర్టుకు హాజరైన అవినాష్ 2లో

ఈ యేడాది విభిన్న తరహా రాకెట్ ప్రయోగాలు: సోమనాథ్ 5లో




ముంబయిలో శుక్రవారం జరిగిన ఇండియాకూటమి సమావేశంలో సోనియా గాంధీని సత్కరిస్తున్న మమతా బెనర్జీ. చిత్రంలో ఖర్గే, ఉద్ధవ్ ఠాక్రే, నితీష్ కుమార్, రాహుల్ గాంధీ తదితరులు

## ఇండియా కూటమి ఉమ్మడిగా పోటీ

### ముంబయి సమావేశంలో నిర్ణయం, 13మందితో సమన్వయ కమిటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేయడంతోపాటు కేంద్రంనుంచి బిజెపి ఎన్డీయే కూటమిని గద్దెదించడమే ఏకైక లక్ష్యంగా భేటీ అవుతున్న ఇండియా కూటమి కీలక నిర్ణయాలనుప్రకటించింది. ఇండియా కూటమి కన్వీనర్, కో కన్వీనర్ పదవులకు ఎంపికలు జరిగినా నిర్దిష్టంగాప్రకటించలేదు. అయినా కూడా కూటమి నేతలు జెండా, అజెండాలను రూపొందించు కుంటున్నారు. శివసేన ఉద్ధవ్‌థాకరే అధ్యక్షతన జరిగిన ఈ ముంబయి రెండురోజుల భేటీలో కీలక పార్టీల అగ్రనేతలందరూ పాల్గొన్నారు. అంతేకాకుండా సీట్ల పంపకాలకు సంబంధించి 13 మందితో కొత్త కమిటీని ఏర్పాటుచేసారు. సమన్వయ కమిటీకే సర్వాధికారాలుంటాయని అందరూ ≫2

బిజెపి ఓటమి తథ్యం : రాహుల్ 2లో



## వన్ నేషన్ వన్ ఎలక్షన్

### మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ అధ్యక్షతన కమిటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని అనుసరించేందుకుగాను అందుకు గల సాధ్యాసాధ్యాలపై అధ్యయనంచేసేందుకు కేంద్రం ఒక ప్రత్యేక కమిటీని నియమించింది. ఏకకాలంలో కేంద్ర, రాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహించే వ్యవస్థను తీసుకువచ్చేందుకు కేంద్రం యోచిస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ అధ్యక్షతన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసి నివేదికలు కోరింది. సెప్టెంబరు 18నుంచి 22వ తేదీ వరకూ ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించిన కేంద్రం ఈ సమావేశాల్లోనే వన్‌నేషన్ వన్‌ఎలక్షన్ బిల్లును ప్రవేశపెడుతుందని రాజకీయ ఊహాగానాలు పెరిగాయి. అందుకు అనుగుణంగానే ఇపుడు అధికారికంగా మాజీ రాష్ట్ర ≫2



ప్రయోగానికి సిద్ధంగా ఉన్న ఆదిత్య ఎల్1

## రోదసిలోకి నేడే ఆదిత్య ఎల్-1

### సూర్యుడిపై పరిశోధనలకు ఇస్రో అపూర్వ ప్రయోగం

### ముహూర్తం : ఉ. 11.50 గం.

### ఇది 125 రోజుల సుదీర్ఘ ప్రయాణం: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మొన్న అంగారకుడు.. నిన్న చంద్రుడు.. రేపు సూర్యుడు.. గ్రహాల లక్ష్యంగా ఇస్రో జైత్రయాత్ర కొనసాగిస్తోంది. ఆదిత్య ఎల్1తో సూర్యుడి గుట్టువిప్పితే మూడు గ్రహాలకు ఉపగ్రహాలను పంపించిన ఘనత భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలకు దక్కుతుంది. ఖగోళ రహస్యాలను తెలుసుకునేందుకు ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని శనివారం ఉదయం 11.50గంటలకు శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నారు. షార్‌లోని రెండవ ప్రయోగ వేదికద్వారా ఇటీవల చంద్రయాన్-3ని ప్రయోగించిన శాస్త్రవేత్తలు, మళ్లీ ≫2

## కౌలు రైతులకు చేయూత

### రైతు భరోసా పెట్టుబడి నిధులు జమ చేసిన సీఎం జగన్

### పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రూ.11కోట్లు జమ

### వర్షాల కొరత నేపథ్యంలో సీఎం జగన్ సమీక్ష



రైతుభరోసా చెల్లింపు మొత్తాలకు సంబంధించిన భారీ చెక్కును ఆవిష్కరిస్తున్న సీఎం జగన్

**విజయవాడ,సెప్టెంబర్1, ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే ఎక్కడలేని రీతిలో కౌలు రైతులకు తోడుగా నిలిబడే ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఉద్ఘాటించారు. భూమిలేని పేదలకు సైతం తమ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. 50 నెలల తమ పరిపాలన కాలంలో ఇప్పటి వరకు 52.57లక్షల రైతు కుటుంబాలకు రూ.31,000504కోట్లు మేర పెట్టుబడి సాయం వారి ఖాతాల్లో డిబిటి విధానంలో జమచేసామన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో కౌలు రైతులకు పెట్టుబడి సాయంగా తొలి విడత నిధులను సీఎం జగన్ జమచేసారు. ఈ మొత్తాలకు సంబంధించిన భారీ చెక్కును ఆయన ఆవిష్కరించారు. పంట హక్కు సాగు పత్రాలు పొందిన వారిలో అరుహ్లైన 1,46,324 మంది ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ, కౌలుదారులు, దేవదాయ భూములను సాగు చేస్తున్న రైతులకు ఒక్కొక్కరికి రూ. 7500ల చొప్పున రూ.109.74 కోట్లు సాయం పంపిణీ చేస్తున్నారు. రాష్ట్రంలో భూయాజమానులకు వైఎస్సార్ భరోసా కింద ఏటా రూ.13500 చొప్పున పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం గత నాలుగేళ్ళగా ప్రతి ఏటా అందిస్తుంది. మేనెలలో రూ.7500లు, అక్టోబర్‌లో రూ.4వేలు. జనవరిలో రూ.రెండు వేలు చొప్పున ఏడాదికి మూడు విడుతలగా ఈ మొత్తాన్ని ప్రభుత్వం రైతుల ఖాతాల్లోకి జమచేస్తు ంది. ఇదే రీతిలో భూమిలేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలు రైతుల కుటుంబాలతో పాటు దేవదాయ, అటవీ భూముల సాగుదారులకు మూడు విడుతల్లో రైతుభరోసా మొత్తాన్ని అందిస్తోంది. ఈ వ్యవసాయ తరుణంలో తాజాగా అందజేస్తున్న సాయంతో కలిపి ఇప్పటి వరకు 5.38.227 మంది ఎస్సీ. ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలుదారులు, 3,99321 మంది అటవీ భూమి సాగుదారులు(ఆర్వోఎఫ్ఆర్ పట్టాదారులు)కు మొత్తం రూ.1,122,85 కోట్ల పెట్టుబడి సాయం అందించారు. మొత్తం రైతులందరికి కలిపి రైతు భరోసా పథకం ద్వారా 52.57లక్షల రైతుకుటుంబాలకు రూ.31.005.04 కోట్ల మేర పెట్టుబడి సాయాన్ని అందించారు. ఈ వ్యవసాయ తరుణంలో తొలివిడుత పెట్టుబడి సాయాన్ని అందించడానికి ముందు సీఎం జగన్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్‌లో ఉన్న మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు ,వ్యవసాయాదికారులు, లబ్ధిదారులతో మాట్లాడారు. దేవుడి దయతో ఇవాళ రెండు మంచి కార్యక్రమాలకు ఇక్కడి నుంచి శ్రీకారం చూడుతున్నామని సీఎం జగన్ అన్నారు. అందులో మొదటిది కౌలు రైతులకు సంబంధించి, వారితో పాటు దేవాదాయ శాఖ భూములు కౌలు చేసుకుంటున్న రైతులకు కుడా 2023-24 తొలివిడుత పెట్టుబడి సాయంగా రూ.7500లు అందిస్తున్నామని తెలిపారు., రెండో మంచి కార్యక్రమంగా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులందరికి ఇన్‌పుట్ సబ్సిడీగా ఆ సీజన్‌లో జరిగిన నష్టాన్ని, ఆ సీజన్ ముగిసే లోపలే చేతుల్లో పెడుతున్నామన్నారు. రాష్ట్రంలో అర హెకార్డు లోపు ఉన్న రైతులు దాదాపు 60శాతం మంది ఉన్నారన్నారు. ఒక హెక్టారులోపు ఉన్న రైతులు దాదాపు 60శాతం ఉన్నారన్నారు. ఒక హెక్టారు దాకా దీన్ని తీసుకుపోతే 60శాతం కాస్తా 70శాతంపై చిలుకు దాకా పోతుందన్నారు. రూ. 13,500ల పెట్టుబడి సాయంగా ఇస్తు న్నామన్నారు. ఈ సొమ్ము 60శాతం మంది రైతు లు అందరికి 80శాతం పంటలకు 80శాతం పెట్టుబడి సాయంగా అందుతోంది. దీని వల్ల వాళ్ళు బయట అప్పులు చేసుకోవాల్సిన అవసరం రాదన్నారు. కరెక్టుగా మే నెలలో రూ. 7500, అక్టోబరులో రూ.4వేలు, సంక్రాంతికి రూ.వేలు ఇస్తున్నామన్నారు. ఇన్‌పుట్ ≫2

## చంద్రబాబుకు ఐటి నోటీసులు

### సబ్‌కాంట్రాక్టుల ద్వారా రూ.118 కోట్లు అందుకున్నారని అభియోగాలు



**విజయవాడ,సెప్టెంబర్1, ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబుకు ఆదాయపన్నుశాఖ నోటీసులుజారీ చేసింది. ఇన్ఫ్రా సంస్థల సబ్ కాంట్రాక్టుల ద్వారా చంద్రబాబు రూ.118కోట్లు తీసుకున్నారనే అభియోగాలు ఉన్నాయి. టీడీపీ ప్రభుత్వ హయంలో బోగస్ సబ్ కాంట్రాక్టు సంస్థల ద్వారా చంద్రబాబు ముడుపులు పొందినట్లు ఆరోపణలున్నాయి. షాపూర్ జి పల్లోంజీ కంపెనీ ప్రతినిది మనోజ్ వాసుదేవ్ పార్థసాని ఇంట్లో ఐటీ శాఖ చేసిన తనిఖీల్లో చంద్రబాబు పాత్ర ఉన్నట్లు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. బోగస్ కాంట్రాక్టులు, వర్క్ఆర్డర్ల ద్వారా నగదుపరంగా అవకతవకలు జరిగినట్లు మనోజ్ వాసుదేవ్ స్వయంగా ఒప్పుకున్నట్లు సమాచారం. ఇందులో చంద్రబాబు కార్యదర్శి శ్రీనివాస్ పేరు వినపడింది. ఈ క్రమంలో ఇన్ఫ్రాస్ట్రక్చర్‌సంస్థల నుంచి వచ్చిన వెల్లడికానీ ఆదాయంగా ఎందుకు పరిగణించకూడదని చంద్రబాబును ఐటిశాఖ ప్రశ్నించింది. దీనిపై చంద్రబాబు అభ్యంతరాలు తెలపగా ఐటి శాఖ తిరస్కరించింది. ఆగస్టు4న హైదరాబాద్‌లోని ఐటీ సెంట్రల్ సర్కిల్ కార్యాలయం సెక్షన్ 153సి కింద చంద్రబాబుకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఈ నోటీసులకు చంద్రబాబు నుంచి స్పందన లేకుండా ఐటి శాఖ తాజాగా తాఖీదులు ఇచ్చిందంటున్నారు. ఈ అంశంపై వైకాంగ్రెస్ పార్టీనేతలు చంద్రబాబుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ట్విటరు వేదికపై వైకాంగ్రెస్ పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి చంద్రబాబుపై తీవ్ర ఆరోపణలు చేసారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు గారు ముడుపులు మింగేసి, కమీషన్లు కొట్టేసారని ఆరోపించారు. ఐటీ నోటీసులు రాకుండా అడ్డుపడాలనుకున్నా కుదర్లేదు అన్నారు. అడ్డంగా బుక్కయిన బుకాయించడం బాబుగారి నైజం అని ట్వీట్ చేసారు. చంద్రబాబుకు ఐటి నోటీసు అంశంపై టీడీపీ వర్గాల ఎటువంటి వ్యా ఖ్యానాలు చేయలేదు. చంద్రబాబుకు నోటీసులు జారీ చేసినట్లు ఐటి శాఖాధికారవర్గాలు స్పష్టం చేసాయి. చంద్రబాబు ఐటీ నోటీసు జారీ అం శంపై ఇప్పటికే జాతీయ పత్రికలు కీలక కథనాలు ప్రచురించినట్లు వైకాంగ్రెస్‌పార్టీ వర్గాలు వ్యాఖ్యా నిస్తున్నాయి.



## వివాహేతర సంతానానికి పూర్వీకుల ఆస్తిలో వాక్కు

### 'సుప్రీం' సంచలన తీర్పు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** వివాహేతర సంబంధంతో జన్మించిన సంతానానికి హిందూ చట్టాల ప్రకారం తల్లిదండ్రుల పూర్వీకుల ఆస్తిలో వాటా ఉంటుందా లేదా అనే అంశంపై దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. చెల్లుబాటుకాని లేదా రద్దుచేయదగ్గ వివాహాలద్వారా పుట్టిన ≫2

## ఐటి నోటీసులపైనా చంద్రబాబు స్టే తెచ్చుకోగలరా?

### లోకేష్ ఏమంటాడో!: మాజీ మంత్రి పేర్నినాని



**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అవినీతి జాతీయ స్థాయిలో బట్టబయలైందని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు. ఆయన అమరావతి పేరుతో డబ్బులు కొట్టేసింది నిజం కాదా?, చంద్రబాబు గుట్టు అంతా ఐటి బయటపెట్టిందన్నారు. ప్రజల ఆస్తిని చంద్రబాబు ఎలా కొట్టేస్తాడనేది ఒక జాతీయ దిన పత్రిక బహిర్గ గతం చేసిందన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2016 నుంచి చంద్రబాబు బాగోతం ఇప్పుడు బయటకు వచ్చిందన్నారు. ఇన్‌ఫ్రా సంస్థల సబ్ కాంట్రాక్టలతో రూ.118 కోట్లు ఆయన ముడుపులు తీసుకున్నారన్నారు. తన పీఏ శ్రీనివాస్ ద్వారా చంద్రబాబు ముడుపులు తీసుకున్నారన్నారు. రాజధాని అమరావతి పేరుతో దోపిడి జరిగిందన్నారు. ఈ ముడపులు బాగోతంపై ఐటీ నోటీసులు ఇచ్చిందన్నారు. చంద్రబాబుకు మనోజ్ పార్ధసాని ముడపులు ఇచ్చినట్లు తేలింది. ఈ ముడుపులను దాచి ఉంచిన ఆదాయంగా ఎందుకు పరిగణించకూడదన్నారు. ముఖ్యమంత్ర వైఎస్ జగన్మోహనరెడ్డి ఢిల్లీ వెళ్ళినప్పుడల్లా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబుకు ఐటీ నోటీ సులపై ఆయన అనుకూల మాధ్యమాలు స్పందించవన్నారు. చంద్రబాబు గుట్టురట్టు చేసిన జాతీయ మీడియాపై ఆయన కుమారుడు నారా లోకేష్‌గాని, ఆయన గాని పరువు నష్టం దావా వేయగలరా? అన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీతపై నారా లోకేష్ ఇష్టానుసారం మాట్లాడారన్నారు, మాటలు జాగ్రత్తగా మాట్లాడండి అని హెచ్చరించారు. లోకేష్ ముందు పాదయాత్రను ఆపి తనతండ్రి అవినీతిపై మాట్లాడాలన్నారు. నేరాలుచేయడంలోను, తెలివిగా సంబంధిత కేసులపై స్టేలు తెచ్చుకోవడం చంద్రబాబుకు ఆనవాయితీ అన్నారు. ఐటీ నోటీసుల విషయంలో స్టేను తెచుకోగలననే దీమా చంద్రబాబు ఉండవచ్చునన్నారు. అది నిజమా? సాధ్యమాఅన్నారు. వ్యవస్థలను మెనేజ్ చేయడంలో ఆయన దిట్టఅన్నారు.

ఆర్థిక నేరాల కథనాలపై బాబు ఏమంటారో?: మంత్రి అమర్నాథ్ 6లో

### ఆర్-5 జోన్: హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై

## స్టేకు 'సుప్రీం' తిరస్కృతి

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ప్రాంతంలోనియ ఆర్-5 జోన్ ఇళ్ళ నిర్మాణంపై ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆర్-5 జోన్‌లో ఇళ్ళ నిర్మాణం చేపట్ట వద్దంటూ ఏపీ హైకోర్టు ఇటీవల మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ హైకోర్టు ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై నేడు సుప్రీం కోర్టు జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ అంశంపై ధర్మాసనం స్పందిస్తూ ఆర్-5 జోన్ వ్యవహారానికి రాజధాని అంశానికి సంబంధం ఉందా? అని ప్రశ్నించింది. దీనిపై ఏపీ ప్రభుత్వం తరపున్యాయవాది అభిషేక్ సంఘ్వీ వాదనల వినిపించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణం కోసమే ప్రభుత్వం ఆ ప్రాజెక్టు చేపట్టింది. పట్టాల పంపిణీ చేసి ఇళ్ళ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం సంకల్పించింది., దీనిపై హైకోర్టు స్టే ఇచ్చిందని సుప్రీంకోర్టు ధర్మాసనానికి వివరించారు. ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు విన్న ధర్మాసనం స్పందిస్తూ జస్టిస్ జోసెప్ ఉత్తర్వులు తరువాతే హైకోర్టు విచారణ జరిపింది, విచారించాల్సిన అంశాలు చాలా ఉన్నందున తదుపరి విచారణ చేపడతామని జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు.

ఈ మేరకు ప్రతివాదులకు నోటీసులను ధర్మాసనం జారీ చేసింది. ఇందుకు మూడు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది. ప్రతివాదుల కౌంటరు దాఖలు చేసిన తరువాత మరో మూడు వారాల్లో రిజాయిండర్ పిటిషన్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్‌లో చేపడతామని స్పష్టం చేసింది.



## కాలినడక మార్గంలో మరో చిరుత


### ట్రాప్‌కెమెరాలో గుర్తింపు

**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలకు కాలినడక మార్గంలో ఆపరేషన్ చిరుత నిర్వహించిన టిటిడి, అటవీశాఖ ఇప్పటికే నాలుగుచిరుతలను బంధించింది. చిరుతల భయం వీడిందని భావిస్తున్న సమయంలో గురువారంరాత్రి కాలినడక మార్గంలో లక్ష్మీనరసింహాస్వామి ఆలయం సమీపంలో చిరుత ≫2

## 'హోదా'పై మోసం చేసిన జగన్

### దాని కోసం పోరాడింది టిడిపియే..

### మండలి విపక్షనేత యనమల



**అమరావతి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** వైసిపి అధికారంలోకి వస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకువస్తామని నాడు నమ్మబలికిన జగన్‌రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను దారుషంగా వంచించారని టిడిపి సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు అన్నారు. హోదా విషయంలో గత ప్రభుత్వంపై నెపం వేస్తూ సజ్జల ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రత్యేక హోదాపై రాజీపడేది లేదని ఆనాడే టిడిపి అధినేత చంద్రబాబు స్పష్టంగా చెప్పటం జరిగిందన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన హామీలు నెరవేర్చాలని కేంద్రాన్ని పలుమార్లు డిమాండ్ చేయటం జరిగిందన్నారు. అయితే ఆనాటి కేంద్రప్రభుత్వం హోదా ముగిసిన అధ్యాయమని, 14వ ఆర్థిక సంఘం ఇకపై ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హోదావద్దని చెప్పిందన్నారు. దీంతో ఏపికి హోదాతో సమానమైనవన్నీ ఇస్తా మంటూ నాటికేంద్ర పెద్దలుప్రత్యేక ఆర్థికసాయం ప్రకటించారని అన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో రగులుతున్న 'పోలవరం'

### ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సిపిఐ భారీ ర్యాలీ

### ముంపు గ్రామాలకు మెరుగైన ప్యాకేజి కోసం డిమాండ్



ఛత్తీస్‌గఢ్‌లో పోలవరం వ్యతిరేక ర్యాలీ దృశ్యం

**చింతూరు , సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** పోలవరం ముంపు సమస్య మరోసారి ఛత్తీస్‌ఘడ్‌లో రగులుకుంటుంది. పోలవరం ప్రాజెక్టునిర్మాణం వల్ల ముంపునకు గురయ్యే గ్రామాలకు ఎగువ ప్రాంతాల్లో పునరావాసం కల్పించటంతో పాటు మెరుగైన ప్యాకేజి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో 500 వాహనాలతో సుకుమా జిల్లా కేంద్రం నుండి ఎపి సరిహద్దులను ఆనుకోని ఉన్న కుంట వరకు ఈ ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. సిపిఐఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర అధ్యక్షుడు , మాజీ యంయల్ఏ మనీష్‌కుంజాం, రామ సోడిలు ఈర్యాలీకి నేతృత్వం వహించారు. పాత సర్వేల ప్రకారమే పోలవరంప్రాజెక్టు నిర్మాణంతో శబరి ఎగపోటుకారణంగా ఎపి సరిహద్దులను ఆనుకొని ఉన్న ఛతీస్‌గఢ్ ≫2



శుక్రవారం ముంబయిలో జరిగిన ఇండియా కూటమి సమావేశంలో రాహుల్, సోనియా, స్టాలిన్ తదితరులు

# బిజెపి ఓటమి తథ్యం: రాహుల్

**ముంబయి, సెప్టెంబరు 1:** దేశంలోముందస్తు ఎన్నికలు వస్తాయన్న ఊహాగానాల నేపథ్యంలో రెండురోజులపాటు ముంబయిలో కొనసాగిన ఇండియా కూటమి భేటీ విజయవంతం అయిందని 28 పార్టీలనేతలు చెపుతున్నారు. ఈకూటమి సమావేశంతర్వాత ఎఐసిసినేత రాహుల్‌గాంధీ మాట్లాడుతూ రానున్నఎన్నికల్లో ఇండియా కూటమి గెలుపు తథ్యమని, కర్ణాటకలో ఏంజరిగిందో తెలిసిందేనని, అదే తీరున తెలంగాణ, ఎంపి, రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్‌లలో కూడా కొనసాగుతుందని రాహుల్ వెల్లడించారు. మహారాష్ట్ర కాంగ్రెస్ ఎక్కడా బీటలువారలేదని, పార్టీ సిద్ధాంతాల పునాదులపై ఏర్పడిందని గాంధీ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి బిజెపిని కచ్చితంగా ఓడిస్తుందని రాహుల్ స్పష్టంచేసారు. దేశంలోప్రజలు కాంగ్రెస్‌కు బలంలేదని కొన్ని వర్గాలుపేర్కొన్నాయని, అయితే కర్ణాటకలో బిజెపిని ఓడించింది ఎవరని ఆయన ప్రశ్నించారు. మహారాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తలనుద్దేశించిమాట్లాడారు. ముంబయిలోని తిలక్ భవన్‌లో జరిగిన భేటీలో రాహుల్‌మాట్లాడుతూ దేశంలోని అత్యంతపురాతన రాజకీయ పార్టీపట్ల ప్రధాని మోడీ, ఆర్‌ఎస్‌ఎస్‌లకు భయం పట్టుకుందన్నారు. శివసేన, ఎన్సీపీ రెండూ కూడా కాంగ్రెస్ మిత్రపక్షాలేనని, గడచిన ఏడాదిలో ఈ రెండుపార్టీల్లో చీలికలు వచ్చినా భయపడాల్సింది లేదని, ఆపార్టీల్లోని కొందరు ఎమ్మెల్యేలు బిజెపితో చేతులు కలిపారని ఆయనఆరోపించారు. మహారాష్ట్రలో బిజెపి తుడిచిపెట్టుకు పోతుందని, ఆరాష్ట్రంనుంచి 48 మంది ఎంపిలను ఈసారి ఇండియా కూటమి గెలుచుకుంటుందని అన్నారు.

# ఉమ్మడిగా పోటీ

≫అంగీకరించారు. ఈనెలాఖరు అంటే 30వతేదీనాటికి సీట్ల పంపకం పూర్తిచేయాలని నిర్ణయించారు. అలాగే ఇండియాపేరిట రాష్ట్రాల్లో ర్యాలీలు, బహిరంగ సభలుకూడా ప్రారంభించాలని తీర్మానించారు. ఉమ్మడిగానే ఐడియాపేరిట లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసేందుకు ఏకగ్రీవంగా అంగీకారం కుదిరింది. అయితే రాష్ట్రాల వారీగా సీట్లపంపకంపై సమన్వయకమిటీ పర్యవేక్షణచేస్తుందని పెద్దలు ప్రకటించారు. అందరిమధ్య ఏకాభిప్రాయంకుదిరిందని, ఇపుడు ఇండియా బ్లాక్‌ను చూస్తుంటే బిజెపీ, ఎన్డీయేలకు వణుకుపుట్టుతోందని పార్టీనేతలు పలువురు సమావేశం తర్వాత వెల్లడించారు. ఇండియా కూటమి తరఫున ఈ సారి ఎన్నికల ప్రచారం జుడేగా భారత్, జీతేగా ఇండియా అన్న సందేశంతో ఉండాలనినిర్ణయించారు. అన్ని ప్రాంతీయ భాషల్లోకూడా ఈ ప్రచారంజోరుగా నిర్వహించేందుకు ఇండియా కూటమి నిర్ణయించింది. ప్రస్తుతంఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎక్కడా నేలపై నడవడంలేదని, వాళ్ళ మాత్రం మనల్ని ఘమండియా అంటే అహంకార కూటమి అని చెపుతున్నారని ఎన్సీపీ నేత శరద్‌పవార్ విమర్శించారు. పాట్నా, బెంగళూరు సమావేశాల అనంతరం ముంబయిలోజరిగిన మూడో సమావేశం కీలక అజెండాతో ముగిసింది. సీట్ల పంపకం, ఉమ్మడి పోటీ, ఉమ్మడిగానే ఇండియా బ్యానర్‌పై ర్యాలీలు, బహిరంగసభలు నిర్వహించేందుకు నిర్ణయించింది. ఇండియా బ్లాక్ లోగో, జెండాలపైనా ఏకాభిప్రాయానికి రాలేదు. ఇండియా కూటమిగుర్తును కూడా సాధించే దిశగా కూటమి నేతల్లో అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి.

**కులగణనకు మమత వ్యతిరేకత:** రాజకీయ తీర్మానాల్లో కులగణనను పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకించారు. బీహార్‌లోని అధికారంలోఉన్న జనతాదళ్‌యునైటెడ్; ఆర్జేడీ, ఉత్తరప్రదేశ్‌నుంచి సమాజ్‌వాదిపార్టీలు కులగణన నిర్వహణకు చేసిన రాజకీయ తీర్మానానికి మద్దతుపలికారు. కాగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాత్రం వ్యతిరేకించారు. అదేవిధంగా వననేషన్, వన్ ఎలక్షన్‌ను కూడాఇండియా కూటమి తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ అజెండాతోసమావేశాలు 18 నుంచి 22వ తేదీవరకూ ఐదురోజుల ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తారన్న విమర్శించారు. ఇండియా బ్లాక్ శక్తివంతం కావడంపై బిజెపికి వణుకుపుట్టుతోందని అందువల్లనే ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి వననేషన్ వన్‌ఎలక్షన్ బిల్లును ఆమోదించేసుకోవాలనిచూస్తోందని బ్లాక్‌నేతలు పేర్కొన్నారు. సీట్ల పంపకంపై ఏర్పాటుచేసిన 13 మంది సభ్యులతోకూడిన సమన్వయకమిటీతోపాటు మరో నాలుగు కమిటీలను ఏర్పాటుచేసేందుకు ఇండియా బ్లాక్ నిర్ణయించింది. ముందస్తుప్రచారంగా కూటమిని మరింత శక్తివంతమైన దిశగా నడిపించేందుకు వ్యూహాలు రూపొందించారు. రెండు పర్యాయాలు భేటీ అనంతరం ముంబయి భేటీకి 28 పార్టీలనుంచి మొత్తం 60మందికిపైగా నాయ కులు హాజరయ్యారు. కాంగ్రెస్‌పార్టీనుంచి సోనియాగాంధీ, రాహుల్, ఖర్గేలతోపాటు కెసి వేణుగోపాల్, ఆర్జేడి నుంచి తేజస్వి యాదవ్, లాలూప్రసాద్‌యాదవ్; డిఎంకెనుంచి ఎంకె స్టాలిన్, ఎన్సీపీనుంచి శరద్‌పవార్; సుప్రియా సూలే, ఎన్సీనుంచి ఫరూక్ అబ్దుల్లా, ఆప్‌నుంచి అరవింద్‌కేజ్రీవాల్, పిడిపినుంచి మెహబూబా ముఫ్తీ, శివసేననుంచి ఉద్ధవ్‌థాకరే, జెడియునుంచి నితీష్‌కుమార్, బెంగాల్ సిఎంమమతా బెనర్జీ, సిపిఎంనుంచి సీతారామ్ ఏచూరి, సిపిఐనుంచి డి.రాజా, సమాజ్‌వాదిపార్టీనుంచి అఖిలేష్‌యాదవ్ వంటి కీలక నాయకులందరూ పాల్గొన్నారు.

# వన్ ఎలక్షన్

≫తి కోవింద్ అధ్యక్షతన కమిటీని కూడాప్రకటించారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంవల్లనంతో ఖర్చు ఆదా అవుతుందని ప్రధానిమోడీ అనేక సందర్భాల్లో చెప్తునే చెప్పారు. బిజెపి, ప్రధానిమోడీ కూడా అనేక సందర్భాల్లో ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ వచ్చారు. పార్టీ మేనిఫెస్టోలో కూడా చేర్చారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో అజెండాలో కూడాచేర్చారు. అయితే ఇపుడు కొత్తగా మాజీ రాష్ట్రపతి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీ వననేషన్ వన్ ఎలక్షన్ బిల్లును తీసుకువచ్చే సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తుంది. పార్లమెంటరీ స్థాయీ సంఘం, లా కమిషన్, నీతి ఆయోగ్ సంస్థలు అంతకుముందే ఈ బిల్లునుపరిశీలించాయి. తుదిమ నివేదికలను కూడా కేంద్రానికి అందజేసాయి. బహుశ ఇందు కోసమే కేంద్రం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఐదురోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఐదు రాష్ట్రాలకు ఎన్నికలు జరగను న్నాయి. వీటన్నింటికీ నవంబరు చివరినాటికే ప్రకటించాల్సి ఉంది. వచ్చే ఏడాది మేనెలలోనే లోక్‌సభ పదవీకాలం కూడా పూర్తవుతుంది. ఈలోపు ఐదు రాష్ట్రాల ఎన్నికలతోపాటు లోక్‌సభ ఎన్నికలు కూడా ఏకకాలంలో నిర్వహించేందుకు వీలుగానే ఈ బిల్లు ఇపుడు హడావిడిగా తీసుకు వస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి 1967 వరకూ లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు జరిగాయి. 1968, 1969 సంవత్సరాల్లో కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు ముందస్తుగానే రద్దయ్యాయి. 1970లో లోక్‌సభను కూడా రద్దుచేసారు. దీనితో ఎన్నికల షెడ్యూలులో అనుకోని మార్పులు వచ్చాయి. లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికలు కూడా వేరువేరుగా నిర్వహించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎన్డీయే ప్రభుత్వం, ప్రత్యేకించి బిజెపి ఈ ఏకకాలంలో ఎన్నికలకు మద్దతిస్తోంది. మోడీ 2020 నవంబరులో ఎన్నికల సంఘం అధికారుల సమావేశంలో ఈ ప్రతిపాదనను ప్రకటించారు. భారత్‌లో ప్రతినెలా ఎన్నికలు జరుగుతున్నాయని, దీనివల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతోందని, అందువల్ల ప్రభుత్వ ధనం కూడా వృధా అవుతోందని, ఏకకాలంలో ఎన్నికలు ఎందుకు నిర్వహించకూడదని ఆనాడుప్రస్తావించారు. అయితే మోడీప్రస్తావిస్తున్న ఈ వననేషన్ వన్ ఎలక్షన్‌ను ఇండియా కూటమి తీవ్రంగా వ్యతిరేకించింది. తాము స్వేచ్ఛగా నిష్పాక్షిక ఎన్నికలు డిమాండ్ చేస్తున్నామని, కమిటీ భారత ఒక్కటేనని అందని, ఎవ్వరూ ప్రశ్నించలేరని, ప్రస్తుత ఎన్డీయేప్రతిపాదన నిష్పాక్షిక ఎన్నికల డిమాండ్‌ను పక్కదారి పట్టించేదేనని ఆరోపించింది. సమాజ్‌వాదిపార్టీ నాయకుడు ఎంపి రామ్‌గోపాల్‌యాదవ్ మాట్లాడుతూ ఈప్రతిపాదన గతంలోకూడా వచ్చిందని, ఈ అంశంపై సమగ్ర చర్చలు జరగాలని సూచించారు. ఐదురోజుల సమావేశాల్లో కేవలం రబ్బర్ స్టాంప్ నిర్ణయాలే ఉంటాయని, ఇది ఎంతయినా తప్పుడు విధానమేనని అన్నారు.



కంప్యూటర్ బటన్ నొక్కి రైతు భరోసా మొత్తాలు జమ చేస్తున్న సీఎం జగన్

# కౌలు రైతులకు చేయూత

≫సబ్సిడీకి సంబంధించి మొన్న వర్షాల వల్లగోదావరికి భారీ వరదలు వచ్చాయన్నారు. ఈ సీజన్ ముగిసేలోపుగానే 4,879 హెక్టార్లల్లో రకరకాల పంటలు ఆగస్టులోపు నష్టపోయిన 11,373 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా ఈ రోజు రూ.11కోట్లు వాళ్ళ చేతికి కరెక్టుగా సమయానికి పెట్టడం జరుగుతుందన్నారు. ఈ గొప్ప కార్యక్రమం ద్వారా రూ.1,977 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తూ రైతు నష్టపోకుండా చేయుతనిచ్చేకొని నడిపించే కార్యక్రమం చేసామన్నారు. దాంతో పాటు ఇప్పటికే రూ.38కోట్లు ఫ్లడ్ రిలీఫ్‌లో భాగంగా వాళ్ళందరికి సాయం చేసామన్నారు. వరద వల్ల నష్టపోయిన రైతన్నలకు నారుమడులు, నాట్లు వేసిన పొలాల రైతులందరికి వెనువెంటనే వారిని ఆదుకుంటున్నామన్నారు. పంటలు వేసుకోనేందుకు 80శాతం రాయితీతో వరి విత్తనాలు ఆర్బీకేల ద్వారా ఇప్పటికే సరఫరా చేసి తోడుగా నిలబడగలిగామన్నారు. సహకార రంగంలో గొప్ప మార్పు తెస్తూ అమూల్‌ను తీసుకొచ్చామన్నారు. ఏకంగా 8సార్లు అమూల్ వచ్చిన తరువాత రేటు పెరిగిందన్నారు. కేవలం ఈ నాలుగు సంవత్సరాలు మనందరి ప్రభుత్వంలో జరిగిన మార్పులకు ఇదొక తార్కాణం అన్నారు. ఈ రోజు చేస్తున్నవి కూడా అందులో భాగంగా కొనసాగిస్తున్నామన్నారు. రైతులకు మంచి జరగాలని మనసారా కోరుకుంటూ మంచి చేస్తున్న ప్రభుత్వానికి దేవుడి చల్లని దీవెనలు, ప్రజలు చల్లని ఆశీస్సులు ఎల్లకాలం ఉండాలని మనసారా ఆకాంక్షిస్తూ బటన్ నొక్కే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. ప్రభుత్వానికి దేవుడి చల్లని దీవెనలు, ప్రజల చల్లని ఆశీస్సులు ఎల్లకాలం ఉండాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు సీఎం జగన్ అన్నారు. వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, పశుసంవర్థక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, ఏపీ అగ్రికల్చరల్ మిషన్ వైస్ ఛైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస జవహర్‌రెడ్డి తదితర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమీక్షకు అనుసరణగా వర్షాల పరిస్థితులు, కంటిన్జెన్సీ ప్రణాళికపై సీఎం సమీక్షను నిర్వహించి పలు సూచనలను చేసారు.

# రోదసిలోకి నేడే ఆదిత్య ఎల్-1

≫అదే చోటు నుంచి సూర్యయాన్ ప్రయోగిస్తున్నారు. ఈ అంతరిక్ష యాత్ర మొదటిదశలో ఏకంగా 125 రోజులపాటు జరుగుతుందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ప్రయోగానికి ముందు ప్రకటించారు. సూర్యుడికి, భూమికి మధ్యనున్న ఐదు లాగ్రాంజ్ పాయింట్లలో ఎల్1ను ఇస్రో ఎంచుకుంది. భూమికి ఏకంగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఎల్1 పాయింట్ ఉంటుంది. అక్కడి నుంచి సూర్యగోళం కొన్ని కోట్ల కిలోమీటర్ల దూరం ఉంటుంది. అయితే ఎల్1 పాయింట్‌లో ఆదిత్య ఎల్1 ఉపగ్రహం క్షేమంగా చేరినట్లయితే అక్కడి నుంచి సూర్య పరిశోధనలకు సాధ్యమవుతుంది. శాస్త్రవేత్తలు ఈ పాయింట్‌నే ఎందుకు ఎన్నుకున్నారంటే సరిగ్గా అక్కడి కక్ష్యలో తిరిగే మన ఉపగ్రహం ఇటు భూమికి గాని, అటు సూర్యుడికిగాని గురుత్వాకర్షణ శక్తి కోల్పోతుంది. ఈ కారణంగా ఎక్కువ రోజులు అదే ప్రాంతంలో ఉండి సూర్యుడి గుట్టురట్టు చేస్తుంది. ఈ ఆదిత్య ఎల్1 ఉపగ్రహంలో ఏడు అత్యంత శక్తివంతమైన పేలోడ్స్‌ను అమర్చారు.

**కొంచెం దూరం దాటితే...**లాగ్రాంజ్ పాయింట్ ఎల్1ను దాటి కొంచెం దూరం సూర్యుడి వైపు ఆదిత్య ఎల్1 ఉపగ్రహం దూసుకెళితే అనర్థం తప్పదు. శాస్త్రవేత్తలు దీన్ని ముందుగానేఊహించారు. సూర్యుడికి దగ్గరగా వెళుతుంటే గురుత్వాకర్షణ శక్తి పెరిగి మరికొంతదూరం ఆ ఉపగ్రహం మళ్లినట్లయితే అక్కడ ఉన్న వేడికి తట్టుకోలేక ఉపగ్రహం కాలిపోతుంది. ఈ కారణాల చేత కేవలం ఎంచుకున్న ప్రదేశంలో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టాల్సి ఉంది. శనివారం పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ అంతరిక్షంలో నిర్దేశించిన కక్ష్యకు 1475 కిలోల బరువున్న ఆదిత్య ఎల్1ను ప్రవేశపెడుతుంది. ఆ తర్వాత మొన్నటి చంద్రయాన్-3 ప్రయోగంలాగే మొదట భూకక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని సక్రమమైన మార్గంలో మళ్లిస్తారు. భూకేంద్రాల నుంచి ఎన్ని రైజింగ్ ఆపరేషన్లు జరుగుతాయని ఇస్రోఛైర్మన్ సోమనాథ్‌నుప్రశ్నిస్తే అంతరిక్షంలో చేరిన తర్వాత వాటిసంఖ్య ప్రకటిస్తామన్నారు.

**ఏడు ఉపకరణాలతో ఎంతో మేలు:** ఆదిత్య ఎల్1లో పొందుపరిచిన ఏడు పేలోడ్లు ఎంతో ముఖ్యమైనవి. వీటిలో నాలుగు రిమోట్ సెన్సింగ్ పేలోడ్లు కాగా, మూడు ఇన్‌సైడ్‌టు పేలోడ్లు ఉన్నాయి. వీటిని నాలుగు ఒకచోట, మూడు ఒకచోట అమరిక చేసి పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్‌లోని శీర్షభాగంలో హీట్‌షీల్డ్ మధ్య అమర్చారు. ఇందులో రెండుఉపకరణాలు సూర్యుడి ఉపరితలాన్ని, అక్కడి నుంచి వస్తున్న కాంతి ఉష్ణోగ్రతలను లెక్కిస్తాయి. మరో రెండు పేలోడ్లు సూర్యుడి నిర్మాణం, రసాయనాలు, పరమాణువులు వంటివి గుర్తించి భూకేంద్రాలకు అప్పగిస్తాయి. ఇంకో రెండు పేలోడ్లు సోలార్ విండ్స్ సమాచారం అందిస్తాయి. చివరిది మాగ్నటిక్ ఫీల్డ్ సమాచారం ఇస్తుంది. ప్రస్తుతం చంద్రయాన్-3లోని ప్రజ్ఞాన్ రోవర్, విక్రమ్ ల్యాండర్‌లు కూడా చంద్రుడి రహస్యాలను శోధించి భూకేంద్రాలకు పంపించినట్లే ఆదిత్య ఎల్1 అదే విధంగా సూర్యుడి రహస్యాలను భూకేంద్రాలకు పంపిస్తుంది. **400 కోట్ల వ్యయం** ఇస్రో అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆదిత్య ఎల్1 ప్రయోగానికి రూ.400 కోట్లు వెచ్చించినట్లు తెలుస్తోంది. **మొదలైన కౌంట్‌డౌన్**: శ్రీహరికోటలో పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం 12.10 గంటలకు కౌంట్‌డౌన్ మొదలైంది. 23గంటల 40 నిమిషాల పాటు జరిగే ఈ కౌంట్‌డౌన్‌లో రాకెట్‌లోని రెండు ద్రవ ఇంధన దశలను నింపుతారు. అనంతరం ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వంటి సాంకేతిక సౌకర్యాలను పరిశీలించి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ చంద్రయాన్-3 తెచ్చిన పరిశీలించి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఆయనకు ఇప్పటికే షార్‌లోని శాస్త్రవేత్తలు, అధికారులు, సమీపంలోని సూళ్లూరుపేట ప్రజలు కూడా ఘనంగా స్వాగతం పలికారు.

# వివేకా హత్య కేసు.. సిబిఐ కోర్టుకు హాజరైన అవినాష్ రెడ్డి
## తదుపరి విచారణ 22వ తేదీకి వాయిదా

**హైదరాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి శుక్రవారం నాడు నాంపల్లిలోని సిబిఐ కోర్టుకు హాజరయ్యారు. వివేకా హత్య కేసు విచారణ సందర్భంగా అవినాష్ రెడ్డితో పాటు ఇదే కేసులో నిందితులుగా వుండి చంచల్‌గూడ జైల్లో రిమాం డులో వున్న వై.ఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, ఉదయ్ శంకర్ రెడ్డి ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉదయ్‌కుమార్ రెడ్డిలను పోలీసులు భద్రత మధ్య కోర్టు లో హాజరు పరిచారు. దీనిపై విచారణ జరిపిన సిబిఐ కోర్టు న్యాయమూర్తి ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 22వ తేదీకి వాయిదా వేశారు. కాగా ఈ కేసులో అ వినాష్ రెడ్డి కోర్టుకు హాజరుకావడం ఇదిరెండవసారి కావడం గమనార్హం.

## వారం - వర్జ్యం

**2-9-2023 శనివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పుబ్బ
తదియ రా.12-45; ఉత్తరాభాద్ర సా.04-57
వర్జ్యం తె.04-21 ల 05-52
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఉత్సాహంగా గడుపుతారు.

**మిథునం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**కర్కాటకం:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించడం మంచిది. వాహన యోగం.

**సింహం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** దూర ప్రాంత ప్రయాణం చేస్తారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**తుల:** ఆకస్మిక సంఘటనలు జరిగినా మనో ధైర్యంతో ఎదుర్కొంటారు.

**వృశ్చికం:** ఆత్మీయుల నుండి శుభ సమాచారం అందుకుంటారు.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి.

**మకరం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు, ఓర్పు వహించండి.

**కుంభం:** ఉద్యోగులకు స్థాన చలనం. శారీరక శ్రమ అధికం. వృత్తులు వాయిదా.

**మీనం:** కుటుంబ సమస్యలుంటాయి. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఛత్తీస్‌గఢ్‌లో రగులుతున్న 'పోలవరం'

≫లోని ఒకప్పటి బస్తర్ జిల్లా నేటి సుకుమా జిల్లా కుంట బ్లాక్ పరిధిలోని బెంజమ్‌గుండా, మెట్టగూడ, పెద్దకిసోలి, దొండ్ర, అసిరిగూడ, ఇంజారం, ఫందిగొండ, కుంట, వెంకటాపురం గ్రామాలకు ముంపుకు గురవుతాయని, వాటిలో నివశిస్తున్న 18510 మంది ముంపు భారీన పడతారని అప్పటి సర్వేల్లో తెల్చారు. కాని 22 వరదల తరువాత ఆ లెక్కలు కాకిలెక్కలు అని తేలటంతో పాటు లీడార్ సర్వేతో పోలవరం పెగ్‌మార్క్‌లో మార్పులు చోటుచేసుకున్నాయి. దాంతో ముంపు గ్రామాల సంఖ్య పెరిగింది. పోలవరం వద్ద మొదటి కాంటూరు స్థాయికి 41.15కి నీటిని నిలిపితె ముంపు గ్రామాల సంఖ్య పెరగవచ్చని తాజా అంచనాలు సూచిస్తున్నాయి. అయితె పోలవరం నిర్మాణం పై ఎపిలో నిర్వహించిన తాజా సర్వేలు, పత్రికా ప్రకటనలు ,ఆర్ అండ్ ఆర్ గ్రామ సభలు, భూసేకరణ వంటి కార్యక్రమాలు కాని, అటువంటి సర్వేలు కాని సరిహద్దులను ఆనుకొని ఉన్న ఛత్తీస్‌ఘడ్‌లోకాని, ఒరిస్సాలో కాని జరిగిన దాఖలాలు లేవు. దాంతో పోలవరం నిర్వాశితుల సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించాలని, ముంపు గ్రామాలను సర్వేచేసి పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించాలని, మెరుగైన ప్యాకేజి ముంపు భాధితులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆ రాష్ట్ర సిపిఐ నాయకత్వం ర్యాలీకి పిలుపునిచ్చింది. దాంతో శుక్రవారం ముంపు గ్రామాల నుంచి భారీ ఎత్తున ద్విచక్రవాహనాలపై సుకుమా చేరుకోని అక్కడి నుండి 78కిలోమీటర్లల దూరంలో ఎపి సరిహద్దుల్లోని కుంట వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాలక ప్రభుత్వం తక్షణం సర్వేలు చేపట్టడంతో పాటు దీనిపై కీలకప్రటన చేయాలని ఛత్తీస్ఘడ్ ప్రభుత్వాన్ని నాయకులు డిమాండ్ చేశారు.

# మరో చిరుత

≫పులి సంచరించడాన్ని సిబ్బంది ట్రాప్ సిసి కెమెరాలో గుర్తించారు. దీంతో ఈ ప్రాంతంలో ఇప్పటికే ఏర్పాటైన బోను వద్దఅటవీశాఖ సిబ్బంది మరిన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఇప్పటికే కాలినడక మార్గంలో చిరుతల సంచారంతో భక్తుల భద్రతకు టిటిడి అన్ని విధాలా భద్రతా చర్యలు తీసుకుంది. మధ్యాహ్నం తరువాత వందమంది భక్తులను గుంపుగా మెట్లమార్గంలో అనుమతించడం, సాయంత్రం 6గంటల నుంచి ఉదయం 6గంటల వరకు ద్విచక్రవాహనాలు నిషేధం, మధ్యాహ్నం తరువాత 12ఏళ్ళలోపు పిల్లలను, తల్లిదండ్రులను మెట్లమార్గంలో అనుమతించడంలేదు. అంతేగాక దివ్యదర్శనం టోకెన్ భక్తులు వాహనాల్లో తిరుమలకు చేరుకునేలా వీలుకల్పించారు. కాలినడకమార్గానికి సమీపంలోనే అటవీప్రాంతం ఉండటంతో చిరుతను పట్టుకునేందుకు ఏర్పాట్లు చేశామని, ఇందుకోసం కెమెరా ట్రాప్స్‌తో నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నట్లు సిపిఎఫ్ నాగేశ్వరరావు, డిఎఫ్ఓ సతీశ్‌రెడ్డి తెలిపారు.

# ఆస్తిలో హక్కు

≫పిల్లలు చట్టబద్ధమైన వారసులేనని కోర్టు తెలిపింది. అందువల్ల హిందూ వారసత్వ చట్టం కింద హిందూ అవిభాజ్య కుటుంబంలో తల్లి దండ్రులకు వచ్చే పూర్వీకుల ఆస్తిలో ఈ పిల్లలు కూడా వాటా పొందేందుకు హక్కు ఉంటుందని స్పష్టం చేసింది. 2011 నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ అభ్యర్థనపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివైచంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఇటీవల విచారణ జరిపింది. చెల్లుబాటు కాని లేదా రద్దు చేయదగ్గ వివాహాల నుంచి పుట్టిన పిల్లలకు తల్లి దండ్రుల ఆస్తిలో హక్కు ఉంటుందని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయని ధర్మాసనం తెలిపింది. అయితే అలాంటి సంతతికి తల్లిదండ్రుల పూర్వీకుల ఆస్తిలో వాటా ఉండదంటూ గతంలో సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన అభిప్రాయాలతో ఇప్పటి సిజెఐ ధర్మాసనం విభేదించింది. చెల్లుబాటు కాని లేదా రద్దు చేయదగ్గ వివాహాల ద్వారా పుట్టిన సంతానానికి తల్లిదండ్రులకు వారి పూర్వీకుల ద్వారా వచ్చిన వారసత్వ ఆస్తిలో వాటా పొందే హక్కు ఉంటుందని వెల్లడించింది.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:01/09/23

DAY - SINGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 921212
2nd Prize Rs.7000/- 95473
3rd Prize Rs.3500/-
23915 32549 41728 55512 62235
65272 66030 75575 86620 90086
4th Prize Rs.200/-
1316 4154 6097 6713 7017 7280 8000
9200 9310 9360
5th Prize Rs.100/-
0401 2609 3333 3902 5339 5357 9111
9355 9628 9676
6th Prize Rs.50/-
0042 1126 2974 4352 5338 7114 8744
0215 1329 2995 4360 5360 7391 8747
0257 1858 3060 4422 5381 7486 8799
0291 1885 3109 4437 5541 7533 8843
0383 1886 3133 4542 5599 7915 9213
0427 2021 3214 4581 5956 7940 9221
0443 2324 3345 4762 6000 8032 9313
0518 2397 3391 4803 6197 8093 9530
0550 2454 3435 4936 6433 8247 9680
0576 2469 3473 4989 6561 8263 9892
0654 2505 3491 5173 6585 8321
0679 2617 3690 5213 6652 8342
0824 2734 4045 5220 6665 8545
0828 2853 4151 5275 6690 8649
1006 2962 4330 5310 6694 8664

DAY - KUIL SERIES Dr No:202
1st Prize Rs.100000/- 193120
2nd Prize Rs.7000/- 40284
3rd Prize Rs.3500/-
01478 06705 27624 39043 40136
41762 50802 60844 90839 92791
4th Prize Rs.200/-
0118 1227 2379 2431 4906 5564 5765
7169 7998 9728
5th Prize Rs.100/-
0204 0809 1365 2188 2541 4548 4875
7816 8303 9139
6th Prize Rs.50/-
0130 1647 3590 4989 5901 8179 8999
0258 1706 3733 5047 6158 8275 9010
0540 1946 3931 5125 6383 8289 9035
0547 2038 3937 5149 6553 8312 9040
0567 2177 3938 5176 6689 8360 9160
0662 2276 4024 5225 6724 8400 9282
0687 2702 4229 5227 6878 8420 9348
0698 2891 4276 5264 7260 8637 9398
0716 2968 4613 5292 7429 8788 9453
0726 3003 4638 5318 7466 8804 9921
0979 3153 4666 5608 7488 8841
1173 3375 4678 5671 7625 8880
1356 3458 4933 5741 7656 8891
1532 3521 4955 5838 7765 8938
1571 3563 4959 5900 7838 8959

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:01/09/23

DAY - ROSA SERIES Dr No:202
1st Prize Rs.100000/- 413830
2nd Prize Rs.7000/- 04916
3rd Prize Rs.3500/-
02497 04812 17380 25734 38262
38334 39228 60148 64369 92385
4th Prize Rs.200/-
0355 0400 0936 3337 3462 4250 4508
4561 4598 7123
5th Prize Rs.100/-
0198 0916 1741 1985 2808 2877 3581
5017 5344 7680
6th Prize Rs.50/-
0030 1040 2699 4473 5802 7652 9296
0213 1128 2803 4480 5934 7743 9344
0240 1149 2812 4516 5995 7824 9491
0275 1219 2903 4555 6113 8025 9507
0307 1319 3120 4579 6359 8181 9563
0347 1382 3306 4731 6549 8216 9653
0420 1418 3563 4803 6660 8312 9911
0514 1633 3707 4875 6771 8370 9942
0542 1769 3726 5221 6959 8446 9968
0646 1996 3877 5264 7110 8694 9995
0698 1999 3882 5314 7134 8777
0734 2238 3935 5558 7159 8823
0839 2334 4030 5672 7429 8978
0889 2389 4041 5673 7431 9009
0991 2467 4256 5700 7622 9079

DAY - DEAR SERIES Dr No:202
1st Prize Rs.100000/- 533760
2nd Prize Rs.7000/- 60833
3rd Prize Rs.3500/-
02405 12533 26481 35110 44797
50597 56394 61035 77344 99001
4th Prize Rs.200/-
0424 2194 2218 3931 5241 5418 5866
6861 8374 9067
5th Prize Rs.100/-
0304 1558 4175 4990 5042 5063 5424
5541 7078 7741
6th Prize Rs.50/-
0095 1803 3323 4454 6014 7210 9000
0237 2024 3469 4465 6029 7258 9118
0356 2084 3527 4506 6033 7524 9164
0451 2095 3579 4549 6040 8049 9570
0811 2362 3590 4849 6137 8050 9601
0851 2460 3637 4854 6218 8164 9613
0905 2482 3731 4858 6229 8190 9657
0918 2536 3786 5141 6247 8225 9857
0945 2586 3834 5153 6297 8294 9863
1012 2672 4014 5367 6500 8439 9905
1107 2775 4081 5434 6506 8443
1343 2928 4109 5718 6509 8602
1468 3023 4110 5774 6703 8607
1546 3118 4201 5862 6728 8630
1690 3175 4447 5878 7201 8976

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:01/09/23

DAY - THANGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 372903
2nd Prize Rs.7000/- 03508
3rd Prize Rs.3500/-
03151 32126 46778 48970 49459
58064 75065 75659 85130 90524
4th Prize Rs.200/-
0904 1476 2694 3913 3991 4241 6025
6496 7508 7927
5th Prize Rs.100/-
0243 1328 1505 1883 2304 3075 4337
5897 7004 8339
6th Prize Rs.50/-
0011 1621 3246 4492 6423 7839 9221
0331 1656 3251 4699 6513 8028 9290
0431 1746 3292 4885 6654 8121 9539
0553 1853 3397 5187 6719 8227 9637
0602 1857 3420 5340 6871 8231 9712
0816 1918 3422 5478 6897 8238 9714
0883 2275 3443 5593 6948 8329 9728
0966 2318 3615 5746 7214 8337 9771
1104 2325 3736 5773 7220 8426 9975
1130 2404 3909 5781 7373 8427 9992
1242 2729 4038 5823 7421 8751
1258 3029 4144 5840 7457 8762
1275 3093 4177 5997 7459 8847
1443 3135 4253 6403 7484 8911
1608 3164 4406 6404 7783 9211

DAY - VAIRAM SERIES Dr No:61
1st Prize Rs.50000/- 187984
2nd Prize Rs.7000/- 48646
3rd Prize Rs.3500/-
00964 22972 27060 50213 55725
59335 61263 89438 99703 99735
4th Prize Rs.200/-
0810 0875 1053 2660 4037 4971 8173
8278 9706 9729
5th Prize Rs.100/-
1293 1549 1687 1832 3057 3623 5147
6355 6406 7677
6th Prize Rs.50/-
0015 1670 3162 4637 6299 7884 9007
0062 2051 3186 4641 6362 7951 9123
0106 2067 3202 4687 6637 7961 9126
0170 2322 3374 5007 6659 8189 9133
0258 2348 3447 5112 6874 8197 9137
0320 2415 3860 5532 6997 8236 9140
0339 2461 4028 5690 7269 8245 9255
0772 2467 4094 5801 7382 8285 9290
0895 2745 4128 5849 7604 8317 9779
0920 2914 4213 5870 7680 8326 9915
1018 3056 4297 6017 7715 8358
1054 3060 4408 6036 7784 8503
1220 3065 4431 6099 7849 8693
1327 3131 4434 6176 7852 8842
1402 3145 4564 6269 7879 8937

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:01/09/23

DAY - NALLANERAM SERIES Dr No:202
1st Prize Rs.50000/- 497122
2nd Prize Rs.7000/- 35019
3rd Prize Rs.3500/-
07251 09269 33258 55572 60705
62855 72570 72975 86871 99483
4th Prize Rs.200/-
2337 2764 3094 3307 4314 5623 6336
7181 7300 9887
5th Prize Rs.100/-
0056 3024 3633 3634 4147 5148 7221
7413 8661 9169
6th Prize Rs.50/-
0231 1688 2732 4001 6655 7472 9119
0504 1721 2853 4560 6758 7522 9188
0506 1759 2886 4774 6827 7576 9201
0646 1851 2896 4821 6858 7618 9275
0740 1995 3072 4822 6931 7928 9332
0766 2120 3080 4830 6940 7992 9431
0891 2203 3151 5171 6957 8049 9450
0935 2243 3153 5209 7023 8193 9530
0962 2319 3199 5345 7099 8266 9594
0982 2321 3374 5856 7103 8285 9673
1177 2358 3592 5876 7332 8343
1407 2429 3787 6024 7359 8568
1454 2474 3898 6300 7423 8668
1534 2692 3923 6345 7463 8763
1537 2718 3941 6596 7470 9058

DAY - MANI SERIES Dr No:61
1st Prize Rs.50000/- 546437
2nd Prize Rs.7000/- 76120
3rd Prize Rs.3500/-
14391 30869 31174 34384 40320
40412 57252 65794 90491 98784
4th Prize Rs.200/-
0106 1018 1386 1541 1690 3662 5146
5402 6164 6199
5th Prize Rs.100/-
0103 0329 0677 3120 3227 5993 6045
8821 9114 9917
6th Prize Rs.50/-
0023 1057 2440 4056 5572 7838 9006
0040 1086 2568 4063 5581 7855 9064
0057 1131 2592 4134 5709 7904 9210
0059 1375 2654 4139 5813 7935 9214
0312 1411 2815 4246 5952 7974 9248
0336 1563 2847 4437 6269 8198 9383
0407 1655 2861 4473 6313 8534 9402
0422 2014 3480 4492 6339 8628 9844
0460 2047 3492 4521 6505 8638 9891
0536 2063 3630 4652 6546 8665 9980
0587 2144 3744 4704 6685 8767
0626 2248 3858 4961 6723 8811
0683 2262 3968 5011 7089 8879
0933 2266 3998 5556 7193 8881
0951 2316 4021 5566 7384 8996

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:01/09/23

DAY - KUMARAN SERIES Dr No:202
1st Prize Rs.50000/- 633529
2nd Prize Rs.7000/- 78612
3rd Prize Rs.3500/-
03303 04041 18095 37446 50575
53211 71888 75952 77654 91317
4th Prize Rs.200/-
0777 0919 2006 2638 2817 2868 5526
5593 6175 7841
5th Prize Rs.100/-
0590 2003 2770 3023 4920 5899 8839
9041 9900 9994
6th Prize Rs.50/-
0259 1898 3449 4411 5562 7259 8945
0433 1923 3460 4492 5684 7286 8959
0534 1991 3462 4515 5759 7307 9064
0627 2032 3482 4659 5894 7499 9132
0693 2310 3533 4731 6083 7563 9174
0751 2477 3542 4770 6208 7801 9636
0798 2626 3558 4784 6321 7976 9681
0851 2740 3563 4816 6396 8082 9718
1083 3069 3644 4983 6407 8092 9836
1112 3128 3656 5102 6434 8145 9999
1171 3214 3665 5149 6490 8287
1268 3218 3673 5302 6595 8423
1307 3318 3843 5314 6597 8520
1751 3388 4030 5348 6622 8629
1802 3448 4127 5455 6811 8870

DAY - VISHNU SERIES Dr No:202
1st Prize Rs.50000/- 582227
2nd Prize Rs.7000/- 85104
3rd Prize Rs.3500/-
18376 45023 49760 50566 63631
63925 77088 80782 84372 97921
4th Prize Rs.200/-
1367 1603 1638 4036 4346 5970 7184
9330 9460 9857
5th Prize Rs.100/-
0656 1201 2304 3868 4361 5243 5361
5404 7385 9257
6th Prize Rs.50/-
0022 1570 2662 4913 6661 7840 9046
0024 1697 3013 4960 6887 7895 9087
0134 1712 3181 4972 6899 7947 9090
0421 1815 3496 5078 6917 7975 9298
0432 1948 3532 5173 7051 8031 9315
0476 1956 3754 5257 7192 8172 9415
0530 1977 3885 5278 7229 8241 9490
0704 2039 3932 5299 7233 8336 9813
0853 2165 4020 5432 7297 8363 9944
1010 2194 4026 5550 7336 8593 9992
1102 2310 4193 5867 7376 8678
1189 2315 4477 5987 7401 8744
1380 2383 4709 6470 7477 8809
1455 2395 4759 6506 7546 8826
1502 2519 4872 6540 7661 8927

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:01/09/23

SWARNALAXMI SERIES Dr No:202
1st Prize Rs.50000/- 913116
2nd Prize Rs.7000/- 68342
3rd Prize Rs.3500/-
13600 24538 35217 35424 46716
57140 57910 68829 81440 92746
4th Prize Rs.200/-
1327 1741 1792 3436 6689 7745 7962
8827 9042 9843
5th Prize Rs.100/-
1346 1674 2891 4503 5276 5497 5987
8711 8844 9584
6th Prize Rs.50/-
0344 1532 3098 4511 6443 7516 8845
0524 1551 3133 4592 6452 7573 9117
0607 1679 3169 4687 6470 7714 9236
0633 1695 3173 4978 6542 7788 9284
0654 1858 3403 5072 6640 8065 9446
0669 1910 3423 5138 6711 8103 9499
0756 2181 3551 5290 6714 8128 9517
0833 2313 3576 5338 6813 8196 9544
0893 2337 3650 5361 6840 8202 9824
1203 2451 4023 5452 6901 8428 9898
1208 2705 4132 5794 6972 8468
1215 2757 4221 6183 6981 8642
1330 2842 4267 6291 7250 8675
1339 2919 4326 6358 7385 8745
1365 2977 4364 6395 7414 8749

DAY - LION SERIES Dr No:61
1st Prize Rs.50000/- 389744
2nd Prize Rs.7000/- 67608
3rd Prize Rs.3500/-
12145 23416 34741 45105 45488
56244 67120 78591 89275 91325
4th Prize Rs.200/-
0403 1307 3281 3405 3844 4511 5104
7284 8874 8889
5th Prize Rs.100/-
0344 0948 1598 5854 6304 6570 6930
7921 9452 9615
6th Prize Rs.50/-
0017 1156 2398 3781 5979 7897 9405
0090 1201 2555 3857 6064 8025 9438
0101 1216 2738 4025 6242 8027 9455
0217 1243 2777 4380 6250 8108 9516
0349 1264 2917 4519 6362 8254 9616
0355 1377 3067 4651 6376 8428 9644
0365 1435 3187 4891 6395 8560 9728
0368 1523 3253 4989 6439 8569 9900
0436 1609 3327 5181 6623 8573 9912
0550 1637 3345 5230 7081 8743 9979
0616 1685 3401 5281 7107 8929
0787 2030 3603 5299 7132 9055
0828 2127 3625 5685 7260 9057
0830 2205 3667 5686 7795 9208
1073 2338 3778 5954 7862 9350

# అష్టవినాయక గృహంలో గదుల వసతి సరిగాలేదు

**లడ్డూల నాణ్యతను పెంచండి**

**వైకుంఠ ఏకాదశికి దర్శన టిక్కెట్లు విడుదల చేయండి**

**నడకమార్గంలో చిరుతల నుంచి రక్షణకు ఫ్లైఓవర్ నిర్మించండి**

**'డయల్ యువర్ ఇఒ'కు భక్తులు**



**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనానికి తిరుమలకు వచ్చే సామాన్యభక్తులకు వసతికోసం కేటాయించే అష్టవినాయక విశ్రాంతి గృహంలో గదుల్లో వసతులు సరిగా లేవని రామాంజనేయులునుండి రాజారావు, హైదరాబాదునుండి వినత తెలిపారు. సీనియర్ సిటిజన్లకు ఆఫ్‌లైన్‌లో దర్శన టిక్కెట్లు ఇవ్వాలని కోరారు. ఈ ప్రశ్నలకు సమాధానంగా ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ వృద్ధులు,దివ్యాంగులకు సంబంధించిన దర్శన కోటా పరిమితంగా ఉందని, అధికశాతం భక్తుల కోరిక మేరకు ఆన్‌లైన్‌లో ఈ టిక్కెట్లు విడుదల చేస్తున్నామన్నారు. అష్టవినాయక గదులు 55ఉన్నాయని, నాన్‌ఏసి చేసి 150 రూపాయల అద్దె లెక్కన సామాన్యభక్తులకు కేటాయిస్తామన్నారు. అతిథిభవనాల్లో విశాలంలో 45గదులను ఏసి చేసి గీజర్ వసతి కల్పిస్తున్నామన్నారు.ధర్మగిరి నుండి గోవింద స్వామి మాట్లాడుతూ 40 ఏళ్ళ క్రిందట లడ్డూల నాణ్యత బాగుండేదని, ఇప్పుడు కలకండ శాతం ఎక్కువైందన్నారు. భక్తుల సలహాలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా మెయిల్ ఐడి ఇవ్వాలని కోరారు. ఇందుకు సమాధానంగా అప్పట్లో పరిమితంగా లడ్డూలు తయారుచేసేవారని, ఇప్పుడు రోజుకు 5లక్షల లడ్డూలు తయారుచేస్తున్నాం.దిట్టం ప్రకారం తయారవుతున్నాయని, నాణ్యత పెంచేందుకు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నామన్నారు. భక్తులు కాల్‌సెంటర్‌కు కూడా ఫోన్‌చేసి సూచనలు, సలహాలు ఇవ్వచ్చని తెలిపారు. వైకుంఠ ఏకాదశి' దర్శనానికి సంబంధించిన దర్శన టిక్కెట్లు సెప్టెంబర్ మొదటివారంలో విడుదల చేస్తే బావుంటుందని హైదరాబాద్‌నుంచి శంకర్‌గౌడ్ కోరారు. డిసెంబర్ దర్శన టిక్కెట్ల కోటాతో కలిపి వైకుంఠ ఏకాదశి దర్శన టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో 'డయల్ యువర్ ఇఒ'.కార్యక్రమం జరిగింది. దేశం నలు మూలల నుండి 28 మంది భక్తులు తమతమ సూచనలు, సలహాలు,ఫిర్యాదులు చేశారు. టిటిడి జెఇఒ సదాభార్గవి, సివిఎస్‌ఓ నరసింహాకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్‌ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, పిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి తదితరులతో కలిసి ఇఒ సమావేశం నిర్వహించారు. నంద్యాలనుండి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామంలోని ఆలయం దేవాదాయశాఖ పరిధిలో ఉందని, ధూపదీపనైవేద్యాలకు సహాయం చేయాలని కోరారు. దీనిపై ఇఒ ధర్మారెడ్డి స్పందిస్తూ దేవాదాయశాఖ కమిషనర్‌కు తెలియజేయాలని ,మేము కూడా సిఫార్సు చేస్తామని తెలిపారు. నెల్లూరునుంచి వెంకటరమణ మాట్లాడుతూ సుదర్శనసత్రంలో మరుగుదొడ్లు సరిగా లేవన్నారు. దీనిపై స్పందించిన ఇఒ 60 సంవత్సరాల క్రిందట నిర్మించినవని, బోర్డు నిర్ణయం మేరకు మరో మూడు సంవత్సరాల్లో కొత్తవి నిర్మిస్తామన్నారు. తణుకు నుండి వరప్రసాద్ మాట్లాడుతూ అంగప్రదక్షిణ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో ఇవ్వాలని కోరారు. ఇఒ స్పందిస్తూ ఆఫ్‌లైన్‌లో ఎక్కువమంది క్యూలైన్‌లో వేచివుండటం వల్ల ఇబ్బంది పడుతున్నారు. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌నుంచి రామకృష్ణ మాట్లాడుతూ తిరుమలలో గదులు దొరకడం లేదన్నారు.దీనికి ఇఒ సమాధానంగా 50వేలమంది భక్తులు బసచేసేలా గదులు ఉన్నాయి. లక్షమందికిపైగా భక్తులు దర్శనం చేసుకుంటున్నారు.అందరికీ గదులు దొరకడం సాధ్యంకాదు. తిరుపతిలోనూ బసచేయాలని కోరారు. అనకాపల్లినుండి కృష్ణ మాట్లాడుతూ అన్నప్రసాదంలో భోజనం బాగా ఉంటుందని, నాణ్యత పెంచాలని సూచించారు. ఈ ప్రశ్నకు ఇఒ కూడా అంగీకరిస్తూ టెండర్లద్వారా బియ్యం కొనుగోలు చేస్తున్నామని, నాణ్యత తగ్గిందని గుర్తించామన్నారు. ప్రస్తుతం రైస్‌మిల్లర్లనుండి బియ్యం కొనుగోలు చేసేందుకు నిర్ణయించామన్నారు. మరింత నాణ్యంగా అన్నప్రసాదాలు తయారు చేస్తామన్నారు.



## సామాన్యభక్తులకు సంతృప్తికర సేవలు

**టిటిడి పాలకమండలి సభ్యులుగా ముగ్గురు ప్రమాణం**

**తిరుమల,సెప్టెంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** లక్షలాది వరకు రోజువారీగా తిరుమలకు భక్తులు దేవదేవుని దర్శనానికి వస్తున్నారని, వారందరికీ సంతృప్తికరంగా సేవలందించేందుకు కృషి చేస్తామని టిటిడి ఇఒ,పాలకమండలి ఎక్స్‌అఫిషియో సభ్యుడు ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. ఈయనతో బాటు శుక్రవారం ఉదయం టిటిడి సభ్యులుగా డాక్టర్ కేతన్‌దేశాయ్,తిప్పేస్వామి ప్రమాణస్వీకారం చేశారు. 53వ టిటిడి ధర్మకర్తలమండలిలో సభ్యులుగా వీరు బాధ్యతలు చేపట్టారు. స్వామి వారి సన్నిధిలో బంగారువాకిలిలో టిటిడి జెఇఒ సదాభార్గవి ప్రమాణస్వీకారం చేయించారు. స్వామివారి దర్శనానంతరం బోర్డు సభ్యులకు రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు,చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒలు లోకనాథం, గోవిందరాజన్ పాల్గొన్నారు.

## అయ్యన్నపై కక్షసాధింపునకే అక్రమ అరెస్టులు: చంద్రబాబు ఖండన

**ప్రభుత్వంపై విమర్శలే నేరమైతే..మంత్రుల వ్యాఖ్యలు, విద్వేష ప్రసంగాలకు జీవితాంతం వారిని జైల్లో పెట్టాలి**



**అమరావతి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడిపై అక్రమ కేసులు, అరెస్టును తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తే అరెస్టు చేస్తారా? అంటూ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. రాష్ట్రంలో పోలీసులే ప్రతిపక్ష నేతలను కిడ్నాప్ చేసే దారుష పరిస్థితులు దాపురించా యన్నారు. ప్రభుత్వాన్ని గట్టిగా విమర్శించే అయ్యన్నపై అక్రమ కేసులు, అరెస్టుతో కక్ష సాధిస్తున్నారని అన్నారు.ప్రభుత్వాన్ని తూర్పారబట్టే బిసి నేత అయ్యన్నపై మొదటి నుంచి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని అన్నారు. అయ్యన్నపాత్రుడికి 41ఎ నోటీసు ఇవ్వటానికే పోలీసులు వచ్చి ఉంటే.. కిడ్నాప్ తరహాలో ఎయిర్‌పోర్టు నుంచి తీసుకెళ్లాల్సిన , నిర్బంధించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ప్రభు త్వంపై అయ్యన్న విమర్శలే నేరమైతే, మంత్రులు, వైసిపి నేతలు రోజూ చేస్తున్న వ్యాఖ్యలకు, విద్వేష ప్రసంగాలకు జీవితాంతం జైల్లో పెట్టాలని అన్నారు. అసమర్థ మాఫియా పాలకులను విమర్శించక ఏం చేస్తారని, ధైర్యం ఉంటే తమపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెపాలని అన్నారు. జగన్ చేస్తున్న తప్పులు, నేరాల్లో ఇలా అక్రమ కేసులు బనాయించటం ద్వారా పోలీసులు భాగస్వాములయితేవాళ్లు తీవ్రమైన మూల్యంచెల్లిస్తారని చంద్రబాబు హెచ్చరించారు.

# అవయవదానంపై మరింత అవగాహన

**లోకకల్యాణార్థం త్వరలో మహా వరుణయాగం**

**18నుండి 26వతేదీ వరకు ఆర్జితసేవలు రద్దు**



**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** అవయవాలను మార్పిడి చేసే అత్యుత్తమ వ్యవస్థ తిరుపతి స్విమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో ఉందని, ప్రాణాపాయస్థితిలో (మరణానికి దగ్గరగా)ఉన్న రోగులనుంచి గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ వంటి అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చే దాతలకు మరింత అవగాహన కల్పించేలా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంటుందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. అవయవాలను దానం చేస్తే అవసరమైన వారికి కొత్తజీవితాన్ని ప్రసాదించవచ్చని అన్నారు. అవయవదానంపై అందరూ అవగాహన పెంచుకుని ఇతరులకు తెలియజేయాలని కోరారు. టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో ఇప్పటివరకు 1,882మంది చిన్నారులకు గుండె శస్త్ర చికిత్సలు, ఐదుగుండె మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించా రన్నారు. లోకకల్యాణార్థం త్వరలో తిరుచానూరులో మహావరుణయాగం నిర్వహించనున్నామని చెప్పారు. ఈనెల 18వతేదీ నుండి 26వతేదీ వరకు తొమ్మిదిరోజులుపాటు తిరుమలేశుని సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నందున ఆలయంలో అష్టదళపాదపద్మారాధన,తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊం జల్‌సేవ, సహస్రదీపాలంకారసేవలు రద్దుచేశామన్నారు.ముందస్తుగా ఆర్జితబ్రహ్మోత్సవం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకున్న గృహస్థులనువారికి సూచించిన వాహనసేవలకు మాత్రమే అనుమతించడం జరుగుతుందని చెప్పారు. శుక్రవారం ఉదయం అన్నమయ్యభవనంలో 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు భక్తులనుద్దేశించి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ దేవదేవునికి జరగనున్న బ్రహ్మోత్సవాల్లో సామా న్యభక్తులకు పెద్దపీట వేయను న్నామ న్నారు. వాహనసేవలతోబాటు స్వామి వారి దర్శనం సంతృప్తి కరంగా కల్పిం చేలా చూస్తామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.18వతేదీ సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పట్టు వస్త్రాలు తీసుకువస్తారని, స్వామివారికి సమర్పించిన అనంతరం పెద్దశేషవా హనసేవలో పాల్గొంటారని తెలిపారు. 22న గరుడసేవ, 23న స్వర్ణరథం, 25న రథోత్సవం, 26న చక్రస్నానం,ధ్వజావరోహణం నిర్వహిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు 18వతేదీ 2024 సంవత్సరం టిటిడి క్యాలండర్లు, డైరీలు ముఖ్యమంత్రి విడుదల చేస్తారన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయంతో నిర్మించిన 501 ఆలయాలకు ధూపదీపనైవేద్యాలకోసం నెలకు 5వేల రూపాయలు లెక్కన 25.05లక్షలరూపాయలు నిధులు విడుదల చేస్తున్నా మన్నారు. ఈనెల 4వతేదీ నుండి6వరకు తిరుపతి అలిపిరి వద్ద ఉన్న ఎస్వీ శిల్పకళాశాలలో శిల్పాల తయారీ,ఆలయనిర్మాణంపై సదస్సు జరగనుందన్నారు. తెలుగురాష్ట్రాలతోబాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి నిపు ణులు విచ్చేసి మెళకువలను తెలియజేస్తారన్నారు.నడకమార్గాల్లో భక్తుల భద్రతకు అన్ని చర్యలు తీసుకున్నామని ఇఒ తెలిపారు. ఆగస్టునెలకు సంబం ధించి 22.25లక్షలమంది భక్తులు దర్శనం చేసుకోగా కానుకల ద్వారా హుండీ ఆదాయం 120.05కోట్లు రూపాయలు లభించదని వెల్లడించారు. 1.09కోట్ల లడ్డూలు విక్రయించామని, 9.07లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పిం చారన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, సివిఎస్‌ఓ నరసిం హాకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వ రరావు, ఎస్‌ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, పిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి, వసతికల్పన డిప్యూటీ ఇఒ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదిత్య ఎల్ 1 విజయవంతం కావాలి

**శ్రీవారిసేవలో ఇస్రో శాస్త్రవేత్తలు**

**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీహరికోటలోని సతీష్‌దావన్ అంతరిక్షపరిశోధనశాల నుండి శనివారం సూర్యమండలంలోకి ప్రయోగించనున్న ఆదిత్య ఎల్ 1విజయవంతంకావాలని కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవారిని ప్రార్థించినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. ఇప్పటికే చంద్రయాన్ 3 విజయవంతంగా తన ప్రక్రియ ప్రారంభించి భారత్ ఖ్యాతిని ప్రపంచంలో ఇనుమడింపజేసిందన్నారు. ఇప్పుడు ఆదిత్యఎల్ 1 ప్రయోగం విజయవంతమై,భారత్ ఖ్యాతిని ఇనుమడింపజేయాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం నమూనా రాకెట్‌తో వెంకన్న ఆశీస్సులందుకున్నారు.



## ఎన్‌హెచ్‌ఆర్‌ఎస్ జెసి నూతన కార్యవర్గం

**తిరుపతి,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ మానవహక్కుల ,సామాజిక న్యాయం కమిషన్ తిరుపతి,అన్నమయ్యజిల్లాల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. మానవహక్కుల పరిరక్షణకు కంకణబద్ధులుకావాలని కోరుతూ కమిషన్ రాష్ట్ర ఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా బి.బాబు, అన్నమయ్యజిల్లా అధ్యక్షుడుగా దేవరపల్లి వెంకటేశ్, రాష్ట్ర కార్యదర్శిగా ఎ.మునికృష్ణ, కె.దేవరాజులు, ఏ.మోహనరూప, మహిళ విభాగం రాష్ట్రకార్యదర్శిగా డిఎం చంద్రకళను నియమిస్తూ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మెహతాబ్ రాయ్ ఉత్తర్వులు జారీచేశారు. చిట్టిబాబు నియామకపు ఉత్తర్వులు అందజేశారు.

## చంద్రబాబు అడిగిన ప్రశ్నలపై ప్రభుత్వ పెద్దల మౌనం

**ఇసుక అక్రమ తవ్వకాలపై సిబిఐ విచారణ కోరే దమ్ము ప్రభుత్వానికి ఉందా?**

**టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి డిమాండ్**



**అమరావతి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నాలుగేళ్లుగా జగన్‌రెడ్డి ఇసుక మాఫియా రూ.40 వేల కోట్ల ఇసుక దోపిడీ సాగిందని తెదేపా అధినేత చంద్రబాబు ఆధారాలతో సహా ప్రభుత్వాన్ని కొన్ని ప్రశ్నలు అడిగితే ప్రభుత్వ పెద్దలు మౌనం వహించారని, కొద్దిరోజుల క్రితం జేపీ పవర్ వెంచర్స్ క్వార్టర్లీ ఆడిట్ రిపోర్టుల్లోని అంశాల ఆధారంగా తాను లేవనెత్తిన ప్రశ్నలపై కూడ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేదని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. శుక్రవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లను తన పార్టీ నేతలకు పంచిపెట్టిన జగన్‌రెడ్డి సామంతరాజుల ద్వారా నెలనెలా తాడేపల్లి ప్యాలెస్‌కు కప్పం వచ్చేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకున్నారనేది రాష్ట్రమంతా విదితమే అన్నారు.. మొన్న మీడియాతో మంత్రి పెద్దిరెడ్డి జేపీ పవర్ వెంచర్స్ సంస్థ క్వార్టర్లీ ఆడిట్ రిపోర్ట్‌లోని అంశాపై మాట్లాడతారని అనుకుంటే, ఉత్తుత్తి ప్రజంటేషన్‌తో తన ప్రెస్‌మీట్ మొత్తాన్ని కామెడీ షో మార్చారని అననఆనరు.. తనకు అలవాటు లేని పనులు చేస్తే ఇలాగే అభాసుపాలు అవ్వాల్సి వస్తుందని మంత్రికి మొన్నటి ప్రెస్‌మీట్‌తో బాగా అర్థమై ఉంటుందన్నారు. జేపీ పవర్ వెంచర్స్ సంస్థ సబ్ కాంట్రాక్ట్ ఇవ్వటంపై మీడియా ప్రశ్నలకు కూడ పెద్దిరెడ్డి ఎవరో.. ఎవరికో. సబ్ కాంట్రాక్టు ఇస్తే మాకేంటి సంబంధమంటూ అడ్డగోలుగా మాట్లాడారని అన్నారు.

ఇసుక అనేది ప్రజా సంపద అని, దానిపై ఒక కంపెనీ వ్యాపారం చేస్తున్నపుడు ఆ సంస్థ సక్రమంగా పన్నులు కడుతుందో, లేదో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మంత్రిపై ఉందన్నారు. వాస్తవాలు అన్నీ తెలిసి మంత్రి కావాలనే బుకాయించారని ఆయన మాటల్ని బట్టి స్పష్టంగా అర్థమైందన్నారు.జయప్రకాశ్ సంస్థ రాష్ట్రంలో ఇసుక వ్యాపారం చేసి రెండేళ్లలో రూ.107 కోట్లు నష్టపోయారన్నది వారి జీఎస్టీ లెక్కల ద్వారా అర్థమవుతుందని, రాష్ట్రంలోఇసుక వ్యాపారం చేసి, ఒక సంస్థ రెండేళ్లలో రూ.107 కోట్లు నష్టపోయిందంటే ఈ రోజున బడికి వెళ్లే పసిపిల్లాడు కూడ నమ్మే పరిస్థితి లేదన్నారు. తన ధనదాహంతో జగన్‌రెడ్డి భారీ యంత్రాలతో ఇష్టానుసారం రీచ్‌లలో కోట్ల టన్నులు ఇసుక తవ్వకాలు జరపబట్టే నేషనల్ గ్రీన్ ట్రిబునల్ 110రీచ్‌లలో ఇసుక తవ్వకాలు నిలిపేయాలని ఆదేశించిందని గుర్తుచేశారు.రాష్ట్రంలోని కొన్నివందల రీచ్‌లలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకా లపై తక్షణమే సిబిఐ విచారణ జరగాలన్నారు. 40వేల కోట్లు దిగమింగిన ఇసుకా సురుడి మాఫియా ముఠా ఆటకట్టించాలన్నారు.రాష్ట్రంలో ఇసుక తవ్వకాలన్నీ ఎంతో పారదర్శకంగాజరుగుతున్నాయని బుకాయిస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి సిబిఐ విచారణ జరిపించమని కేంద్రాన్ని కోరేదమ్ము, ధైర్యంఉందా? అని పట్టాభి సవాల్ విసిరారు.

## ఓటమి తప్పదన్న భయంతోనే వైఎస్సార్సీ దొంగ ఓట్లు నమోదు

**ఓటర్ల జాబితా సవరణ పేరుతో అక్రమాలు**

**కేంద్ర ఎన్నికల సంఘానికి చంద్రబాబు ఫిర్యాదుతో వైఎస్సార్సీ నేతల ఉలికిపాటు**

**టిడిపి సీనియర్‌నేత తెనాలి శ్రావణ్‌కుమార్**

**అమరావతి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో దౌర్జన్యం, దోపిడీలు, విధ్వంసాలతో పాలన సాగిస్తున్న వైకాపా ప్రభుత్వానికి తన పాలనపై నమ్మకం లేక వచ్చేఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతోనే దొంగోట్లు నమోదు చేయించటం, తెదేపా సానుభూతిపరుల ఓట్లను తొలగించే కుట్రలకు తెరతీశారని తెదేపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2019 ఎన్నికల మాదిరే రానున్న ఎన్నికల్లో కూడ దొంగ ఓట్లతో గెలవాలన్నదే జగన్‌రెడ్డి, అతని ప్రభుత్వం దురాలోచన అన్నారు. ప్రజాబలం లేదని తెలిసి, అధికారుల సాయంతో మంత్రులు, ప్రభుత్వ పెద్దలు దొంగ ఓట్ల సృష్టిపై దృష్టిసారించారని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలను తెదేపా అధినేత చంద్రబాబు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లటంతో వైకాపా ప్రధాన నేతలు, జగన్‌రెడ్డి అనుంగు అనుచరులు బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. ఇష్టానుసారంగా ఫామ్-7 దరఖాస్తులు చేసే పనిని తన పార్టీ వారికి అప్పగించారన్నారు. ఓటరు జాబితాలో మార్పులు చేయటం, టిడిపికి పడతాయి అనుకున్న ఓట్లను పోలింగ్ బూత్‌ల వారీగా విడగొట్టటం వంటి పనులు చేస్తున్నారని దుయ్యబట్టారు.. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం యథేచ్ఛగా ఓట్లు తొలగించటంపై టిడిపి అధినేత చంద్రబాబు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తే వైకాపాకు వచ్చిన ఇబ్బంది ఏంటని? ప్రశ్నించారు. ఆ పార్టీ నేతలు ఎందుకు ఉలికిపడుతున్నారని అన్నారు.



2014లో ఎన్నికలు పూర్తయితే , 2015లో జరిగిన ఓట్ల తొలగింపుతో అప్పటి తెదేపా ప్రభుత్వానికి ఏం సంబంధం అని అన్నారు. ఓట్లు తొలగించాల్సిన అవసరం అప్పటి ప్రభుత్వానికి ఏముందని అన్నారు. 2015-16లో తెదేపా రాష్ట్రంలో 50లక్షల ఓట్లు తొలగించిందని వైకాపా నేతలు విజయ సాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి, సజ్జల వంటి వారు చెప్పటం కేవలం దుష్ప్రచారమే అన్నారు. కేవలం ప్రజల్ని తప్పుదోవ పట్టించటానికి వారు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. బూత్‌లు, పోలింగ్ స్టేషన్ల వారీగా ఇన్ని ఓట్లు తొలగించాల్సిందేనని మంత్రులు అధికారులపై ఒత్తిడి తెస్తున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు.. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు విరు ద్ధంగా ఒక కుటుంబంలోని ఓట్లను పోలింగ్ బూత్‌ల వారీగా ఎందుకు విడగొడుతున్నారో వైకాపా ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక ఇంట్లో ఉండే 4,5 ఓట్లను వివిధ పోలింగ్ బైత్‌లకు, ఒక వీధిలోని ఓట్లను పలు రకాల పోలింగ్ స్టేషన్లకు మార్చింది నిజంకాదా?అని ప్రశ్నించారు. పోలింగ్ స్టేషన్‌కు ఇన్ని ఓట్లు చొప్పున తొలగించాల్సిందేనని మంత్రి సీదిరి అప్పలరాజు, మేరుగ నాగార్జున, పెద్దిరెడ్డి బహిరంగంగా ఆదేశాలు ఇచ్చింది నిజం కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో గంపగుత్తగా నమోదైన ఫామ్-7 దరఖాస్తులపై కేంద్ర ఎన్నికల సంఘం లోతైన విచారణ జరిపి, అనర్హుల ఓట్లు తొలగించి అర్హులైన వారు ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, ఓటర్ల జాబితా సవరణ పేరుతో వైకాపా పాల్పడిన అక్రమాల నిగ్గుతేల్చి తప్పుచేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



## వైఎస్ఆర్ కుటుంబమంటే కాంగ్రెస్‌కు గౌరవం

**షర్మిల కాంగ్రెస్‌లో చేరికతో సంతోషం: టి సిఎల్‌పి నేత భట్టివిక్రమార్క**

**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబమంటే కాంగ్రెస్‌పార్టీకి గౌరవం ఉందని, సముచిత గుర్తింపు నిస్తుందని, టివైసిపి నేత వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లోకి వస్తే చాలాసంతోషమని తెలంగాణ సిఎల్‌పి నేత భట్టివిక్రమార్క అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. షర్మిల కాంగ్రెస్‌లోకి రావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన భట్టి ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకున్నారు.రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆదిత్య ఎల్1 విజయానికి శివయ్యకు పూజలు

**శ్రీకాళహస్తీశ్వరాలయంలో అతిథుల తాకిడి**

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** సాంకేతిక రంగంలో తనదైన సత్తా చాటిన ఇస్రో మరో ప్రయోగానికి సిద్ధమయ్యారు. ఇస్రో ఏ ప్రయోగం చేపట్టినా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని ఆలయంలో పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈనేపథ్యంలో చంద్రునిపై కాలుమోపిన రోవర్ దిగిన స్థలానికి శివుని పేరును పెట్టారని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు.ఈ నేపథ్యంలో శనివారం సూర్య ప్రయోగాల కోసం ఇస్రో శ్రీకారం చుట్టింది.ఈ నేపథ్యంలో శనివారం ప్రయోగించనున్న ఆదిత్య ఎల్ 1 పి ఎస్ఎల్‌వి సి 57 విజయానికి శివయ్యకు పూజలు నిర్వహించుటకు ఇస్రోకు చెందిన డైరెక్టర్లు డాక్టర్‌మోహన్,డాక్టర్ పాత్ర యశోద,ఎం ఎస్ గుప్తాలు శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఒ సాగర్‌బాబు పర్యవేక్షణలో ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్‌ఇన్స్‌పెక్టర్ హరి యాదవ్‌లు ఏర్పాట్లు చేసారు. వారు శనివారం ప్రయోగించే గ్రహం విజయవంతం కావాలని కోరుకుంటూ వాయులింగేశ్వరుని సన్నిధిలో పూజలు జరిపారు. జగ్గాలను చల్లగా చూసే తల్లిజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి మొక్కుకున్నారు. తరు వాత గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులచే ప్రత్యే కాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందించారు. ఏర్పాట్లును టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షించారు.

**విజయమే లక్ష్యంగా . . .** ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని సన్నిధిలో ప్రతి ప్రయోగం ముందు దర్శనం చేసుకో వటం,పూజలు నిర్వహించటం తరువాత విజయవంతమైన తరువాత మొక్కులు తీర్చుకోవటం జరగుతుందన్నారు.ఇది తమకు సెంటిమెంట్ అని వివరించారు.ఈ నేపథ్యంలో చంద్రయాన్ విజయానికి స్వామిని మోకరిల్లి ధన్యవాదాలు తెలిపా మని శనివారం ప్రయోగించే ప్రతిష్టాత్మక ప్రయోగం విజయం సాధించాలని కోరుకున్నామన్నారు. చంద్రయాన్‌తో ప్రపంచ దేశాల్లో భారత కీర్తి ప్రతిష్టలు మిక్కిలి ఇనుమడించాయన్నారు. ప్రతి ప్రయోగం విజయవంతం కావటానికి స్వామి ఆశీస్సులే ప్రధానం అన్నారు. శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో ఉన్నంత సేపు ఏదో తెలియని అనుభూతి కల్గుతుందన్నారు.



శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో పూజలు జరుపుతున్న ఇస్రో డైరెక్టర్లు


**రష్యాభక్తుల సందడి:** శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో రష్యాకు చెందిన మహిళా భక్తులు శివయ్య సన్నిధిలో పూజలు జరిపించుకున్నారు. ఇటీవల కాలంలో ప్రతి నెల విదేశీ భక్తులు వస్తున్నారు.ముఖ్యంగా అరబ్ దేశాలు, అమెరికా, రష్యా, మలేషియా భక్తులు స్వామి సేవలో పాల్గొంటున్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం 20మంది రష్యాదేశస్తులు ఆలయంలో భక్తి శ్రద్దలతో పూజలు జరుపుకోవటం ఆలయంలోని కళను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసారు. వారు ఎంతో శ్రద్ధగా ఆలయంలోని శిల్పకళకు సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకుంటున్నారు.కళల పై వారి శ్రద్ధాశక్తులకు ఇదే నిదర్శనం.

## పోలీసులా? వైఎస్సార్సీ ఏజెంట్లా?

**ఇరువర్గాల కొట్లాటలో టిడిపి నేతలపై కేసులు సిగ్గుచేటు**

**జగన్ అరాచకాలకు వంతపాడే పోలీసులపై ప్రైవేటు కేసులు వేస్తాం**

**ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం**



**అమరావతి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** అర్ధరాత్రి వేళ గోడలు దూకి జనా ల్నిఎత్తుకెళ్లిపోతున్నారు. తెల్లవారుజామున వచ్చిన్కలాక్కుని తీసుకెళ్తున్నారు. వచ్చేది పోలీసులో, కిడ్నాపర్లో తెలియని పరిస్థితి ఇపుడు రాష్ట్రంలో నెలకొందని ఎపి తెదేపా అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తంచేశారు. తాజాగాపల్నాడుజిల్లా మాచర్లపరిధిలోని గొట్టి పాళ్ల గ్రామంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో తెలుగుదేశం పార్టీ శ్రేణులే ఎక్కువుగా గాయపడ్డా రని, అయినా ఇపుడు విచారణ పేరుతో తెదేపా శ్రేణులను పోలీసులు ఎత్తుకెళ్లటం ఆశ్చర్యం కల్గిస్తోందని అన్నారు. గంగలకుంటకు చెందిన గోలసం శ్రీకృష్ణ, మేడబోయిన శ్రీను (మల్లయ్య), మేడబోయిన పిచ్చయ్య, కడియం వెంకటేశ్వర్లును ఎందుకు, ఎక్కడికి తీసుకెళ్తున్నారో కూడ చెప్పకుండా ఎత్తుకు పోవటం జగన్‌రెడ్డి అరాచకానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎంతటి ప్రమాదంలో ఉందో ఈ ఘటనలే ఉదాహరణ అన్నారు. దాడికి గురైన వారికి ఆశ్రయం కల్పిం చినందుకు అరెస్టులు చేస్తారా? అని ప్రశ్నించారు. తల్లిని,చెల్లిని రోడ్డున పడేసిన కసాయికి బాధితులకు అండగా నిలవటం తప్పుగానే కన్పిస్తుందేమో అన్నారు. నిన్నటికి నిన్న ఐటిడిపి కార్యకర్తను అర్ధరాత్రి గోడలు దూకి లాక్కెళ్లి తర్వాత 41 నోటీసులిచ్చేందుకు అని చెప్పటం పోలీసు వ్యవస్థ ఏస్థాయిలో దిగజారిందో స్పష్టమవుతోందని అన్నారు. జగన్ రెడ్డి అరాచకాలకు ఏజెంట్లుగా వ్యవహరించే పోలీసులపై న్యాయపోరాటం చేస్తామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.ప్రతి కేసులోనూ ప్రైవేటు కేసు వేస్తామని, అక్రమంగా అదుపులోకి తీసుకున్న తెదేపా శ్రేణులను వదిలిపెట్టాలని డిమాండ్ చేశారు.

# విద్యుత్ కార్మిక సమ్మెకు హైకోర్టు అనుమతి

**విజయవాడ,సెప్టెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** డిమాండ్ల పరిష్కారం కోసం విద్యుత్తు కార్మిక సంఘాలు విజయవాడలో నిర్వహించనున్న ధర్మాకు ఏపీ హైకోర్టు అనుమతిని ఇచ్చింది.విద్యుత్తు సంఘాలు తమ సమస్యలపై ఆందోళనకు పోలీసులు అనుమతిని ఇవ్వడం లేదంటూ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.తమకు ధర్నాకు అనుమతినివ్వాలని కోరుతూ విద్యుత్తు సంఘాలు వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది.వారిక షరతులతో కూడిన అనుమతిని మంజూరు చేసింది.ఈ నెల 10న ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటలలోపు ధర్నా చేసుకోవాలని ఉద్యోగుల సంఘానికి సూచించింది.గతంలో పోలీసులు ధర్నాకు అనుమతని ఇవ్వక పోవడాన్ని సవాలు చేస్తూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్,ఏపీ విద్యుత్తు కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్, ఏపీ విద్యుత్తు ట్రేడ్ యూనియన్‌లు హైకోర్టులో వ్యాజ్యం దాఖల చేసాయి.ఈ కేసులో వాదోపవాదాలు విన్న తరువాత హైకోర్టు ఉద్యోగ సంఘాలకు కార్మిక హక్కుల పరిధిలో ఆందోళనకు అనుమతించింది. ధర్నాను పూర్తిగా చట్ట పరిధిలో శాంతిభద్రతలకు ఇబ్బంది కలిగించకుండా నిర్వహించుకోవచ్చునన్నారు.ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు ధర్నాకు అనుమతినిచ్చింది.ఆ మేరకు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.24/VMC/CDB/2023-24, Dt.01-09-2023
GGMP, Roads, Engagaing of Water Tankers, Drains, Steps, water supply, RCC, Repairs, HDPE Pipe Line, Pipe Lines, Community Halls, Wall, Culverts, Slabs, Greenery (91 works)-Est. Amount 1646.10 Lakhs
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in
S/d-
For COMMISSIONER

వార్త

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే, మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.

-రహీమ్‌ఖాన్

# మాదకద్రవ్యాల ముప్పు!

మాదకద్రవ్యాల వ్యసనం వినాశనానికి దారితీస్తుందని,దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు పదేపదే చెబుతున్నారు. కానీ అంతకు రెట్టింపుస్థాయిలో యేడాదియేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఈ వ్యసనం పదిహేనేళ్ల నుంచి ఇరవైఐదేళ్లలోపు యువతీ యువకులపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాల సంఖ్య అదుపులేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితిలో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకోవడానికి, హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. మహిళలపై నేరాలకు పాల్పడుతున్న నిందితుల్లో అధికశాతం మద్యం మత్తులోనో, లేక ఈ మాదకద్రవ్యాల మత్తులో ఉన్నవారేననే విషయం పోలీసుల దర్యాప్తులో బయటపడింది. 2004లో భారత్‌లో కోటి డెబ్భైలక్షల మందికిపైగా మత్తుమందుల వాడకందార్లు ఉండగా 2015నాటికి అది ఏడు కోట్లకు చేరుకొని ప్రస్తుతం దాదాపు పదిహేను కోట్ల వరకు ఉండవచ్చునని అనధికార అంచనాలను బట్టితెలుస్తున్నది. మత్తుమందుల వాడకంలో పంజాబ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నట్లు సర్వేలో బయటపడింది. ఆ రాష్ట్రంలో యేటా దాదాపు పదివేల కోట్ల రూపాయలకుపైగా ఈ మత్తుమందులపై వెచ్చిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు కూడా మత్తుమందుల వినియోగంలో రికార్డుస్థాయిలో ఉన్నట్లు సమాచారం. ఇక తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. నిత్యం ఏదోఒక చోట లక్షలాది విలువ చేసే మత్తుమందులు పట్టుబడుతున్నాయి. కేసులు పెడుతున్నారు. అరెస్టులు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. అయినా వీటి వినియోగం, వ్యాపారం ఆగడం లేదు.అయితే పట్టుబడుతున్నది పదోవంతు కూడా లేదనే వాదన తోసిపుచ్చలేం. అన్నిటికంటే అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్దపెద్ద నేరముఠాలు మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మల్చుకున్నారు. అంతెందుకు ఉగ్రవాద సంస్థలు సైతం మాదకద్రవ్యాల వ్యాపారం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నాయంటే పరిస్థితి ఏస్థాయికి ఎదిగిందో అర్థం చేసుకోవచ్చు. మత్తుముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నాయి. మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను ఏర్పర్చుకున్నాయి. లాటిన్ అమెరికాలో తయారవుతున్న మత్తుమందులు ప్రపంచ నలుమూలలా విస్తరించడంతోపాటు రసాయనికాలు తయారు చేసి యాంఫటమైన్‌టైప్ సిస్టమ్ లెన్స్ ఎక్కడికక్కడ తయారవుతున్నాయి. భారత్‌లో ఈ తరహా మత్తుమందులు పెద్ద మొత్తంలో ఉత్పత్తి అవుతున్నట్లు ఎగుమతి స్థాయికి చేరుకున్నట్లు సమాచారం. అందుబాటులోకి వచ్చినా, వస్తున్న ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ మత్తుమందుల వ్యాపారులు ఉపయోగించుకుంటున్నారు. బ్యాంకులు,ఇతర సంస్థలతో సంబంధం లేకుండా సరాసరి ఒకరి ఖాతా నుంచి మరొకరి ఖాతాకు బదలీ చేయించగలిగే 'క్రిప్టో' కరెన్సీ వాడకం సైతం పెరగడంతో లావాదేవీలకు అదుపు లేకుండాపోయింది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాలకు ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్,బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు దాదాపు రెండువేల టన్నుల వరకు సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. లక్షలాది కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది. పట్టుబడిన కేసుల్లో పటిష్టంగా వ్యవహరించకపోవడం వల్లనో, కఠిన శిక్షలు వేయించలేకపోవడంతో చట్టంలో ఉన్న లొసుగులను ఆసరా చేసుకొని బయటపడగలుగుతున్నారు. తాజాగా హైదరాబాద్ నగరంలో బెంగళూరు నుంచి మాదకద్రవ్యాలను తీసుకొచ్చి రేవ్‌పార్టీలను నిర్వహిస్తున్న ఒక ముఠాలోని ముగ్గురు సభ్యులను నార్కోటిక్స్ బ్యూరో, పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారివద్ద నుంచి దాదాపు ముప్పైమూడు లక్షల రూపాయల విలువైన కొకైన్, ఎల్ఎస్‌డి బ్లాట్లు, గంజాయితోపాటు డెబ్భైరెండు వేల నగదు, రెండు కార్లు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొన్నారు. వీరు పలువురు సినీప్రముఖులకు సరఫరా చేస్తున్నట్లు దర్యాప్తుఅధికారులు అనుమానిస్తున్నారు. చిత్రపరిశ్రమ డ్రగ్స్ ఆరోపణలు ఎదుర్కోవడం ఇది మొదటి సారికాదు. గతంలో రెండు,మూడుసార్లు పట్టుబడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఏకంగా అప్పటి కమిషనర్ విలేకరుల సమావేశం పెట్టి డ్రగ్స్ సరఫరా, వినియోగంలో కొందరు ప్రముఖుల పేర్లు ఉన్నాయని దర్యాప్తు జరుగుతుందని ఆధారాలు లభిస్తే ఎంతటి పెద్దలు అయినా వదిలే ప్రసక్తే లేదని ప్రకటించారు. అప్పుడు చాలామంది రాజకీయ నాయకుల పుత్రరత్నాల పేర్లు, సినీప్రముఖుల వారి సన్నిహితుల పేర్లు కూడా ప్రచారంలోకి వచ్చాయి.ఆ తర్వాత ఆ కేసు ఏమైందో, ఎవరిపైన చర్యలు తీసుకున్నారో తెలియదు. మళ్లీ ఒకసారి ఎక్సైజ్ అధికారుల దాడుల్లో అనేక విషయాలు వెలుగుచూశాయి. కొందరు సినిమా ప్రముఖులను పిలిపించి విచారణ చేశారు. కానీ ఆ కేసు కూడా ప్రశ్నార్థకంగానే మారింది. నైజీరియన్లు పట్టుబడుతున్నారు. శిక్షలు అనుభవించి వచ్చి మళ్లీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఈ రక్కసి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాఠశాలలకు కూడా విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ దుస్సంస్కృతి జాతి భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నది. ఇంత ప్రమాదకరంగా మారుతున్న మాదకద్రవ్యాల విస్తరణను అడ్డుకొని యువతను కాపాడాల్సిన గురుతర బాధ్యత పాలకులపై ఉంది. మాటలతో కాకుండా ఆచరణలో చూపించాలి.

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించనివాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింట్రో

## ప్రజావాక్కు

### మితిమీరిన మందుబాబుల ఆగడాలు

మద్యపానంతో ప్రభుత్వానికి ఆదాయం ప్రతి సంవత్సరం ఊహించిన దాని కంటే ఎక్కువ రావడం, మద్యం విచ్చలవిడిగా లభించడంతో మందుబాబులు తనివితీరా తాగడం వల్ల వారి ఆగడాలు సమాజంలో పెరిగిపోతున్నాయి. ప్రతిరోజూ ముఖ్యంగా సెలవురోజుల్లో, మద్యందుకాణాలు, పక్కనే తాగేందుకుఉత్సాహం చూపడంతో కిటకిటలాడుతాయి. అంతేకాకుండా రోడ్డుపక్కన, పార్కుల్లో, విశాల ప్రదేశాల్లో, నిర్మాణదశలో ఉన్న పెద్ద భవనాల్లో యువకులు మద్యంసీసాలతో మధ్యరాత్రి వరకు గడుపుతారు. ఫిర్యాదు చేస్తే ఆ రాత్రివరకు పోలీసులు వారిని వారిస్తారు. తరువాతి చర్యలుఉండవు. కుటుంబ సభ్యులు ఈ మందుబాబులను ఎందుకు వారించరో అర్థం కాదు. ఏదో అప్పుడప్పుడు కుటుంబ సభ్యులతో ఇంట్లో తీసుకుంటే ఎవరికి అభ్యంతరం లేదు. కానీ రోడ్డుపక్కన పార్కుల్లో మొదలగు ప్రదేశాల్లో మందు కొట్టిదారినపోయే వారినిమందు మత్తులో ఇబ్బందిపెట్టడం చూస్తున్నాం. పోలీసులు కఠినచర్యలు తీసుకుంటే మద్యం అమ్ముడుపోక ప్రభుత్వానికి ఆదాయం తగ్గుతుందనే ఆలోచన వారి కున్నట్లుంది.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరి వీధి, నల్గొండజిల్లా

### లెక్చరర్స్ నియామకంలో అక్రమాలు

తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో ఇంటర్మీడియేట్ స్థాయిలో వివిధసబ్జెక్టులు బోధించడానికిగాను ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. అందుకోసం నిరుద్యోగులైన డాక్టరేట్ పట్టా పొందిన వారు దరఖాస్తులు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు అయినా కూడా సంబంధిత ప్రిన్సిపల్‌లు క్లాసులలో డెమోలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా డెమోలకు హాజరు కాని వారిని, విద్యాఅర్హతలు లేని వారిని నియమించడం జరిగింది. అట్టి ప్రిన్సిపాల్‌లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. విధుల నుండి తొలగించాలి. నిరుద్యోగ డాక్టరేట్ పట్టభద్రులకు న్యాయం చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### విద్య, వైద్యం ఉచితంగా అందించాలి

పిల్లలు చదువుకునేందుకు విద్యను, రోగాలబారిన పడితే ప్రజలకుఅన్నీప్రభుత్వ, కార్పొరేట్ వైద్యశాలలో ఉచితంగా వైద్యాన్ని అందించేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి.ఉచిత పథకాలకన్నా పెరిగిన ధరలను నియంత్రించాలి.శుద్ధిచేసిన తాగునీటిని ప్రజలందరికీ ఉచితంగా అందచేయాలి.నివాసాల వద్ద అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేసేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి.

-సంబాయపాలెం వెంకటేశ్వర్లు, నెల్లూరుజిల్లా

### బకాయిలు విడుదల చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ప్రభుత్వం ప్రతి యేటా స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌నూ అందచేస్తుంది. కానీ గత రెండు సంవత్సరాల నుంచి వీటి బకాయిలను విడుదల చేయలేదు. ఈ కారణంగా కళాశాలల్లో చదువు పూర్తి చేసుకుని, మళ్లీ పీజి లాంటి ఉన్నతవిద్యను అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులకు, ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తోన్న వారికి నిరాశ ఎదురవుతోంది.వారు చదివిన కళాశాలల్లో ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో యాజమాన్యం వారు విద్యార్థుల సర్టిఫికెట్స్‌లను వారిదగ్గరే పెట్టుకొని ప్రభుత్వం నుంచి రావాల్సినబకాయిలను వచ్చాకే అందచేస్తామని చెప్పడంతో విద్యార్థులు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యలను తీసుకువచ్చినా ఫలితం లేకుండాపోయింది. ఈ విషయంపై ఎటువంటి స్పందన లేదు.

-లింగనబోయిన మహేష్, జనగామ జిల్లా

### తగ్గిన వంటగ్యాస్ ధరలు

ఎట్టకేలకు ఎన్నికల ముందు కేంద్ర మంత్రి వర్గం కీలక నిర్ణయం తీసుకుంది.ఇందులో భాగంగా చాలాకాలంగా వంటగ్యాస్ ధరలతో విసిగి వేసారిపోయిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఎలాగోలా మేల్కొని ఒక మెట్టు దిగివచ్చి మరీ వంట గ్యాస్ ధరను 200 రూపాయలు తగ్గిస్తున్నట్లు ప్రకటించడం ఎంతైనా హర్షణీయం. దీంతో ఢిల్లీలో 14.2కిలోల సిలిండర్ ధర రూ. 1,103ఉండగా ఇప్పుడు రూ.900లకు లభించనుంది. అయితే రాబోయే ఎన్నికల్లో ప్రజల వద్ద నుంచి బాగా మార్కులు కొట్టేయాలనే ఏకైక అజెండాతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది అని సర్వత్రా విమర్శలు వస్తున్న నేపథ్యంలో కేంద్రం మాత్రం ఈ విమర్శల్ని కొట్టిపారేసింది. కేవలం ఓనం, రాఖీపౌర్ణమి సందర్భంగా మహిళలకు మోడీ సర్కార్ ఇస్తున్న కానుక.

-బి.మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### ఎవరికి ఏది భయం!

తెలంగాణ శాసనసభఎన్నికలలో కెసిఆర్ ఓటమి ఖాయమైపోయిందని ఆయన అధికారంపోవడం ఖాయమేనని మరో మూడు నెలల తర్వాత తన ఫాంహౌస్‌లో రెస్ట్ తీసుకుంటూ శేషజీవితాన్ని గడపడం కూడా ఖాయమేనని కాంగ్రెస్, బిజెపి నాయకులు అంటున్నారు. అలా అనడానికి వాళ్లెవరు? గత ఎన్నికల్లోనూ అచ్చం ఇలానే అన్నారు. చివరకు ఏమయింది? వారికే ఓటమి ఖాయమయింది. ఈ దఫా కూడా అలానే జరుగుతుందేమో ఎవరికి తెలుసు?

-ఎం. శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాచైతన్యమే అసలైన పరిష్కారం

**సినిమా యాక్టర్లు రాజకీయాల్లోకి రాకూడదని, రారాదని చెప్పడం లేదు. స్వతంత్ర భారతావనిలో భారత పౌరులు ఎవరైనా రాజకీయ రంగంలోకి ప్రవేశించవచ్చు. అందులోనూ కళామతల్లికి వారు చేస్తున్న సేవలను ప్రజలకు వారు అందిస్తున్న వినోద, విజ్ఞానాలను విస్మరించలేం. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ తాము చేస్తున్న కళాసేవను ఆరాధించే తమ అనుచరుల అభిమానాన్ని ఓట్లుగా మలిచి ఫలానా పార్టీకి ఓటు వేయమని చెప్పడం ఎంతోవరకు సమంజసమో వారే విజ్ఞతతో ఆలోచించాలి.**

దామెర్ల సాయిబాబ

పాలకులు వ్యాపారులైతే ప్రజలు బికారులవుతారనే చాణక్య నీతిని విస్మరించలేం. ప్రజా సంక్షేమంపై తీవ్ర దుష్ప్రభావాలు చూపుతాయని ఆనాడే చాణక్యుడు హెచ్చరించాడు. అప్పట్లోనే రాజులు కూడా వ్యాపార రంగంలో ప్రవేశిస్తే ప్రజలకు మేలు జరుగుతుందనే ప్రతిపాదనను చాణక్యుడు పూర్తిగా వ్యతిరేకిస్తూ అదే జరిగితే అందులో జరిగే అక్రమాలకు, అవకతవకలకు ఎవరు అడ్డు పడుతారు? ఎవరు నియంత్రిస్తారు? అంటూ అదే జరిగితే ప్రజలు బికారులవుతారని చాణక్యుడు ఆనాడే తీవ్రంగా వ్యతిరేకించాడు. అది అప్పటికీ, ఇప్పటికీ అక్షర సత్యం. రాజులు పోయారు, రాజరికాలు అంతరించాయి. ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులే ప్రభువులయ్యారు. ప్రజా రక్షణతోపాటు సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలెన్నో ప్రవేశపెట్టి ప్రజా అవసరాలను తీర్చేందుకు, పర్యవేక్షించేందుకు నిబంధనలు, చట్టాలు చేసుకున్నాం. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చాలాకాలం పాటు రాజకీయ నేతలు వ్యాపారాల్లో భాగస్వాములయ్యేవారు కాదు. కాంట్రాక్టులు, ముఖ్యంగా మద్యం వంటి వ్యాపారాలకు దూరంగా ఉండేవారు. వ్యాపారాల్లో కల్తీ, అవినీతి, అవకతవకలు జరిగితే అవి చుట్టుముట్టి తమ రాజకీయ జీవితానికి పరిసమాప్తం పలుకుతాయని భయం ఉండేది. అంతేకాదు, చట్టపరంగా కూడా రాజ్యాంగంలో కొన్ని నిబంధనలు విధించారు మన రాజ్యాంగ నిర్మాతలు. కానీ పరిస్థితులు మారిపోయాయి. అధికారంలో వున్న ఒక మంత్రో, మరొక నేతనో తన పేరుతోనే, తమ కుటుంబ సభ్యుల పేరుతోనో వ్యాపారం ప్రారంభిస్తే అందులో ఏమైనా అక్రమాలు, అవకతవకలు జరిగితే అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేస్తారా? చర్యలు తీసుకొని ఆ ప్రాంతంలో ఉద్యోగ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించగలరా? తెలుగు రాష్ట్రాల్లో కానీ, దేశంలో కానీ పెరుగుతున్న అవినీతికి ప్రధాన కారణాల్లో ఇది కూడా ఒకటి. ఏ కుంభకోణాన్ని అయినా తీసుకోండి. పరోక్షంగానో, ప్రత్యక్షంగానో ఏదోఒక రాజకీయ నాయకుడికి సంబంధం ఉంటుంది. అందులో కొన్ని మాత్రమే బయటికి వస్తున్నాయి. వెలుగు చూసిన కుంభకోణాల్లో కోట్లాది రూపాయలు ప్రజాధనం కొల్లగొట్టినట్లు బయట పడినా, కేసులు పెట్టినా ఆ డబ్బును తిరిగి రాబట్టుకోలేకపోతున్నారు. వేలాది కోట్ల రూపాయలు దగా చేసిన పెద్దలందరూ హాయిగా జీవించగలుగుతున్నారు. ప్రజారోగ్యంపై దాడి చేస్తున్న కల్తీభూతం గురించి అందరికీ తెలిసిందే. పెట్రోలునే తీసుకుందాం. ఎంత పెద్ద ఎత్తున కల్తీ జరుగుతున్నదో జగమెరిగిన సత్యం. పెట్రోలులో కల్తీ వల్ల వినియోగదారుడికి జరుగుతున్న నష్టం గురించి అటుంచితే కాలుష్యం ఎంతగా వెదజల్లుతున్నదో ఎన్ని కోట్లమంది ప్రజల ఆరోగ్యాన్ని బలి తీసుకుంటున్నదో అంచనాలకు అందవని వైద్య నిపుణులే అంగీకరిస్తున్నారు. ఆ పెట్రోలు బంకులు ఎవరివి? ఎవరి పేరుమీద నడుస్తున్నాయి? వెనుక వున్న పెద్దలెవరు? ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియని విషయాలేమీ కాదు, బహిరంగ రహస్యమే. ఇక కాంట్రాక్టులు. కోట్లాది రూపాయల వ్యయంతో చేపడుతున్న పథకాల పనుల్లో కాంట్రాక్టరు ఎవరు? ఏ రాజకీయ నాయకుడికి ఏయే కాంట్రాక్టులు వున్నాయో తెలియని విషయాలేమీ కాదు. లాభసాటి వ్యాపారం ఏదైనా, ఎక్కడ ఉన్నా అక్కడ కొందరు రాజకీయ నాయకులు వాలిపోతున్నారు.లాభసాటిగా ఉన్న గోదాముల కేటాయింపులు చూడండి. మద్యం విషయం పరిశీలిస్తే వెనుక ఎవరున్నారో, ఎన్ని వేల కోట్ల రూపాయలు చాటుమాటుగా మారుతున్నాయో తెలియని విషయాలేమీ కాదు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో జరిగిన భాగోతంలో విస్తుపోయే విషయాలు వెలుగు చూసాయి. కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు రావడమే కాదు, కేసులు కూడా నమోదు చేశారు.మద్యంలో దేశ వ్యాప్తంగా కూడా కల్తీ విపరీతంగా పెరిగిపోతున్నది. ముఖ్యంగా చీప్‌లిక్కర్ ప్రజారోగ్యాన్ని కబళిస్తున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమై కుంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇక అన్నింటికంటె ముఖ్యంగా ఈ ప్రభావం విద్యారంగంపై పడుతుండడం ఆందోళనకరం. ఇప్పటికిప్పుడు మొదలైందని చెప్పలేం. ఏనాడో మొదలైనా ఇప్పుడు అదుపు తప్పిపోతున్నది. వారి వ్యాపారాల కోసం కొందరు నేతలు అధికారం ఎక్కడ వుంటే అక్కడ వాలిపోతారు.సిద్ధాంతాలు, నియమ నిబంధనలు, నైతిక విలువలు గాలికి వదిలి రాత్రికి రాత్రే కప్పదాట్లకు పాల్పడుతున్నారు. వారికి కావలసింది వారి వ్యాపారాల అభివృద్ధి,

### ఒక్క మాట

ఆస్తుల పరిరక్షణే ఏకైక ధ్యేయం. అందుకు అనుగుణంగానే అడుగులు వేస్తారు. పేర్లు రాసి వారిని ఇబ్బందిపెట్టడం ఎందుకు కానీ పార్టీ అధికారం కోల్పోగానే క్షణం ఆలోచించకుండా అధికారంలో ఉన్న పార్టీలోకి దూకే పెద్దలను చూస్తూనే ఉన్నాం. ఇలాంటి ఫిరాయింపు దారులను నియోరిచ్ కుబేరులను, వ్యాపారులను పార్టీలు కూడా రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానించి అందలం ఎక్కిస్తున్నాయి. ఈ పార్టీ ఆ పార్టీ అనికాదు దాదాపు అన్ని పార్టీలది అదే పరిస్థితి. వారే కాదు, వారి కుటుంబ సభ్యులను కూడా తమ వారసులుగా రాజకీయ అరంగేట్రం చేయిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఆ పార్టీలోనే ఉండి ఏళ్లతరబడి జెండా మోస్తున్న సామాన్య కార్యకర్తల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. కూడూ, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతామని అన్నట్లుగా ఉంది కార్యకర్తల పట్ల కొన్ని రాజకీయ పార్టీల నేతల వైఖరి. శిక్షణా తరగతులంటారు, రాస్తారోకోలంటారు, చలో కార్యక్రమాలు అంటారు, సమావేశాలకు సభలకు జనాన్ని తరలించాలంటారు ఇలా ఒకటేమిటి? ఎప్పుడూ ఏదో కార్యక్రమంతో నిర్విరామంగా కార్యకర్తలతో పని చేయించుకుంటుంటారు. తీరా ఎన్నికలలో, లేక ఏదైనా పదవులకు ఎంపిక కావలసిన సమయంలో ఈ ఫిరాయింపుదారులు, నియోరిచ్ కుబేరులు ప్రత్యక్షమై తన్నుకుపోతున్నారు. పైకి ఏమనలేకపోయినా జీతభత్యం లేని ఈ సేవలు ఇంకెన్నాళ్లు? అనేవారి సంఖ్య పెరిగిపోతున్నది. అందుకే కొన్ని పార్టీల్లో దిగువ స్థాయి కార్యకర్తలు తగ్గిపోతున్నారు. అయితే ఏనాటికైనా తమ సేవలను గుర్తించకపోతారా? ఏదో ఓ పదవి రాకుండా పోతుందా?అనే ఆశతో కొందరు ఈ రాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూ ఇల్లూ, ఒళ్లూ గుల్ల చేసుకుంటున్నారు. దీనికి తోడు సినిమా గ్లామర్ కూడా తోడవుతున్నది. గతంలో లేదని కాదు, రానురాను పెరిగిపోతుండడంతో కొందరు నాయకులు సైతం అయోమయంలో పడుతున్నారు. పొరుగున వున్న తమిళనాడులో చూస్తున్నాం. తమిళనాడు రాజకీయాలన్నీ సినిమారంగం చుట్టే తిరుగుతున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కూడా విస్తరిస్తున్నాయి. కేంద్ర పెద్దలు కూడా వారిని ఎలా ఆకట్టుకోవాలనే ప్రయత్నంలో మునిగితేలుతున్నారు. ఇక తెలుగు రాష్ట్రాలకు సంబంధించి తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆనాడు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వున్న వ్యతిరేకతతో తన సినీ గ్లామర్‌ను కలగలిపి ప్రజాభిమానం సంపాదించి అధికారాన్ని దక్కించుకున్నారు ఎన్టీ రామారావు. అంతకుముందుగానీ, ఆ తరువాతగానీ ఎంతోమంది సినిమా రంగానికి సంబంధించినవారు రాజకీయాలకు వచ్చినా తమ తమ పరిధుల్లో వ్యవహరించేవారు. ఒంగోలు పార్లమెంటు స్థానానికి సినీ నటుడు కొంగర జగ్గయ్య 1967లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అయితే జగ్గయ్య సినీ గ్లామర్‌ను ఉపయోగించుకుని రాజకీయాల్లోకి రాలేదు. సాహిత్యాన్ని ఒక తపస్సుగా ఆరాధించి రవీంద్రనాథ్ ఠాగూర్ 'గీతాంజలి'ని ఆయన పద్య రూపంలో రచించారు. సాహితీ రంగంలో ఆయన ప్రావీణ్యతను, విజ్ఞానాన్ని గుర్తించిన ఆనాటి కాంగ్రెస్ నేత కొత్త రఘురామయ్య అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు పరిచయం చేయడంతో ఆయన జోక్యం చేసుకుని టికెట్టు కేటాయించారు.జగ్గయ్య రాజకీయ రంగ ప్రవేశం ఆనాడు ఎలాంటి హంగామాలు జరగలేదు. అలాగే పదవీకాలం అనంతరం నిశ్శబ్దంగా రాజకీయాల నుంచి నిష్క్రమించారు. తన వారసులుగా తన కుటుంబ సభ్యులెవరినీ ఆ ప్రాంత ప్రజల నెత్తిపై పెట్టేందుకు ప్రయత్నించలేదు.తన ఎన్నికల ప్రచారం కోసం ఏ సినిమా యాక్టర్‌నూ రమ్మని కోరలేదు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అగ్రనటుల సంగతి అటుంచి ప్రజల్లో కొద్దో గొప్పో పేరున్న చిన్నాచితక నటులను కూడా ప్రజలను ఆకర్షించడంలో ఎలా ఉపయోగించుకోవాలనే ఆరాటంలో రాజకీయ పార్టీలు పోటీ పడుతుండడం దురదృష్టకరం. సినిమా యాక్టర్లు రాజకీయాల్లోకి రాకూడదని, రారాదని చెప్పడం లేదు. స్వతంత్ర భారతావనిలో భారత పౌరులు ఎవరైనా రాజకీయ రంగంలోకి ప్రవేశించవచ్చు. అందులోనూ కళామతల్లికి వారు చేస్తున్న సేవలను ప్రజలకు వారు అందిస్తున్న వినోద, విజ్ఞానాలను విస్మరించలేం. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ తాము చేస్తున్న కళాసేవను ఆరాధించే తమ అనుచరుల అభిమానాన్ని ఓట్లుగా మలిచి ఫలానా పార్టీకి ఓటు వేయమని చెప్పడం ఎంతోవరకు సమంజసమో వారే విజ్ఞతతో ఆలోచించాలి. మొత్తంమీద రాజకీయ రంగం రానురాను కలుషితమైపోతున్నది. గత పదేళ్లుగా రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే కప్పదాట్లు ఎందుకు ఎక్కువవుతున్నాయో మనసు పెట్టి ఆలోచిస్తే అందరికీ అర్థమవుతుంది. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చే అవకాశాలు లేవు. ●

# ఇంటర్నెట్ కాదు క్రీడా నెట్‌లను విస్తరింప చేయాలి

తిరుమలశెట్టి సాంబశివరావు

జమన ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో ప్రైవేట్ టెలికాం సంస్థలకు పలు రాయితీలు ఇస్తుంటే ఆ సంస్థ సంఖ్య ఇబ్బడిముబ్బడిగా పెరగటమే కాక వాటి మధ్యపోటీ కూడా ఎక్కువై, మొబైల్ ఛార్జీలు విపరీతంగా తగ్గాయి. చివరికి ఒక సంస్థ కూడా నెలకు కేవలం 153 రూపాయల పథకం ప్రవేశపెట్టి మొబైల్ ఫోన్లోరోజుకి ఎంత సమయమైనా మాట్లాడే అవకాశమే గాక రోజుకి ఒక జిబి నెట్, 100 ఉచిత మెసేజ్‌ల సదుపాయం అందిస్తుంది. ఈ అపరిమిత కాల్స్ పథకాల ప్రలోభాలతో అధిక సెల్‌ఫోన్ సంభాషణలు ఆరోగ్యానికి హానికరం అనీ తెలిసి కూడా కొందరు, తెలియక మరి కొందరు గంటల కొద్దీ, అవసరాన్ని మించి మాట్లాడుతూ తమ సమయాన్నేగాక అవతలివారి విలువైన సమయాలను కూడా వృథా చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్‌లు చౌకగా అందరికీ అందుబాటులోకి వచ్చి కొంత ప్రయోజనం ఉన్నా వాటిలో ప్రసారమయ్యే విశృంఖల, అశ్లీల వీడియోలతో పిల్లలు, పెద్దలు కూడా పెడదారి పడుతున్నారు. సెల్‌ఫోన్‌కు యువత బానిసలుగా మారి క్రీడలకు దూరమై అనారోగ్యాల పాలైపోతున్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్ల వంటి వాటివల్ల ఛాటింగ్‌లు, చీటింగ్‌లు యూట్యూబ్‌ల్లో అనవసర వ్యక్తిగత విషయాలు ఉన్నవీ, లేనివీ ప్రచారం చేయడం ఎక్కువైంది. మొబైల్ డేటా అతి చౌకగా ప్రజలకి అందించే అతికొద్ది దేశాల్లో మనదేశ కూడా ఉన్నదట. ఒకనాడు నిమిషానికి పది రూపాయలకుపైగా ఉన్న సెల్‌ఫోన్ ఛార్జీలు నేడు కొద్ది పైసలకే తగ్గించారు. ఇది బియ్యం, గోధుమలు, పప్పుదినుసులు, గ్యాస్ వంటి చౌకగా అందించాల్సిన నిత్యావసర సరుకు కాదు. ఈ చౌకమొబైల్ పథకాల వలన కొన్ని టెలికాం సంస్థలు నష్టాల పాలై ప్రభుత్వానికి చెల్లించాల్సిన వేల కోట్ల రూపాయలు బకాయిపడుతున్నాయి. కనుక సెల్‌ఫోన్ల అతి వినియోగం, దుర్వినియోగం నియంత్రణకు అన్ని పథకాలకు పరిమిత కాల్స్ పెట్టి ఆ తర్వాత నిమిషానికి కనీసం ఇరవై పైసలైనా వసూలు చేస్తే టెలికాం సంస్థలకు కూడా నష్టాలు తగ్గి, ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఇక క్రీడా నెట్ విషయానికి వస్తే యువత తీరిక వేళల్లో క్రీడా మైదానాలు, క్రీడా సౌకర్యాలు లేక మత్తుమందులా స్మార్ట్‌ఫోన్లకి బానిసలవుతున్నారు. జనాభాపరంగా ప్రపంచంలోనే అగ్రస్థానానికి చేరిన మనదేశం క్రీడారంగంలో చైనా, జపాన్ వంటి పొరుగుదేశాల కంటే కూడా చాలా వెనుకబడి ఉంది.గతంలో హైస్కూల్, కాలేజీల్లో విశాలమైన క్రీడా మైదానాలు ఉండేవి.పాతతరం వారు నిత్యం ఆటలాడుకోవటం, విద్యాలయాలకు నడిచివెళ్లడం జరిగేది. అందుకే షుగర్, బిపి వంటి జబ్బులకు దూరంగా ఉన్నారు.నేటి చదువులేమోబండెడు సిలబస్, అపార్ట్‌మెంట్లు,ఇరుకు సందుల్లో విద్యాలయాలు, పట్టణాల్లో ఎక్కడో ఒక స్టేడియం,అందరికీ అందుబాటులోఉండదు. నేడు మన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు దేశ ఆర్థికాభివృద్ధి, జిఎస్టీ వంటి పన్నులవల్ల ఆదాయం విపరీతంగా పెరిగిపోతోంది.కనుక ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి అక్కడ క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తే యువత తీరిక వేళల్లో ఆటలాడుకునే సౌకర్యం కలగటమేకాక ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా ఉంటాయి. కండ గలవాడే మనిషోయ్ అని మన గురజాడ వారు చెప్పినట్లు యువత ఆరోగ్యవంతంగా తయారై క్రీడా రంగంలో కూడా వృద్ధి చెందితే అగ్రరాజ్యాలతో పోటీపడుతుంది. ●

# నాణ్యమైన విద్య అందరికి అందించలేమా?

జి.వెంకటేశ్వరరావు

వేద కాలంలో రాచరిక పాలనలో కొందరికే పరిమితమైన విద్య ప్రజాస్వామ్యం సార్వత్రీకరించి అందరికీ విద్యఅనేది ఆధునిక ప్రజాస్వామ్య దేశాల లక్షణమైంది. ప్రపంచాన్ని మార్చడానికి అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య అని హక్కుల సూర్యుడు నెల్సన్ మండేలా అంటారు. తమ పౌరులందరికీ విద్యను అందించడం ద్వారా నాణ్యమైన జీవితం గడిపేలా చేయడం రాజ్యం బాధ్యత అని ప్రముఖ గ్రీకుతత్వవేత్త ప్లేటో ప్రవచించారు.భారతదేశం 75 సంవత్సరాల అమృత ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో కూడా వందశాతం అక్షరాస్యతను సాధించడానికి ఆమడదూరంలో ఆగిపోయింది.ఆరు నుండి 14 సంవత్సరాలలోపు గల అందరికీ ఉచిత సార్వత్రిక విద్యను రాజ్యాంగం అమల్లోకి వచ్చిన పది సంవత్సరాలలోపు అందించాలని రాజ్యాంగ నిర్మాతలు ఆశించి ఆర్టికల్ 45ద్వారా ఆదేశ సూత్రాలలో పొందుపరిచారు. యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ 1959 నవంబరు 20న ఆర్టికల్ 29 ద్వారా ఆరు నుండి 14 సంవత్సరాలలోపు అందరికీ విద్య హక్కుగా అందించాలని సూచించింది. భారతదేశంలో అర్థశతాబ్దంపాటు అనేక మంది విద్యావేత్తలు, సామాజికవేత్తలు కృషి ఫలితంగా 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 21ఏ ఆర్టికల్ చేర్చడంతో విద్యాహక్కును ఈ దేశ పౌరులు పొందగలిగారు. కానీ నేటికీ ఆరు నుండి 14 సంవత్సరాలోపు పిల్లలు 13మిలియన్ల మంది బడిముఖం చూడని వారు ఉన్నారనే వాస్తవం దేశం రాజ్యాంగ లక్ష్యాలను సాధించడంలో తడబాటును తెలియచేస్తుంది. విద్యాహక్కు చట్టం చేసి 13 సంవత్సరాలు గడిచినప్పటికీ విద్యాహక్కును పొందలేని అభాగ్యులు దేశంలో నేటికీ ఉన్నారు. వీరిలో కూడా ఎస్సీ,ఎస్టీలు ఆ తర్వాత బిసిలు అధికశాతంగా ఉండడం శోచనీయం. బడిలో చేరిన పిల్లలు కూడా పదవ తరగతిలోపే 12.6శాతం మంది, ఎనిమిదో తరగతిలోపు మూడు శాతం మంది,ఐదో తరగతి లోపు రెండు శాతం మంది యుడిఐఎస్ఇ 2021-22 ప్రకారం పాఠశాల వదిలి బాల కార్మికులుగా మారుతున్నారు. మన రాష్ట్రంలో ఇది మరింత ఎక్కువగా పదో తరగతిలోపు 16.7 శాతం మంది బడి మానేస్తున్నారు. పాఠశాలలో చేరిన పిల్లలకు కూడా నాణ్యమైన విద్య అనేది ఎండమావిగానే మారింది అని ఎఎస్ఇఆర్ రిపోర్టు 2022 ద్వారా స్పష్టం అవుతుంది. రెండవ తరగతి పాఠ్యపుస్తకాన్ని చదవగలిగిన మూడవ తరగతి పిల్లలు 20.5 శాతం, ఐదవ తరగతి పిల్లలు 43.8 శాతం మంది మాత్రమే ఉన్నారు. 69.6శాతం మంది ఎనిమిదవ తరగతి పిల్లలు మాత్రమే చాలా సాధారణమైన టెక్స్ట్‌ని చదవగలుగుతున్నారు. మూడో తరగతిపిల్లల్లో తీసివేతలు చేయగలిగిన వారు 25.9శాతం ఐదోవ తరగతి పిల్లల్లో భాగాహారం చేయగలిగిన వారు 25.6 శాతం, ఎనిమిదో తరగతి పిల్లల్లో భాగాహారం చేయగలిగినవారు 44.7 శాతం మాత్రమే ఉన్నారు అని ఎఎస్ఇఆర్ రిపోర్టు తెలియచేస్తుంది.



ఈ రిపోర్టులోనే అంకెలు నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వాల బాధ్యతను స్పష్టంగా తెలియచేస్తుంది. ఉపాధ్యాయుల కొరత, అదేవిధంగా 65.5శాతం పాఠశాలలో రెండు లేదా అంతకంటే ఎక్కువ తరగతులు ఒకే తరగతి గదిలో బోధించడం అనేది విద్య నాణ్యతలో లోపాలకి కారణాలు.ప్రపంచంలోనే అత్యధికంగా పేదలు 228.9 మిలియన్లమంది ఉన్న దేశం భారతదేశం ఆక్స్‌ఫామ్ నివేదిక 2022 తెలియచేస్తుంది.ఈ కేంద్ర ప్రభుత్వకాలంలో సంపద పంపిణీలో తీవ్ర అసమానతలు విద్యాభివృద్ధికి తీవ్ర ఆటంకంగా ఉన్నాయి. నివేదిక ప్రకారం దిగువ నుంచి 50శాతం ప్రజల వద్ద దేశ సంపదలోమూడుశాతం ఉంటే,మొదటి 30శాతం మంది వద్ద సంపదలో 90శాతం పోగుబడి ఉంది. అంతేకాక మొదటి పదిశాతం మందివద్ద 80శాతం సంపద పోగుపడిందంటే అసమానతలు ఎంత తీవ్రస్థాయిలో ఉన్నాయో అర్థం అవుతుంది. మొదటి ఒక శాతంమంది వద్ద 45.6 శాతం దేశసంపద కేంద్రీకృతమైంది. పిల్లలందరినీ పాఠశాలలో చేర్చడానికి అవసరమైన 1.4 లక్షల కోట్ల నిధిని మొదటి వంద మంది బిలియనీర్లపై 2.5 శాతం టాక్స్ వసూలు చేయడం లేదా మొదటి పది మంది బిలియనీర్ల వద్ద ఐదుశాతం చొప్పున పన్నువిధించడం ద్వారా రాబట్టవచ్చు. కానీ కేంద్ర ప్రభుత్వ పన్నుల విధానం, అసమానతలు మరింత పెంచేవిధంగా ఉన్నాయి. కొఠారి కమిషన్ సార్వత్రిక విద్యను సాధించడం కోసం జిడిపిలో ఆరుశాతం నిధులు కేటాయించాలని సూచించింది. కానీ ఇప్పటివరకు జిడిపిలో మూడుశాతానికి మించి నిధులను కేటాయించకపోవడం పాలకులకు రాజ్యాంగ లక్ష్యాల సాధనలో చిత్తశుద్ధిని తెలియచేస్తుంది. బడ్జెట్లో అత్యధిక నిధులను కేటాయిస్తున్న కేరళ ప్రభుత్వం దేశంలోనే సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించిన మొదటి రాష్ట్రంగా ప్రకటించింది. 1990 నూతన ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైన తర్వాత ప్రభుత్వం తనబాధ్యత నుండి తప్పుకుని విద్యారంగాల్లో ప్రైవేటీకరణ విధానాలు ప్రవేశపెట్టడంతో దేశంలోనే కుటుంబ ఆదాయంలో అధికశాతం విద్యకు ఖర్చు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాక ఈ ప్రైవేటీకరణ వలన సమానత్వాన్ని సాధించడానికి బదులు విద్యలోఅసమానతలు ఆర్థిక అసమానతలకు కారణంగా మారింది. రాష్ట్రంలోజీవో 117 పేరుతో పాఠశాలలో విలీనం,ఉపాధ్యాయుల పోస్టులు కుదింపు దీనిలో భాగంగానే చూడాలి. భారతదేశంలో సామాజికంగా బాలికలకు విద్యను అందించడంలో తల్లిదండ్రుల అభిప్రాయాలు బాలికల విద్యకు ఆటంకంగా ఉన్నాయి. పాఠశాల స్థాయిలో బాలికలు బడి మానేయడానికి పాఠశాలలో టాయిలెట్ల సౌకర్యం లేకపోవడం పాఠశాల అనంతరం ఇంటి పనులు చేయవలసి రావడం, బాలికల రక్షణకు సంబంధించిన ఆందోళన వంటి కారణాలు చదువుకు ఆటంకంగా ఉన్నాయి. ఆధునిక డిజిటల్ యుగంలో విద్యార్థుల మధ్య డిజిటల్ విభజన కూడా విద్యా అసమానతలకు కారణం అవుతుంది. మానవాభివృద్ధి సూచీలో 191 దేశాల్లో 132వస్థానానికి భారతదేశం పడిపోవడం అనేది దేశఅభివృద్ధిలోని డొల్లతనాన్ని తెలియచేస్తుంది. దేశ అక్షరాస్యతను 100 శాతం పెంచడానికి,అందరికీ విద్య నుండి అందరికీ నాణ్యమైన విద్య దిశగా పయనించడానికి ప్రధాన అవరోధాలుగా ఉన్నసంపద పంపిణీని సరిచేయడం,విద్యారంగానికి జిడిపిలో ఆరు శాతం నిధులు కేటాయించడం, లింగ వివక్షతరూపుమాపడం,పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు పూరించడం,టాయిలెట్ల వంటి ప్రాథమిక సౌకర్యాలను పెంచడం ద్వారా మాత్రమే భారతదేశం నిజమైన అభివృద్ధిని సాధించగలదు. ●

# ఇడి,ఐటి దాడులు మరింత పెరుగుతాయ్..జాగ్రత్త

## ఇండియా కూటమి సమావేశం తర్వాత మల్లికార్జున్‌ఖర్గే




**ముంబయి, సెప్టెంబరు 1:** ప్రతిపక్షాల మహాకూటమి ఇండియా రెండు సమావేశాలు విజయవంతం కావడంతో బిజెపి, ఎన్డీయే కూటమిలో గుబులు బయలుదేరిందని, ప్రధానిమోడీచేస్తున్న ప్రసంగాలే ఇందుకు ఉదాహరణఅని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సిబిఐ, ఇడి, ఆదాయపు పన్నుశాఖ దాడులు మరిన్ని పెరుగుతాయని, ఇండియా కూటమి నేతలందరూ సిద్ధంగా ఉండాలని సవాళ్లకు ఎదురీదే శక్తితో ముందుకు పోవాలని ఖర్గే పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ ఇటీవలిప్రసంగాల్లో ఇండియా కూటమిని విమర్శించారని, అంతేకాకుండా పవిత్ర భారత దేశం పేరును ఒక ఉగ్రవాద సంస్థతోను,బానిసత్వానికి గుర్తుగాను పోల్చారని ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నాయకులపై ఇడి,ఐటి దాడులు కొత్తకాదని పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, రాజస్థాన్‌ల జరుగుతున్నాయని, గతవారంలో జార్ఖండ్, ఛత్తీస్‌ఘర్‌లలోకూడా జరిగిన అంశాన్ని ఖర్గే గుర్తుచేసారు. సమాజంలోని ప్రతి వర్గం అంటే రైతులు, యువత, మహిళలు, సామాన్యమధ్యతరగతి ప్రజలు, మేధావులు,ఎన్జీవోలు, జర్నలిస్టులు అందరూ కూడా బిజెపి అధికార దుర్వినియోగం ఎదుర్కొంటున్నారని, 140 కోట్ల భారతీయులు ఇపుడు తమతమ సమస్యలనుంచి అధిగమించేందుకు ప్రత్యామ్నాయం బలంగా కోరుతున్నారన్నారు. విషపూరిత మతవిధానం బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లు పెంచిపోషించాయని, తొమ్మిదేళ్లుగా దేశంలో విస్తృత వ్యాప్తిచేసాయని ఆయన ఆరోపించారు. విద్వేషనేరాలు కూడా అమాయక రైలు ప్రయాణీకులపైనా, అమాయకులైన పాఠశాల విద్యార్థులపైనా నమోదుచేస్తున్నారన్నారు. అత్యంత దారుణంగా సామూహిక అత్యాచారాలుచేసిననిందితులు విడుదలయితే వారిని సత్కరించి గౌరవిస్తున్నారని, దేశంలో అత్యంత కీలక రాష్ట్రంలో ఇవి చోటుచేసుకున్నాయని, దీన్నిబట్టిచూస్తే మహిళలను నగ్నంగా ఊరేగించినా కేసులు ఉండటంలేదని మోడీజీ భారతావనిలో కార్గిల్ హీరో భార్యను కూడా విడిచిపెట్టలేదని ఆరోపించారు. దళితులు, గిరిజనులపైనా మూత్రం పోసిన నాయకులున్న దేశం మనది అని విదేశాలు విమర్శిస్తున్నాయని, నిందిఉతులు స్వేచ్ఛగా తిరిగేందుకు బిజెపి ప్రభుత్వం అనుమతిస్తోందన్నారు. రాష్ట్రాలకు పన్నులవాటా అందడంలేదని, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో ఎంఎన్‌రేగా నిధులు అందడంలేదన్నారు. ప్రత్యేకగ్రాంట్లు, నిర్దిష్టపథకాల గ్రాంటులు కూడా విపక్ష పాలిత రాష్ట్రాలకు లేవని, ఆర్థికసంఘం సూచనలు విస్మరించారన్నారు. పెట్టుబడిదారులు తమతమ పెట్టుబడులు, ప్రాజెక్టులను విపక్ష పాలిత రాష్ట్రాలనుంచి తరలివెళ్లేవిధంగా బిజెపి ఒత్తిడితెస్తోందని, విధిలేక వారందరూ బిజెపి పాలిత రాష్ట్రాలకు వెళుతున్నారన్నారు. మొత్తం వ్యవస్థలను తన గుప్పిట్లో ఉంచుకోవాలని బిజెపి చూస్తోందని, ఈడీ చీఫ్ నియామకం, సిబిఐ డైరెక్టర్ల నియామకాలనుంచి ఎన్నికల సంఘం కమిషనర్లు, చివరకు ఉన్నతన్యాయస్థానాల్లో జడ్జిల నియామకాలు కూడా తమ కనుసన్నల్లో జరగాలనే కోరుతోందని ఖర్గే ఆరోపించారు. పార్లమెంటులోప్రతిపక్ష నేతల ప్రసంగాలను సంసద్ టివి సెన్సార్‌చేస్తోందని, ఇపుడు ఇండియా బలం చూసి బిజెపి, ఎన్డీయేలకు వణుకుపుడుతోందన్నారు.

## ఇండియా కూటమిలో అనుకోని అతిథి

### విస్తుపోయిన కాంగ్రెస్ నాయకులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ముంబైలో రెండు రోజులపాటు నిర్వహిస్తోన్న ఇండియా కూటమి సమావేశానికి రాజ్యసభ సభ్యుడు కపిల్‌సిబాల్ హాజరవడం కాంగ్రెస్ నాయకులను ఒకింత గందరగోళానికి గురి చేసింది. కపిల్ సిబాల్ దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. గత ఏడాది ఆ పార్టీని వీడి సమాజ్‌వాది పార్టీ మద్దతుతో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ క్రమంలో సిబాల్ రాక కాంగ్రెస్ నేతలను ఆశ్చర్యానికి గురిచేసినట్లుగాసంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ కూటమి సమావేశానికి కపిల్ సిబాల్‌కు ఆహ్వానం లేదు. ఆహ్వానంలేని కపిల్ సిబాల్ ఈ భేటీకి హాజరుకావడంపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే దృష్టికి తీసుకువెళ్లారు. అయితే సిబాల్ రాకపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాత్రం అభ్యంతరం లేదని చెప్పినట్లుగా తెలుస్తోంది. కాగా సమావేశం అనంతరం కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీలకు దూరంగా ఇతర కూటమి నేతలతో కలిసి కపిల్ సిబాల్‌కనిపించడం గమనార్హం. పంజాబ్‌ముఖ్యమంత్రి భగవంత్ మాన్, సేన ఎంపి సంజయ్‌రౌత్ తదితరులతో కలిసి మాట్లాడారు. వేణుగోపాల్ అభ్యంతరాలపై సేన ఎంపి సంజయ్‌రౌత్ ఆయనకు సరి చెప్పారు. ప్రస్తుతం ఆయన స్వతంత్ర ఎంపి అయినందున ఆయన ఎక్కడికయినా రావచ్చని ఆయన చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

## రష్యాకు రామస్వామి ఆఫర్!



**మాస్కో, సెప్టెంబరు 1:** రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష పదవి రేసులో నిలిచేందుకు పోటీ పడుతున్న భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామి రష్యా విషయంలో విభిన్న వైఖరిని ప్రకటించారు. అమెరికాకు ప్రధాన అడ్డంకిగా మారిన చైనాను ఎదుర్కొనే సమయంలో రష్యా చాలా కీలకమైందని ఆయన అభిప్రాయపడ్డారు. మాస్కోను ఎట్టి పరిస్థితుల్లో బీజింగ్ పక్షాన చేరనీయకూడదనాన్నరు., తాను ఎన్నికల్లో గెలిచి శ్వేత సౌధంలో అడుగుపెడితే ఈ లక్ష్యాన్ని సాధించేందుకు రష్యాకు మంచి డీల్‌ను ఆఫర్ చేస్తామని ప్రకటించారు. రామస్వామి మీడియా సంస్థతో మాట్లాడుతూ తాను అధ్యక్షుడినైతే, ప్రస్తుతం ఉక్రెయిన్-రష్యా మధ్య ఉన్న సరిహద్దులను యథాతథంగా ఉంచేసేలా చేయడంతో పాటు, నాటోలో ఉక్రెయిన్‌కు స్థానం ఇవ్వకపోవడం, ఆంక్షల తొలగింపు వంటి నిర్ణయాలు తీసుకొంటారని వెల్లడించారు. దీనికి ప్రతిగా రష్యా కూడా చైనాతో సైనిక బంధం నుంచి వైదొలగాల్సి ఉంటుందన్నారు.' స్పష్టమైన దార్శనికతతో ఉన్నాను. పుతిన్ అంగీకరించేలా ఓ ఒప్పందం చేసుకొంటాను, అది అమెరికన్ల ప్రయోజనాలను కూడా కాపాడుతుంది. అదేంటంటే, ప్రస్తుతం రష్యా- ఉక్రెయిన్ మధ్య నియంత్రణ రేఖలను యథాతథంగా ఉంచేస్తాను. కీవ్‌కు నాటోలో స్థానం ఇవ్వం. పుతిన్ ఒప్పందాన్ని అంగీకరించేందుకు ఇవి చాలు. ఇందుకు ప్రతిగా మెరుగైన ఆఫర్లు కూడా అమెరికాకు లభించాలి. చైనాతో సైనిక బంధం నుంచి వైదొలగాలి. వాస్తవానికి ఈ బంధం నేడు అమెరికా ఎదుట ఉన్న అతిపెద్ద ముప్పు. 1972లో నిక్సన్ చేసిన దానికి పూర్తిగా రివర్స్‌లో చేస్తాను' అని వివరించారు. పశ్చిమార్ధ గోళం నుంచి రష్యా సైనిక బలగాలు తగ్గించుకొనేలా చేస్తానని రామస్వామి పేర్కొన్నారు. మాస్కోతో ఆర్థికసంబంధాలను పునరుద్ధరిస్తానన్నారు. అప్పుడు చైనాతో అవసరం మాస్కోకు తగ్గిపోతుందని వివరించారు. ప్రస్తుతం తాము రష్యాతో సంబంధాలు తెంచుకోవడం వల్లే చైనా పశ్చిమ దేశాలకు విలువైనదిగా మారిందన్నారు.

## ఏడాది మొత్తం విభిన్న తరహా రాకెట్ ప్రయోగాలు

### ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్



**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ఆదిత్య ఎల్1 ఉపగ్రహ ప్రయోగం తర్వాత ఈ ఏడాది మొత్తం విభిన్న తరహా రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన రాకెట్ ప్రయోగానికి ముందు ఆనవాయితీగా సమీపంలోని సూళ్లూరుపేటలో వెలసిన శ్రీచెంగాళమాతా పరమేశ్వరిదేవిని దర్శించుకొని పూజలు చేశారు. ఇటీవల సైన్స్ కార్యక్రమాలలో దైవ పూజలు ఎందుకన్న విమర్శలు వినిపిస్తున్నప్పటికీ సోమనాథ్ తన నమ్మకాన్ని మరోసారి స్పష్టం చేశారు. చెంగాళమ్మ ఆలయంలో పూజల అనంతరం స్థానికులు సోమనాథ్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆదిత్య ఎల్1 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావాలని అమ్మవారిని దర్శించి మొక్కుకున్నట్లు చెప్పారు. శనివారం జరిగే ఈ ప్రయోగ విజయంపై తమకు ఎంతో నమ్మకం ఉందన్నారు. చంద్రయాన్-3 సక్సెస్‌తో తమ బాధ్యత మరింత పెరిగిందని, ప్రస్తుతం జాబిల్లిపై ప్రజ్ఞాన్ రోవర్ బుడిబుడి అడుగుల సన్నివేశాలను మీరంతా చూస్తున్నారు కదా అని నవ్వుతూ మాట్లాడారు. భవిష్యత్తులో జరిగే ప్రయోగాల గురించి ఆయన చెప్తూ అక్టోబర్‌లో గగన్‌యాన్‌కు సంబంధించిన ముందస్తు ప్రయోగం ఉంటుందన్నారు. మానవ రహిత గగన్‌యాన్‌ను ఖచ్చితంగా ప్రయోగిస్తామని చెప్పారు. అనంతరం జిఎస్‌ఎల్‌వి మార్క్2 రాకెట్ ద్వారా ఇన్‌శాట్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తామని సోమనాథ్ చెప్పారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో మూడవ ప్రయోగం కూడా త్వరలోనే జరుగుతుందన్నారు. ఆ తర్వాత మరొక పిఎస్‌ఎల్‌వి, వీలయితే ఎల్‌విఎం3 ప్రయోగాలు కూడా ఇదే ఏడాది నిర్వహిస్తామని చెప్పారు. ఆదిత్య ఎల్1ను గురించి ఆయన మాట్లాడుతూ తాము ఎల్1 పాయింట్‌కి ఉపగ్రహాన్ని చేర్చడం కోసం 125 రోజుల సమయం పడుతుందని చెప్పారు. రాకెట్ ప్రయోగం తర్వాత ఎన్నిమార్లు భూకేంద్రాల నుంచి దాన్ని నియంత్రిస్తామన్నది చెబుతామని పేర్కొన్నారు. ఛైర్మన్ వెంట షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు ఉన్నారు.

## కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ ఇంట్లో యువకుడు దారుణ హత్య

**లక్నో, సెప్టెంబరు 1:** ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో దారుణం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ నివాసంలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. కాగా మంత్రి ఇంట్లో మృతి చెందిన యువకుడు కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ కొడుకు వికాశ్ కిషోర్ స్నేహితుడిగా పోలీసులు గుర్తించారు. మృతుడి పేరు వినయ్ శ్రీవాస్తవగా పోలీసులు నిర్ధారించారు. సోమవారం తెల్లవారుజాము 4.15 గంటలకు ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. ఘటనాస్థలి నుంచి మంత్రి కుమారుడి పేరుతో ఉన్న లైసెన్స్డ్ పిస్టల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసునమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా ఈ ఘటనపై కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ స్పందించారు. తన నివాసంలో యువకుడి హత్య జరిగిన సమయంలో తన కొడుకు ఇంట్లో లేడని కేంద్ర మంత్రి తెలిపారు. కాగా కౌశల్ కిషోర్ ప్రస్తుతం కేంద్ర గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి శాఖ సహాయశాఖ మంత్రిగా ఉన్నారు. స్వయంగా కేంద్ర మంత్రి ఇంట్లోనే యువకుడు దారుణ హత్యకు గురికావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## చెస్ చిచ్చరపిడుగు ప్రజ్ఞానంద కుటుంబంతో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** గతవారం చెస్ ప్రపంచకప్‌లో రజత పతకం సాధించి చరిత్ర సృష్టించిన తమిళనాడు చెస్ చిచ్చరపిడుగు ప్రజ్ఞానందను ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ అభినందించారు. ప్రజ్ఞా, అతని తల్లి దండ్రులను ప్రధాని నిన్న ఆయన నివాసానికి పిలిపించుకున్నారు. చెస్ మేధావిని అభినందించిన ప్రధాని అతని తల్లిదండ్రులతో ఆప్యాయంగా మాట్లాడారు.

వారితో ఫొటోలు దిగారు. వీటిని సోషల్ మీడియాలో షేర్ చేసిన మోడీ తన ఇంటికి విశిష్ట అతిథులు వచ్చారని ట్వీట్ చేశారు. ప్రజ్ఞానందను అతని కుటుంబంతో సహా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. పట్టుదల, తపనకు నిదర్శనం ప్రజ్ఞానంద, నిన్ను చూసి గర్విస్తున్నా అని పేర్కొన్నారు. మరోవైపు ప్రజ్ఞానందపై ప్రశంసలు, ప్రోత్సాహకాల వర్షం కురుస్తోంది.

తమిళనాడు సిఎం స్టాలిన్ ప్రోత్సాహక బహుమతి కింద రూ.30 లక్షల నజరానా అందించారు. వ్యాపార దిగ్గజం ఆనంద్ మహీంద్రా అతని తల్లిదండ్రులకు ఎక్స్ యూవీ 400 ఎలక్ట్రిక్ కారును బహుమతిగా ఇస్తానని ప్రకటించారు.

## 12 యేళ్లలో 42.5 కోట్లకు విమానప్రయాణికులు

### దేశీయంగా పెరుగుతున్న ఎయిర్‌ట్రాఫిక్

### కేంద్ర పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** భారత్‌లో విమాన యానం చేసే ప్రయాణీకుల సంఖ్య 2035 నాటికి 42.5 కోట్లకు చేరుతుందని పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. దేశీయ ఎయిర్‌ట్రాఫిక్‌లో 25శాతంపెరిగి 1.21 కోట్లమందికి ప్రయాణీకులు పెరిగారని, అంతకుముందు ఏడాదితోపోలిస్తే 25శాతంపెరిగినట్లు తేలిందన్నారు. ప్రస్తుతం 14.5 కోట్లమంది విమానాల్లోప్రయాణిస్తున్నారని, రానురాను ఈసంఖ్య 42.5 కోట్లకు చేరుతుందని అన్నారు. దేశంలోని పౌరవిమానయాన రంగం అంతర్జాతీయ సంస్థలను కూడా ఆహ్వానిస్తోందని, భారత్‌లో అవకాశాలు అందిపుచ్చుకోవాలని ప్రోత్సహిస్తోందన్నారు. గ్వాలియర్‌లో జరిగిన అంతర్జాతీయ ఏరోస్పేస్ కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ పౌరవిమానయానరంగంలో ప్రాంతీయ ఎయిర్ కనెక్టివిటీని పెంచామని, దీనివల్ల దేశంలో నాలుగు ప్రాంతీయ క్యారియర్లు వచ్చాయని అన్నారు. దేశంలో పౌరవిమానయాన రంగానికి మంచి భవిష్యత్తు ఉందని, అందువల్లనే ఏరోస్పేస్ కంపెనీలు తమతమ యూనిట్లను భారత్‌లో ఏర్పాటుచేయాలని మంత్రి సింధియా ఆహ్వానించారు. కేవలం సేవల పరంగానే కాకుండా,ఉత్పత్తిపరంగాకూడా భారత్‌లో వైమానిక రంగానికి అపార అవకాశాలున్నాయని అన్నారు. సమ్మిళిత అంతర్జాతీయ విలువల సమాహారంవైపు కదలిక అన్న సందేశంతో ఈ ఏరోస్పేస్ సదస్సు నిర్వహిస్తున్నట్లు సిఐఐ నిర్వాహకులు వెల్లడించారు.

## ఓవైసీ ర్యాలీలో పాక్ అనుకూల నినాదాలు, కేసు నమోదు



**రాంచీ, సెప్టెంబరు 1:** ఝార్ఖండ్‌లో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ పాల్గొన్న ఎన్నికల ప్రచార ర్యాలీలో ఓ యువకుడు పాకిస్థాన్ అనుకూల నినాదాలు చేయడంపై తాజాగా కేసు నమోదైంది. డుమరీ నియోజకవర్గ ఎమ్మెల్యే జగర్నాత్ మహాతో మృతితో ఖాళీ అయిన స్థానానికి సెప్టెంబరు 5న ఉప ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికల్లో ఎంఐఎం తరఫున అబ్దుల్ మొబిన్ రిజ్వీ పాల్గొంటున్నారు. మొబిన్‌కు మద్దతుగా మజ్లిస్ పార్టీ నేతలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ కూడా పాల్గొన్నారు. అయితే ఓవైసీ ప్రసంగిస్తున్న సమయంలో ర్యాలీకి హాజరైన ఓ యువకుడు పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో పోలీసులు యువకుడితో పాటు మజ్లిస్ అభ్యర్థి ఎండిఅబ్దుల్ మొబిన్ రిజ్వి, ర్యాలీ నిర్వాహకుడు ముజఫర్ హాసన్‌నురానీ, ఇతరులపై కేసు నమోదు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించినందుకు కేసు పెట్టారు. అయితే వైరల్ అవుతున్న వీడియో నకిలీదని, ట్యాంపరింగ్ జరిగిందని ఝార్ఖండ్ ఎంఐఎం అధ్యక్షుడు ఎం.డిషాకిర్ పేర్కొన్నారు.

## హాసన్ ఎంపి ప్రజ్వాల్‌రేవన్న ఎన్నికచెల్లదు - కర్ణాటక హైకోర్టు తీర్పు



**బెంగళూరు, సెప్టెంబరు 1:** కర్ణాటకలోని హాసన్ నియోజకవర్గటంనుంచి జెడిఎస్ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయిన ప్రజ్వాల్‌రేవణ్ణ ఎన్నిక చెల్లదనికర్ణాటక హైకోర్టు శుక్రవారం తీర్పు చెప్పింది. మాజీ ప్రధాని దేవేగౌడ మనుమడు అయిన ప్రజ్వాల్ రేవణ్ణ హసన్‌నియోజకవర్గంనుంచి పోటీచేసి గెలిచారు. జస్టిస్ కె నటరాజన్ తన తీర్పులో రేవణ్ణ ఎన్నిక చెల్లదని నిర్ధారించారు. జి.వేవరాజెగౌడ అనే ఓటరు ఈనియోజకవర్గం పరిధిలోని ఓటరు ఈ కేసును దాఖలుచేసారు. బిజెపినుంచి పోటీచేసి ఓటమి చెందినఎ మంజు అనే నాయకుడు కూడా రేవన్న ఎన్నిక చెల్లందని సవాల్‌చేసారు. ఎన్నికల్లో అనేక అవకతవకలకు పాల్పడ్డారని, ఎన్నికలప్రక్రియ నియమనిబంధనలకు విరుద్ధంగా ప్రజ్వాల్‌రేవన్ణ ఎన్నిక జరిగిందని వారు వాదించారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో ప్రజ్వాల్‌రేవన్న ఒక్కరు మాత్రమే జెడిఎస్‌నుంచి ఎన్నికయ్యారు. ఆనాడు బిజెపి టికెట్‌పై పోటీచేసి ఓటమి పాలయిన మంజు ప్రస్తుతం జెడిఎస్‌లోనే చేరి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఎన్నికల్లో రేవన్న అక్రమాలకు పాల్పడ్డారని, ఆయన ఆస్తులను ఎన్నికల సంఘానికి నివేదించలేదని వాదించారు. జస్టిస్ నటరాజన్ ఈ తీర్పు వివరాలను కోర్టు హాలులో చదివి వినిపించారు. పిటిషనర్లు దాఖలుచేసిన పత్రాలను కోర్టు అనుమతించిందని, సమగ్ర వాదనల అనంతరం ప్రజ్వాల్‌రేవన్నను తిరిగి వచ్చిన అభ్యర్థిగా మాత్రమే పరిగణిస్తున్నట్లు చెపుతూ ఆయన ఎన్నిక చెల్లనిదిగా నిర్ధారిస్తున్నట్లు తెలిపారు. అయితే పిటిషనర్లు కోరినవిధంగా మంజూను విజేతగాప్రకటించాలన్న అభ్యర్థనను కొట్టివేసారు. మంజు కూడా ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిన ఆరోపణలుండందున విజేతగా ప్రకటించలేమని ప్రకటిం చింది. ఎన్నికల సంఘం ప్రజ్వాల్ తండ్రి హెచ్‌డి రేవన్నపై చర్యలు తీసుకోవాలని రేవన్నతోపాటు సోదరుడు ఎమ్మెల్సీ సూరజ్ రేవన్నలపైనా ఎన్నికల్లో అక్రమాలకు సంబంధించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధ్య చట్టం కింద దాఖలయిన ఈకేసులో హెచ్‌డి రేవన్న, సూరజ్ రేవన్నలపేర్లను కూడాచేర్చారు. వీరందరికీ నోటీసులు జారీచేసి అందుకు తగిన చర్యలు తీసుకోవాలనికోరారు. ప్రధానంగాప్రజ్వాల్ తన ఆస్తుల వివరాలను వెల్లడించలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. చెన్నాంబికా కన్వెన్షనల్ హాల్ కనీసం ఐదు కోట్ల విలువచేస్తుందని, కేవలం 14 లక్షలుగా మాత్రమే ప్రజ్వాల్‌చూపించారన్నారు. బ్యాంకు నిల్వలు తమ ఖాతాలో ఐదు లక్షలు ఉన్నాయని చెప్పాని, కాని 48 లక్షలమేర డిపాజిట్లు ఉన్నాయని పిటిషనర్లు ఆరోపించారు. బినామీలపేరిట అనేక ఆస్తులు ఎంపికి ఉన్నాయని ఆదాయపుపన్ను శాఖపరిధిలో మోసానికి పాల్పడిన కేసులున్నాయన్నారు.

## హారిద్వార్‌లో పంజా విసురుతోన్న డెంగ్యూ - 103కి చేరిన రోగుల సంఖ్య


**హారిద్వార్, సెప్టెంబరు 1:** హరిద్వార్‌లో ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వానల కారణంగా వరదలు, కొండచరియలు విరిగిపడడంతో ఒక్కసారిగా డెంగ్యూ వ్యాపించింది. దాంతో ప్రజలు రోగాల బారిపడుతున్నారు. వీరిలో ప్రస్తుతం డెంగ్యూ సోకిన రోగుల సంఖ్య 103గా ఉంది. ఆకస్మాత్తుగా డెంగ్యూ ప్రబలడంతో జిల్లాలో భయానక వాతావరణం నెలకొంది. అయితే ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులన్నీ రోగులతో నిండి ఉన్నాయి. ఎక్కడ చూసినా చాంతాడంత క్యూలే దర్శనమిస్తున్నాయి. ఇకపోతే కంఖాల్, రుహల్కీ, రూక్కీ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో దుర్భరమైన పరస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా హారిద్వార్ జిల్లాలో డెంగ్యూ కేసుల సంఖ్య 103కు చేరిందని, అలాగే ఇలిసా పాజిటివ్ కేసులు కూడా అంతకంతకు పెరుగుతూనే ఉన్నాయని హరిద్వార్ సిఎంఒ డా. మనీష్‌దత్ తెలిపారు. సెప్టెంబరు, అక్టోబరులో కూడా ఉష్ణోగ్రతలు ఇలాగే కొనసాగితే డెంగ్యూ కేసులు అధికమయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కాగా, డెంగ్యూను నివారించడంలో భాగంగా.. ప్రభావిత ప్రాంతాల్లో ఆరోగ్య విభాగం తరుచుగా వైద్య బృందాలను పంపుతున్నది. అలాగే ప్రజలకు ముందుజాగ్రత్త చర్యగా ఇలిసా పరీక్షలు చేస్తు న్నారు. ఇందులో భాగంగా పొరుగు ప్రాంతాల నుంచి వచ్చిన వారిని సైతం తనిఖీ చేస్తున్నారు. ఇటీవల హారిద్వార్‌ను సందర్శించిన ఇద్దరు పర్యాటకులకు కూడా డెంగ్యూ సోకినట్లు నిర్ధా రించారు. ఈ ప్రాంతంలో డెంగ్యూ నిరంతరంగా వ్యాప్తి చెందడంతో మున్సిపల్ కార్పొరేషన్ వారు ఫాగింగ్ చేయడంతో విఫలమవుతున్నారనే వాదనలు వినవస్తున్నాయి.

## సేవా సంస్థనే రాజకీయ పార్టీగా మార్చబోతున్న స్టార్ హీరో విజయ్!



**చెన్నై, సెప్టెంబరు 1:** ప్రముఖ తమిళ నటుడు, దక్షిణాదిలో పాపులారిటీ ఉన్న విజయ్ జోసెఫ్ రాజకీయాల్లోకి వస్తున్న విషయం తెలిసిందే. అసెంబ్లీ కంటే ముందే ఆయన పార్లమెంట్ బరిలోకి దిగ నున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోపే రాజకీయ ప్రవేశానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. సమాజసేవ కోసం స్థాపించిన తన విజయ్ మక్కల్ ఇయక్కమ్ సంస్థను రాజకీయ పార్టీగా మారుస్తారని తెలుస్తోంది. ఇప్పటికే ఈ సంస్థ కార్యకలాపాలను తీవ్రతరం చేశారు. ఈ సంస్థ ద్వారా రాష్ట్రంలో పది, ఇంటర్, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు జిల్లాలవారీగా ఉపకార వేతనాలు అందించారు. సంస్థ నిర్వాహకులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## 11యేళ్ల తర్వాత ఓపిఎస్ అక్రమసంపాదన కేసు విచారణ



**చెన్నై, సెప్టెంబరు 1:** తమిళనాడు మాజీ సిఎం పనీర్ సెల్వంకు మద్రాస్ హైకోర్టు షాకిచ్చింది. అక్రమ సంపాదన కేసు పునర్విచారణను సుమోటోగా స్వీకరించింది. ఈ కేసు నుంచి పన్నీర్ సెల్వంకు విముక్తి కల్పించిన దిగువ కోర్టుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు వివరాల్లోకి వెళితే 2001, 06 మధ్య కాలంలో దివంగత జయలలిత ప్రభుత్వంలో పన్నీర్ సెల్వం రెవన్యూశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన ఆదాయానికి మించి రూ.1.77 కోట్ల మేర అక్రమంగా సంపాదించారంటూ 2006లో అధికారంలోకి వచ్చిన డిఎంకె ప్రభుత్వం ఆయనపై ఎసిబి కేసు నమోదు చేసింది. ఈ కేసులో పనీర్‌తో పాటు ఆయన భార్య విజయలక్ష్మి, కుమారుడు రవీంద్రనాథ్‌లతో పాటు ఆరుగురిపై ఛార్జిషీట్లు దాఖలయ్యాయి. 2011లో అన్నాడిఎంకె మళ్లీ అధికారంలోకి రాగానే అక్రమార్జన కేసుపై విచారణ జరిపేందుకు అనుమతిని వెనక్కి తీసుకుంది. ఇదే సమయంలో నిందితులపై ఆరోపణలు రుజువు చేసేందుకు సరైన ఆధారాలు లభించలేదంటూ ఎసిబి అధికారులు కోర్టుకు నివేదికలు అందించారు. దీంతో శివగంగ కోర్టు 2012లో వీరందరినీ నిర్దోషులగా ప్రకటించింది. ఈ తీర్పు వెలువడిన 11 ఏళ్ల తర్వాత సుమోటోగా కేసుపై పునర్విచారణ జరపాలని మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ ఆనంద్ వెంకటేష్ నిర్ణయించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేతలకు వ్యతిరేకంగా కేసులు నమోదు చేయడం, ఆ తర్వాత ప్రతిపక్షాలు అధికారంలోకి రాగానే కేసులను రద్దు చేయడం వంటివి పరిపాటిగా మారాయని జస్టిస్ ఆనంద్ అన్నారు. ఎసిబి అధికారుల వైఖరి కూడా అధికార పక్షాలకు అనుకూలంగా ఉంటోందని విమర్శించారు. దిగువ కోర్టుల తీర్పుపై 12 ఏళ్ల గడిచినా పునర్విచారణ జరిపేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని గతంలో సుప్రీంకోర్టు చేసిందని ఆ ఉత్తర్వులకు అనుగుణంగానే పనీర్ సెల్వం కేసుపై పునర్విచారణ జరుపుతామని తెలిపారు.

## మణిపూర్‌లో 'కోమ్' తెగ గిరిజనులకు రక్షణ కల్పించాలి

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు మేరీకోమ్ లేఖ



**ఇంఫాల్, సెప్టెంబరు 1:** హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో కోమ్‌గ్రామాలకు మిలిటెంట్‌గ్రూపులు చొరబడటాన్ని అరికట్టాలని బాక్సింగ్ స్టార్ మేరీకోమ్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖరాసింది. తక్షణమే ఈ చొరబాట్లను అరికట్టేందుకు హోంమంత్రిజోక్యంచేసుకోవాలని ఆమె కోరింది. కోమ్ తెగ దేశీయంగా గిరిజన తెగకు చెందిన ఒక విభాగమని, మైనార్టీల్లో అత్యంత చిన్న తెగ అయినందున వారిపై యుద్ధభేరి మోగిస్తున్నారని ఆమెఒ వాపోయింది. ఘర్షణలకు దిగుతున్న రెండు తెగలమధ్య తాము నలిగిపోతున్నామని, రెండువైపులా తమ కులస్తులపై దాడులుజరుగుతాయని ముందునుంచే భయాందోళనలు ఉన్నాయని, అన్ని సమస్యలకు మధ్యలో నిలుచుని ఉన్నామని, అంతర్గతంగా నిస్తేజమైన పాలనాయంత్రాంగం, దీనికితోడు చిన్నపాటి తెగ కావడం, మైనార్టీ గిరిజనులయిన తమను కాపాడాలని ఆమో కోరింది. హింసకు పాల్పడుతున్న రెండుగ్రూపులను తమ తెగ గిరిజనులపై ఎటువంటి దాడులకు పాల్పడకుండా రక్షణ కల్పించాలని పద్మవిభూషణ్‌గ్రహీత కూడా అయిన మేరీకోమ్ వెల్లడించింది. రాష్ట్రంలో శాంతిసామరస్య వాతావరణం ఏర్పాటుకు కేంద్రం మరింత చొరవచూపించాలని ఆమె అభ్యర్థించింది. అన్ని తెగలు శాంతియుత సామరస్య వాతావరణంలో జీవించేందుకు అనువైన వాతావరణంకల్పించాలని మేరీకోమ్ అభ్యర్థించింది.

# నెల్లూరు జిల్లా కోవూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసిబి దాడులు

## అనధికార లే అవుట్‌కు నలభైవేల డిమాండ్

## రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసిబి


పట్టుబడిన నగదుతోపాటు సబ్‌రిజిస్ట్రార్, మరొకరు

**కోవూరు(నెల్లూరు), సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి పక్కాగా రాజ్యమేలుతున్నది. రిజిస్ట్రేషన్‌కు ఎంతమొత్తమైతే ప్రభుత్వానికి చెల్లిస్తామో దానికి సంబంధించి 10శాతం తప్పనిసరిగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక అనదికార లే అవుట్‌కు సంబంధించి బాదితుడు రాజ్‌కుమార్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించగా అందుకు ఒక్కొదానికి రూ.20వేలు అనదికారికంగా చెల్లించాలని డాక్యుమెంట్ రైటర్లు చెప్పారు. అంతమొత్తం ఇచ్చుకోలేని బాధితుడు ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్‌ను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న నెల్లూరు ఏసీబీ అధికారులు బాధితుడితో మాట్లాడి రూ.30వేలు ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం రాజ్‌కుమార్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న టీ. రత్నం, డాక్యుమెంట్ రైటర్ వి. రాముకు అందజేశారు. ఈ లోగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణంలో రెక్కీ నిర్వహిస్తున్న ఏసీబీ డీఎస్పీ జీఆర్ మోహన్ ఆధ్వర్యంలో సీఐలు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అనధికారికంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులనుంచి రూ.33,500 స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ రామును, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న రత్నంను క్షుణంగా విచారించారు. ఈ సందర్భంగా ఏసీబీ సీఐలు జీఎల్ శ్రీనివాసరావు, కిరణ్, ఆంజనేయరెడ్డి, ఏఎస్పై సురేష్, తదితరులు డాక్యుమెంట్ రైటర్ రాముకు సంబంధించిన కార్యాలయాన్ని సైతం నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఉద్యోగుల నుంచి పూర్తి సమాచారాన్ని ఏసీబీ అధికారులు రాబట్టారు. మొత్తంమీద గతంలో ఎన్నడూ లేని విధంగా తొలిసారిగా తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు చేయడంతో ఈ ప్రాంగణం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ మేరకు..సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, మరో ఇద్దరిపై కేసు నమోదుచేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. అన్నీ ఉన్నా అక్రమంగా డబ్బులడిగారు.రాజ్‌కుమార్, బాధితుడు తాను చేయబోయే రిజిస్ట్రేషన్‌కు అన్నీ పత్రాలు సరిగ్గా ఉన్నా సబ్ రిజిస్ట్రార్ ఒక్కో డాక్యుమెంట్‌కు రూ.20వేలు కావాలని అడిగారని దీనికి సంబంధించి మిగతా వివరాలకొరకు డాక్యుమెంట్ రైటర్ రామును సంప్రదించాలని ఆయన చెప్పారని బాధితుడు తెలిపాడు. అంతమొత్తం ఇచ్చుకోలేక తాను ఏసీబీ అధికారులను ఆశ్రయించానని బాధితుడు ఈ సందర్భంగా తెలియజేశారు.

# యేళ్లు గడుస్తున్నా పూర్తి కాని వాహనాల మండపం

## శివరాత్రి లోగా పూర్తిచేయటానికి సన్నాహాలు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో తేరువీధిలోని దేవాంగుల మండపం నిర్మాణం నత్తనడకను మరిపిస్తుంది.ఏళ్ళుగా సాగుతుంది. రేయింబవళ్ళు పనులు చేయాల్సిన కాంట్రాక్టర్ పట్టించుకోవటం లేదు. అధికారులు స్పందించటం లేదు.ఉత్సవాల సందర్భంగా స్వామి అమ్మవార్లను ఇతర దేవతలను ఇక్కడ చక్కగా చలువ పందిళ్ళు వేసి వాహనాల్లో ఎక్కిస్తున్నారు.చక్కటి మండపం ఉండగా దానిని కుడివైపుకు జరిపారు.రాబోవు రోజుల్లో మాస్టర్‌ప్లాన్ అమలును దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలుచేపడుతున్నారు.కాంట్రాక్టర్లు ఏమో శ్రీకాళహస్తీశ్వరాలయంలో పనులు దక్కించుకుంటే చాలు ఎంత కాలం అయినా చేయవచ్చు. పట్టించుకోరనే నిర్లక్ష్యం కాంట్రాక్టర్లలో ఉంది. ఇంజనీరింగ్ అధికారులు పరిపాలనాభవనాలకే పరిమితమౌతున్నారు.సుమారు 12 సంవత్సరాల తరువాత దేవాంగుల మండపానికి మోక్షం వస్తుందని చెప్పవచ్చు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ మండపాన్ని పూర్తి చేయుటకు సంబంధిత కాంట్రాక్టర్‌ను ఒప్పించారు. 2010లో శ్రీకృష్ణదేవరాయలచే నిర్మించిన రాజగోపురం కుప్ప కూలింది.ఈ రాజగోపురాన్ని నవయుగ కన్‌స్ట్రక్షన్స్ యాజమాన్యం పునర్నిర్మించింది.అయితే రాజగోపురం కూలినపుడు పునర్నిర్మాణానికి దేవాంగుల సత్రం అడ్డమని పడగొట్టారు.అదే తరహాలో మళ్ళీ నిర్మించి ఇస్తామంటూ దేవాంగుల సంఘానికి భరోసా ఇచ్చారు. ఈ మేరకు 2017లో రాజగోపురం నిర్మాణం పూర్తి అయి కుంభాభిషేకం జరుపుకుంది. అయితే దేవాంగుల సత్రం నిర్మాణానికి తెలుగుదేశం హాయాంలో ఆర్భాటంగా శంకుస్థాపన చేసారు. తీరా పనులు ప్రారంభించలేదు. తరువాత 2019లో వైకాపా అధికారంలోకి వచ్చింది. వారి హయాంలో మరో సారి ఆర్భాటంగా శంకుస్థాపన పునాది రాయి వేసారు.ఈ పనులను రూ.1.2 కోట్ల అంచనాలతో టెండర్లు పిలిచారు. 2019లో ఓపెన్ మండపం నిర్మాణానికి నిర్ణయించారు. ఈ పనులను చేపట్టుటకు చిత్తూరుకు చెందిన శ్రీధర్‌రెడ్డి అనే కాంట్రాక్టర్ అంచనా రేట్ల కన్నా 3శాతం తక్కువకు పనులు చేస్తామంటూ టెండర్ దాఖలు చేసారు. అయితే అధికారంలో ఉన్న నాయకుని వద్ద కార్యకర్తలు (దేవాంగుల సంఘం) మా మండపం పనులను మేము చేసుకుంటామని పట్టుబట్టారు. వారికే పనులు అప్పగించారు. రెండేళ్ళ తరువాత తాము చేయలేమంటూ చేతులెత్తేసారు.దాంతో మళ్ళీ


నత్తనడకన జరుగుతున్న దేవాంగుల మండప నిర్మాణం

నాయకుడు కాంట్రాక్టర్‌ను ఒప్పించారు. అయితే 2021లో దేవాదాయశాఖ క్లోజ్‌డ్ మండపం నిర్మాణానికి అనుమతించారు. అంటే పాత రాతితోనే నిర్మించాలి.కొత్త రాయి అవసరమైతే వాడుకోవచ్చునని పేర్కొన్నారు.

శివరాత్రి నాటికి పూర్తి చేస్తాం: చైర్మెన్

శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే ఉత్సవాల సందర్భంగా స్వామి అమ్మవార్లను శివయ్య గోపురం నుంచి గాలిగోపురం గుండా వాహనాల మండపం వద్ద చేర్చి ఇక్కడ ప్రతిష్టించి తరువాత వాహనాల మండపంలో ప్రతిష్టించి ఊరేగింపుకు పంపుతారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది శివరాత్రి నాటికే పూర్తి చేయాలని సంకల్పించాము.కానీ వివిధ కారణాలతో పూర్తి చేయలేకపోయాం. ప్రస్తుతం కాంట్రాక్టర్‌పై వత్తిడి తెస్తున్నామన్నారు. 2024 మహాశివరాత్రి నాటికి కొత్త దేవాంగుల మండపం నిర్మాణం పూర్తి అయి స్వామి అమ్మవార్ల కార్యక్రమాలు ఇక్కడ నుంచి జరుగుతాయని వివరించారు.పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో వెలసిన కృష్ణారెడ్డి మండపం, పెండ్లి మండపం, బేరివారి మండపాలకు ఆధ్యాత్మిక శోభ చేకూర్చేటట్లు తీర్చి దిద్దాలని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచించారని ఆయన ఆదేశాలతో దేవాంగుల మండపం నిర్మాణానికి టెండర్ వేసిన కాంట్రాక్టరే ముందుకు వచ్చారన్నారు.

# జనసేన మెగా వైద్య శిబిరం

## రెండోరోజు కొనసాగిన సేవలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అమలాపురం,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా అమలాపురం జనసేన నాయకులు డిఎమ్మార్ శేఖర్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు. రాజమహేంద్రవరం జిఎస్ఎల్ హాస్పిటల్స్ సౌజన్యంతో నల్లా ఇంద్రాణి మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ మెడా మెడికల్ క్యాంప్‌ను షాదీఖానా వద్ద గురువారం ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ క్యాంప్ నందు 18 విభాగాలకు సంబంధించిన కౌంటర్లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మెగా వైద్య శిబిరాన్ని కోనసీమ ఐఎంఏ శాఖ స్థానిక అధ్యక్షులు డాక్టర్ రోహిణీ మూర్తి, డాక్టర్ శారద ప్రారంభించగా క్యాన్సర్ స్కానింగ్ సెంటర్‌ను జనసేన నాయకులు డిఎమ్మార్ శేఖర్, ఇతర వైద్య విభాగాలను నల్లా శ్రీధర్, మునిసిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ సతీష్, నియోజకవర్గ నేత లింగోలు పండు, కౌన్సిలర్ పడాల శ్రీదేవి, దళిత ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి, జనసేన సీనియర్ నేత ఇసుకపట్ల రఘుబాబు, సర్పంచ్ ఇసుకపట్ల జయమణి తదితరులు ప్రారంభించారు. ఈ మెగా వైద్య శిబిరానికి పార్టీలకతీతంగా నాయకులు హాజరు కావడం విశేషం. మెదటి రోజు శిబిరంలో అన్ని విభాగాల్లోనూ వందలాది మందికి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలియజేశారు. రెండోరోజు కూడా శిబిరంలో వందలాది మందికి వైద్య సేవలు అందించగా శిబిరాన్ని బివిసి విద్యా సంస్థల అధినేత బోణం కనకయ్య తదితరులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు,

ఛాంబర్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ, బోనం సత్యవరప్రసాద్, బిజెపి రాష్ట్ర నాయకులు యాళ్ళ దొరబాబు, నాయకులు అల్లాడ స్వామి నాయుడు,జనసేన నాయకులు కంచిపల్లి అబ్బులు, పడాల నానాజీ, ఆర్ ఎస్ ప్రసాద్, బట్టు పండు, డియస్సెన్ కుమార్, అడబాల తాతకాపు, సలాది బుచ్చిరాజు, ఆకుల సూర్యనారాయణ మూర్తి, పోలిశెట్టి కన్నా, గంగాబత్తుల కిషోర్, కంకిపాటి గోపి, పాలూరి నారాయణ స్వామి, అల్లాడ రవి, కరిముల్లా బాబా, నల్లా వెంకటేశ్వరరావు, నిమ్మకాయల సాయి, నిమ్మకాయల రాజేష్, వర్రే శేషు, సాధనాల మురళీ, కడలి ఈశ్వరి, కాట్నం విశాలి, కొప్పుల నాగమానస, తిక్కా సరస్వతి, చాట్ల మంగతాయారు, వానపల్లి దుర్గాదేవి, కర్రి లక్ష్మీ దుర్గ, కరాటం వాణి, జనసేన పార్టీ వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

# సీమలో రైల్వే వంతెన పనులు

## - రైళ్ల రాకపోకలకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ముంబై-చెన్నై ప్రధాన రైలు మార్గం, గుత్తి-రేణిగుంట సెక్షన్‌లో ఇంజినీరింగ్ విభాగానికి చెందిన నెంబర్ 635వ వంతెన నిర్మాణానికి సంబంధజంచిన పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నందున ఈ మార్గంలో తిరిగే పలు రైళ్ల రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఈ నెల 04, 05, 09 తేదీల్లో తిరుపతి నుంచి హుబ్లీకు బయల్దేరే నెంబర్ 07657, ఈ నెల 05, 06, 10 తేదీల్లో హుబ్లీ నుంచి తిరుపతికు బయల్దేరే నెంబర్ 07658 ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు. అలాగే ఈ నెల 04, 05, 09 తేదీల్లో విశాఖపట్నం నుంచి కడపకు బయల్దేరే నెంబర్ 17488, ఈ నెల 05, 06, 10 తేదీల్లో కడప నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 17487 తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలును తిరుపతి-కడపల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఈ నెల 04, 05 తేదీల్లో మచిలీపట్నం నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17215 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 05, 10 తేదీల్లో ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17216 ఎక్స్‌ప్రెస్ రైళ్లను నంద్యాల, ద్రోణాచలం, గుత్తిల మీదుగా మళ్లించారు. ఈ నెల 04, 09 తేదీల్లో రేణిగుంట నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 00761, ఈ నెల 03, 08 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి రేణిగుంట వెళ్లే నెంబర్ 00762 పార్సిల్ ప్రత్యేక వీక్లీ రైలు సర్వీసులను గూడూరు, విజయవాడ, వరంగల్లు, బల్హార్షాల మీదుగా మళ్లించారు. ఈ నెల 05న, కాచిగూడ నుంచి మంగళూరు వెళ్లే నెంబర్ 12789, వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ నిర్ణీత సమయం కంటే రెండు గంటల నలభై నిమిషాలు, ఈ నెల 09న, ముంబై నుంచి చెన్నై ఎగ్మోర్‌కు బయల్దేరే నెంబర్ 22157 సూపర్ ఫాస్ట్ మెయిన్ నిర్ణీత సమయం కంటే వంద నిమిషాలు ఆలస్యంగా బయల్దేరుతాయి.

# ఇసుక తవ్వకాలపై ప్రభుత్వానికి రూ.2,300 కోట్లు

## ఆదాయం : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**విజయవాడ,సెప్టెంబర్1, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వానికి ఇసుక తవ్వకాలపై రూ.2.300కోట్లు ఆదాయం లభించిందని రాష్ట్ర భూగర్భగనులశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలోని 110రీచ్‌లో ఇసుక తవ్వకాలు పూర్తిగా నిలిపివేసామని వెల్లడించారు.ఎన్‌జిటీ నుంచి పర్యావరణ అనుమతులు వచ్చిన తరువాత మాత్రమే తవ్వకాలు ఆరంభమవుతాయని తెలిపారు.ఇందుకు సంబంధించి ప్రత్యేక కమిటీ వేసామని తెలిపారు.సమాచార పౌరసంబంధాల శాఖ విడుదల చేసిన ప్రకటనను అనుసరించి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాష్ట్రంలో ప్రస్తుతం నదులు,జలాశయాల్లో పూడిక తీయడం(డీసిల్టేషన్) నిర్వహిస్తున్నామన్నారు.పూడిక తీతలు తప్ప ఎక్కడా ఇసుక తవ్వకాలు జరగడం లేదని వెల్లడించారు.రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు,విక్రయాలు జెపీ సంస్ధ ద్వారానే జరుగుతున్నాయన్నారు.ఆ సంస్ధకు మరో ఏడాది పొడిగింపు ఇచ్చామని మంత్రి వెల్లడించారు.జెపి సంస్ధ సబ్ కాంట్రాక్టు ఎవ్వరికైనా ఇచ్చుకొవచ్చని తెలిపారు.దానిపై ప్రభుత్వానికి ఎటువంటి నియంత్రణ లేదన్నారు.ఒప్పందం ప్రకారం ఆ సంస్ధ ప్రభుత్వానికి డబ్బు కడుతోందా? లేదా అన్నదే తమకు ముఖ్యమని స్పష్టం చేసారు.ఆ సంస్ధ ఇచ్చిన సబ్‌కాంట్రాక్టులకు సంబంధించిన లావాదేవిలు ఆ పరిధిలోనే ఉంటాయన్నారు.ఇసుక తవ్వకాల్లో అక్రమాలంటూ చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేసారన్నారు.జేపీ సంస్ధ కేంద్ర ప్రభుత్వానికి జీఎస్టీ చెల్లించిందా? లేదా అన్న విషయంతోను తమకు సంబంధం లేదన్నారు.అత్యంత పారదర్శకంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయన్నారు.ఇప్పటి వరకు జెపీ సంస్ధ 6.70కోట్ల టన్నుల ఇసుక తవ్వింధన్నారు.ప్రభుత్వం ప్రతి విషయంలో చాలా స్పష్టతతో ఉంటుందన్నారు.చంద్రబాబు హాయంలో ఇసుక తవ్వకాల్లో జరిగిన అక్రమాలకు హద్దే లేకుండా జరిగాయన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో రైల్వే స్టేషన్ పేర్లలో సవరణ

## - ఉత్తర్వులు జారీ చేసిన రైల్వేశాఖ

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధజలో ఉన్న డివిజన్‌లలోని పలు రైల్వే స్టేషన్‌లకు జంక్షన్ పదాన్ని అదనంగా జోడించడం ద్వారా రైల్వే స్టేషన్ల పేర్లను సవరిస్తూ రైల్వే శాఖ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో కడప, పెండేకల్లు, కల్లూరు, రాయచూరు, ఓబులహరిపల్లే, ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్ల పేర్లకు అదనంగా జంక్షన్ పదాన్ని జోడించుకోవాల్సి ఉంటుంది. అలాగే హైదరాబాద్ డివిజన్ పరిధిలోని అక్కన్నపేట, మనోహర బాద్, దేవకద్ర గద్వాల.. గుంటూరు డివిజన్ పరిధిలోని నల్లపాడు, సావల్యాపురం, నంద్యాల, పిడుగురాళ్ల న్యూ, విష్ణుపురం, విజయవాడ డివిజన్ పరిధిలోని కాకినాడటౌన్, వెంకటాచలం, కొమ్మరపుడి, సికింద్రాబాద్ డివిజన్ పరిధజలోని ఖానాపూర్, లాతూర్ రోడ్, బేతంపూడి, పరిడిపల్లి, తలాపూర్ రైల్వే స్టేషన్‌లకు అదనంగా జంక్షన్ పదాన్ని జోడించుకోవాల్సిందిగా రైల్వే శాఖ జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొంది.

# ఆర్థిక నేరాల కథనాలపై చంద్రబాబు స్పందన ఏమిటి?

## - రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్

**జగదాంబ,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** అవినీతి చక్రవర్తి చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు పాల్పడిన ఆర్థిక నేరాలు ఒక ఆంగ్లపత్రిక ద్వారా బహిర్గతమయ్యాయని, ఇవన్నీ తప్పని,తాను నిజాయితీపరుడనని, ఈ కథనాలురాసిన పత్రికపై కేసు వేయడానికి చంద్రబాబు లేదా లోకేస్ ముందకు వస్తారా? అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడతూ లోకేష్ తన తల్లిని తాము పల్లెత్తు మాట కూడా అనకపోయినా, తమపై కేసులు పెట్టడానికి ముందుకు వచ్చాడని, ఇప్పుడు తన తండ్రిపై వచ్చిన కథనాలుతప్పని ఆయా పత్రికలపై కేసులువేయడానికి ముందుకు వస్తాడా? లేక నా తండ్రికి నాకు ఎటువంటి సంబంధం లేదని వదిలేస్తాడా?అని ప్రశ్నించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు చేసిన ఆర్థిక నేరాలన్నీ రుజువులతో సహా బహిర్గతమయ్యాయని ఆయన అన్నారు. చంద్రబాబు ముడుపుల వ్యవహారాలు పత్రికల్లో వచ్చాయని,వాటినిఆయన ఖండించక పోవడాన్ని బట్టిచేస్తే, అవన్నీ నిజమేనని స్పష్టమవుతుందన్నారు. గతంలో తాను అసెంబ్లీలో ఇదే అంశంప అన్ని ఆధారాలతో సుమారు 45 నిమిషాలు మాట్లాడానని అమర్నాథ్ తెలియచేసారు. చంద్రబాబు ఆస్తులపై ఇన్కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ దాడులు నిర్వహించినప్పుడు లెక్కల్లో లేని 2000 కోట్ల రూపాయలుదొరికినట్టు ఆధారాలతో సహా సంబంధిత శాఖ బహిర్గతం ఏసిందని అమర్నాథ చెప్పారు. 2016 సంవత్సరానికి ముందు నుంచే కాంట్రాక్టర్ల దగ్గర కిక్ బ్యాగ్స్ తీసుకున్నాడని, అమరావతి నిర్మాణాలలో అవినీతి సొమ్మును డొల్ల కంపెనీలకు చంద్రబాబునాయుడు ఏవిదంగా బదలాయించాడో చంద్రబాబు పర్సనల్ సెక్రటరీ ద్వారా ఇన్కమ్ టాక్స్ అధికారులు తెల్సుకున్నారన్నారు. అవినీతి అంటే ఏంటో తనకి తెలియదని, అవినీతి డబ్బు తాను ఎప్పుడూ చూడలేదనిచెప్పుకునే చంద్రబాబునాయుడు పత్రికల్లో వచ్చిన కథనాలకు ఎందుకు జవాబు చెప్పలేకపోతున్నాడని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు పూర్తిగా అవినీతి ఊబిలో కూరుకుపోయాడని, తన అవినీతి సామ్రాజ్యం కూలిపోతుందనితెలిసి చంద్రబాబునాయుడు ఢిల్లీపెద్దల కాళ్లు పట్టుకుంటున్నాడని అమర్నాథ్ ఆరోపించారు. చంద్రబాబునాయుడు ఎంత ప్రయత్నించినా శేష జీవితంలో శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. చంద్రబాబు ఈ జన్మలో చేసిన పపాలు ,ఈ జన్మలోనే అనుభవిస్తాడని మంత్రి అమర్నాథ్ అన్నారు కదా చంద్రబాబునాయుడు కొత్తగా భవిష్యత్‌కిగ్యారెంటీ అంటూ కొత్త నినాదంతో ప్రజల ముందుకు వస్తున్నాడని, గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానమైనా నెరవేర్చాడా? అని ఆయన ప్రశ్నించారు, రైతులను, మహిళలను పూర్తిగా మోసంచేసినచంద్రబాబును ప్రజలు నమ్మవద్దని మంత్రి అమర్నాథ్ హితవు పలికారు. చంద్రబాబు త బుర్ర ఉపయోగించి ఒక కొత్త పథకాన్ని అయినా ప్రకటించగలిగాడాఅని ఆయన ప్రశ్నించారు.

# కోనసీమలో రౌడీషీటర్ హత్య!

**అమలాపురం,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఓ రౌడీషీటర్ హత్యకు గురయ్యాడు. మరో వ్యక్తి కూడా ఈ సంఘటనలో గాయపడ్డాడు. స్థానికంగా కలకలం రేపిన ఈ సంఘటనకు సంబంధించి ప్రాథమిక సమాచారం ప్రకారం అమలాపురం మండలం ఈదరపల్లికి చెందిన పోలిశెట్టి కిషోర్‌పై కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి హత్యకు పాల్పడ్డారు. ఈ సందర్భంలో అడపా సాయి అనే మరో యువకున్ని తీవ్రంగా గాయపరిచారని చెబుతున్నారు. గురువారం రాత్రి గ్రామంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో ఈ హత్య జరిగి ఉంటుందని గ్రామస్థులు భావిస్తున్నారు. ఈదరపల్లి శ్మశానంలో ఉండగా పోలిశెట్టి కిషోర్, అతని స్నేహితుడిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసినట్లు తెలుస్తోంది. కేసు నమోదు చేసి పోలిశెట్టి కిషోర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అలాగే గాయపడిన అడపా సాయిని వైద్యం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. రాళ్ళతోనూ, కర్రలతోనూ ఈ దాడికి పాల్పడినట్లు చెబుతున్నారు.

# పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు పరిపూర్ణం


అన్నదాన విరాళం అందచేస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిర్వహించిన పవిత్రోత్సవాల్లో మూడవ రోజు శ్రావణ శుక్రవారం ఉదయం 8 నుండి 10 గంటల పవిత్రోత్సవాల సందర్భంగా సర్వ ప్రాయశ్చిత్త విధి తత్తత్ శాంతిక పౌషిక హోమాలు, కూష్మాండ బలి, ఉదయం 10.30లకు పూర్ణాహుతి, కలశోద్వాసన మార్చన, మహదాశీర్వచనంతో పవిత్రోత్సవాలు సంపూర్ణమయ్యాయి. ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ'లు దుర్గాఘాట్‌లో భక్తుల స్నాన ప్రదేశంలో చెత్తను తొలగింపును పర్యవేక్షణ గావించి, అధికారులను ప్రశ్నించగా ఏడు రోజుల్లో పని పూర్తికానున్నదని తెలిపారు. అలాగే దుర్గాఘాట్‌లో షాపులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఎంజి స్ట్రీట్, శ్రీకాళహస్తికి చెంఇన డి.ప్రణతికృష్ణ కుటుంబ సభ్యులతో సహా గోసంరక్షణ నిమిత్తం రూ.1,00,000/-లు విరాళాన్ని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు. శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు రాష్ట్ర దేవదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.కరికాల్ వలవెన్ రాగా వారిని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబు'లు ఆలయ మర్యాదలతో స్వాగతించి, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

# గ్రామ,వార్డు సచివాలయాలకు అనుసంధానంగా పనిచేస్తాం:యునిసెఫ్ ప్రతినిధులు

**విజయవాడ,సెప్టెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ,వార్డు సచివాలయాలకు అనుసంధానంగా పనిచేసేందుకు యూనిసెప్ ఫీల్డ్ ఆఫీసు చీఫ్ సంసిద్ధంగా ఉన్నట్లు ఆ సంస్ధ ప్రతినిధులు స్పష్టం చేసారు.సీఎంజగన్‌ను వారు ఆయన కార్యాలయంలో యూనిసెఫ్ ఆఫీస్ చీఫ్ జెలలీమ్ బి.టఫ్పెస్సే కలుసుకున్నారు.వైద్య,ఆరోగ్యంలోని వివిధ స్ధాయిల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్, ఆశా,అంగన్‌వాడీ వర్కర్లు,ఏఎన్ఎంలు,హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ వంటి వివిధ స్ధాయిలో ప్రభుత్వానికి అవసరమైన విధంగా తోడ్పాటు ఇచ్చేందుకు యూనిసెఫ్ ముందుకొచ్చినట్లు స్పష్టం చేసారు.ఈ క్రమంలో వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై యూసిసెఫ్ ముందుకొచ్చినట్లు స్పష్టం చేసారు.ఈ క్రమంలోనే వివిధరంగాల్లో ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై యూనిసెఫ్ బృందంతో సీఎం జగన్ చర్చించారు.సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో ప్రభుత్వం ముందుకు వెళ్తున్న తీరుకు ముఖ్యమంత్రి జగన్ వివరించారు.దీంతో ప్రభుత్వ నిర్ణయాలను వారు అభినందించారు.చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు,వారిక అందజేస్తున్న పౌష్టికాహారం,యాక్షన్ ప్లాన్,మహిళా రక్షణ,గ్రామ ,వార్డు సచివాలయాల ద్వారా పర్యవేక్షణ, మహిళా పోలీసుల ద్వారా మహిళలు, చిన్నారులపై జరిగే అఘాయిత్యాలను అరికట్టడం వంటి కీలకంశాలపై ప్రభుత్వానికి అవసరమైన సాయాన్ని యూనిసెఫ్ అందిస్తామని తెలిపారు.ఆరోగ్య సురక్ష పేరుతో త్వరలో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు యూనిసెఫ్ ప్రతినిధులకు సీఎం జగన్ తెలిపారు.సీఎం జగన్ యూనిసెఫ్ ఆఫీస్ చీఫ్ జెలలీమ్ బి.టఫ్పెస్సేలను రాష్ట్ర ప్రభుత్వం తరపున సత్కరించి జ్ఞాపికను అందజేసారు.


యూనిసెఫ్ ఆఫీస్ చీఫ్ జెలలీమ్ బి.టఫ్పెస్సేలకు జ్ఞాపికలను అందజేస్తున్న సిఎం జగన్

# భవిత కేంద్రాల్లో 396 పోస్టుల భర్తీకి ప్రకటన

**విజయవాడ,సెప్టెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సమగ్ర శిక్షా సొసైటీ(పాఠశాల విద్యాశాఖ) నిర్వహణలో ఉన్న భవిత కేంద్రాల్లో ఖాళీగా ఉన్న సహిత విద్యా రీసోర్స్‌పర్సన్ పోస్టుల భర్తీకి ప్రకటన వెలువడింది. తాత్కాలిక/ఒప్పందం ప్రాతిపదికన ఏడాది పాటు పనిచేసేందుకు ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించనున్నారు.మొత్తం 396 పోస్టులు భర్తీ చేయనున్నట్లు ఏపీ రాష్ట్ర పథక సంచాలకులు బి,శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు పాఠశాల విద్యా సంస్ధ వెబ్‌సెట్ ఏపీ సమగ్ర శిక్షా సొసైటీద్వారా సెప్టెంబర్ 4 నుంచి 18వ తేది రాత్రి 11,59 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.దరఖాస్తు రుసుం రూ.100 కాగా, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించరు. ఓపెన్ కేటగిరి అభ్యర్థులకు వయోపరిమితి 18-42 ఏళ్ళు, ఎస్సీ.ఎస్టీ,బీసీలకు ఐదేళ్ళు, మాజీ సైనిక ఉద్యోగులకు మూడు, దివ్యాంగులకు పదేళ్ళ చొప్పున సడలింపు ఇచ్చారు.జిల్లాల వారిగా పోస్టుల ఖాళీలు,విద్యార్హతలు వివరాలను వైబ్‌సైట్‌లో ఉంచిన పూర్తి నోటిఫికేషన్ ద్వారా పొందొచ్చని శ్రీనివాసరావు తెలిపారు.అభ్యర్థుల మెరిట్ లిస్ట్ జాబితాకు సంబంధించి ఐవైనా సందేహాలు ఉంటే సంబంధిత జిల్లా సమగ్ర శిక్షా కార్యాలయాన్ని సంప్రదించవచ్చు అన్నారు.

# హైకోర్టు తీర్పు అమలు చేయకపోవడం శోచనీయం



శుక్రవారం చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వికాస్‌రాజ్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ తదితరులు

- అధికార పార్టీ కనుసన్నల్లో నడుస్తోన్న పోలీసు వ్యవస్థ
- శాసనసభ జాయింట్ సెక్రటరీ, ప్రధాన ఎన్నికల అధికారికి వినతిపత్రాలు సమర్పించిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ అధికార పార్టీ కనుసన్నల్లో నడుస్తున్నదని, కార్యకర్తలు గుర్తుంచుకోవాలని, వచ్చేది తమ ప్రభుత్వమేనని, ఎలాంటి ఇబ్బందులు ఉండవని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. శుక్రవారం అసెంబ్లీ కార్యదర్శి కార్యాలయానికి వెళ్లారు. జాయింట్ సెక్రటరీకి వినతిపత్రం అందించారు. అదేవిధంగా చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వికాస్‌రాజ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఆ తరువాత బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో పోలీసుల వ్యవస్థ అధికార పార్టీ చెప్పు చేతల్లో కొనసాగుతుందన్నారు. అరెస్టులు అవసరం లేకుండా అరెస్టు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. బుధవారం కామారెడ్డిలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్‌ను అరెస్టు చేశారని, అయనను ఎక్కడికి తీసుకుని వెళ్లారనే సమాచారం ఇవ్వలేదన్నారు. ఆ తరువాత బిచ్కుంద పోలీసు స్టేషన్‌లో హాజరు పరిచారని, ఆయన్ను ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కవిత కామారెడ్డి పర్యటనలో గజ్వేల్ అభివృద్ధి మాదిరే కామారెడ్డి అభివృద్ధి చెందుతుందన్నారు. గజ్వేల్‌లో అభివృద్ధిని చూసేందుకు వెళ్లిన వెంకటరమణారెడ్డిని అరెస్టుచేశారు. గజ్వేల్‌ను నిజయంగా అభిబుద్ధి చేస్తే ఎందుకు అరెస్టు చేశారన్నారు. అభివృద్ధి లేకే భయపడ్డారా అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ భూములన్ని వెంచర్లుగా మార్చిన చరిత్ర కెసిఆర్‌ది అన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మాయం చేస్తున్నా్రన్నారు. రానున్న రోజుల్లో వ్యవసాయం ఉంటుందా అంటూ ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పరిశీలనకు పోకుండా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. అరెస్టులో భయపెట్టాలని చూస్తున్నారా? అరెస్టులో భయపెట్టాలని చూస్తున్నారరా? మీ బెదిరింపులకు బిజెపి భయపడదన్నారు. కొంత మంది పోలీసులు పింక్ కండువా కప్పుకున్న కార్యకర్తలుగా మారారన్నారు. తెలంగాణను కెసిఆర్ కుటుంబం తప్ప ఎవరు పాలించే హక్కులేదు అన్నట్లుగా చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో రాబోయేది మన ప్రభుత్వమే అన్నారు. బిజెపిపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్న పోలీసులు పేర్లు బిజెపి కార్యకర్తలు గుర్తుంచుకోవాలని, మన ప్రభుత్వం వచ్చిన తరువాత సంగతి చూడాలన్నారు. కెసిఆర్‌ను ఇంటికి పంపించే రోజులు దగ్గరంలో ఉన్నాయన్నారు. వెంటనే వెంకటరమరణను విడుదల చేసి గజ్వేల్ అభివృద్ధిని చూసేందుకు అనుమతించాలని, గజ్వేల్ నీ ఫామ్ కాదు అన్నారు.

**హైకోర్టు తీర్పును అమలు చేయకపోవడం శోచనీయం**

హైకోర్టు తీర్పును అమలు చేయకపోవడం శోచనీయమని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. గురువారం డికె అరుణ శాసనసభ కార్యదర్శి కార్యాలయానికి వెళ్లారు. ఇటీవల ఆమెను గద్వాల ఎమ్మెల్యేగా నియమిస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను శాసనసభ కార్యదర్శికి అందించేందుకు అక్కడి వెళ్లారు. అయితే ఆయన అందుబాటులో లేకపోకపోవడంతో జాయింట్ సెక్రటరీ ఉపేందర్‌రెడ్డని కలిసి కోర్టు ఉత్తర్వులను అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. స్పీకర్‌ను ఫోన్ చేసే స్పందన లేదన్నారు. ప్రతి రోజు అసెంబ్లీకి వచ్చే సెక్రటరీ కూడా ఈ రోజు రాలేదన్నారు. ఈ పరిస్థితులను పరిశీలిస్తే సెక్రటరిపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి ఏమైనా ఉండవచ్చుని, అందుకే ఆయన అసెంబ్లీకి రాలేదన్నారు. హైకోర్టు తీర్పును అమలు చేయకపోవడం శోచనీయం అన్నారు. అందుకే కోర్టు కాపిని అందజేందుకు శాసనసభకు వచ్చినట్లు తెలిపారు. కోర్టు ఉత్తర్వులను గౌరవించి తక్షణమే అమలుచేయాలన్నారు. హైకోర్టు తీర్పు ఇంకా ముందు వచ్చి ఉంటే బాగుండేది అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు

## కమ్యూనిస్టుల దెబ్బ కెసిఆర్‌కు రుచి చూపిస్తాం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను ఎండగట్టాలని, కమ్యూనిస్టుల దెబ్బ ఎలా ఉంటుందో కెసిఆర్‌కు రుచి చూపిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గ సర్వసభ్య సమావేశం బండ్లగూడ నవచేతన భవన్లో రాష్ట్ర కమిటీ సభ్యుడు అందొజు రవీంద్రచారి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ మునుగోడులో వామపక్షాల బలంతో నెగ్గి వాపును బలుపు అనుకోని కమ్యూనిస్టులను మోసం చేసిన కేసిఆర్‌కు కమ్యూనిస్టుల దెబ్బ ఏందో రుచి చూపిస్తా మని, ఎల్బీనగర్ నియోజకవర్గంలో గెలుపోటములు నిర్ణయించే శక్తిగా మా సత్తా చూపిస్తామన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తూ మతం పేరుతో దేశప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ యూనిఫాం సివిల్‌కోడ్‌ను బలవంతంగా ప్రజల నెత్తిన రుద్దాలని చూస్తుందన్నారు. సిపిఐ పార్టీ మిలి టెంటు పోరాటాలు చేస్తూ బిజెపిని మళ్లీ అధికారంలోకి రాకుండా ప్రజలను చైతన్య చేస్తూ లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య కమిటీని ప్రకటించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్గా సామిడి శేఖర్‌రెడ్డి, కోకన్వీనర్లుగా బాతరాజు నరసింహా, రాంనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా కార్యదర్శి డిజి.సాయిలుగౌడ్, పానుగంటి పర్వతాలు, జి.దామోదర్‌రెడ్డి, యం. ప్రవీణ్‌కుమార్‌గౌడ్, ధర్మేంద్ర, బోడ్డుపల్లి కృష్ణ, లక్ష్మణాచారి. సక్రునాయక్, సుబద్ర పాల్గొన్నారు.

## రక్షాబంధన్‌తో ఆర్టీసికి రూ.22.65 కోట్ల రాబడి

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** రక్షా బంధన్ పర్వదినం సందర్భంగా ఆర్టీసీ చరిత్రలో రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. రక్షా బంధన్ రోజున 40.92 లక్షల మందిని గమ్యస్థానాలకు చేరవేసినందున 22.65 కోట్ల రూపాయల మేర రెవెన్యూ వచ్చింది. గత ఏడాది రక్షా బంధన్ రోజున 21.66 కోట్ల రూపాయల మేర ఆదాయం రాగా, ఈ సారి అంత కంటే ఎక్కువగా దాదాపు కోటి రూపాయల వరకూ అదనంగా సమకూరింది. అలాగే గత ఏడాది ఇదే పండుగనాడు 35.54 లక్షల కిలో మీటర్లు తిరగ్గా, ఈసారి దానికంటే 1.23 లక్షల కిలోమీటర్లు అదనంగా 36.77 లక్షల కిలో మీటర్ల మేర బస్సులు తిరిగాయి. ఇక రాష్ట్రంలోని నల్లగొండ, సూర్యాపేట్, కోదాడ, గజ్వేల్, జనగామ తదితర 22 డిపోల్లో 100 శాతానికి పైగా ఆక్యుపెన్సీ రేషియో వచ్చింది. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో అత్యధికంగా ఒక కిలోమీటరుకు 65.94 రూపాయల చొప్పున వరంగల్ 1 డిపో, 65.64 రూపాయల మేర భూపాపల్లి డిపో సాధించాయి.

## 6న రాష్ట్రీయ పోషణ్ మహాన్

నెల రోజులుపాటు పౌష్టికాహార లోపంపై అవగాహన

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ రాష్ట్రీయ పోషణ్ మహాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా తల్లిపాల విశిష్టత గూర్చి వివరించనుంది. పోషకాహార లోపం సవాళ్లను ఎదుర్కొనేందుకు గర్భిణులు, పాలిచ్చే తల్లులు, కౌమార బాలికలతో పాటు, 6 సంవత్సరాల లోపు వయసు ఉన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడంలో పోషణ్ అభియాన్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మిషన్ పోషణ్ 2 అనే విధానాన్ని చేపట్టడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించడం దీని లక్ష్యంగా మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రధానంగా సుపోషిత్ భారత్, శార్ భారత్, సశక్త్ భారత్ (పోషకాహార లోపం లేని భారత్, విద్యారంగం, సాధికార భారత్) అనే ఇతివృత్తంతో దేశ వ్యాప్తంగా పౌష్టికాహార అవగాహన పెంపొందించడం దీని లక్ష్యంగా వెల్లడించింది.

## పాతబస్తీలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీయుడి అరెస్ట్

భార్య, కొడుకును కలవటానికి వచ్చి పోలీసులకు పట్టుబడిన నిందితుడు



కేసు వివరాలు వెల్లడిస్తున్న డిసిపి సాయిచైతన్య

**హైదరాబాద్ (చార్మినార్), సెప్టెంబరు 1, ప్రభాతార్త :** హైదరాబాద్ పాతబస్తీ కిషన్‌బాగ్‌లో అక్రమంగా నివాసం ఉంటున్న పాకిస్తాన్ యువకుడి(24)ని బహదూర్‌పుర పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు ఫయాజ్ అహ్మద్ వద్ద నుంచి విలువైన పలు డాక్యుమెంట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వేరేవ్యక్తికి చెందిన బర్త్ సర్టిఫికేట్‌తో ఫయాజ్ అహ్మద్ ఆధార్‌కార్డు సంపాదిస్తున్న సమయంలో పోలీసులకు పట్టబడ్డాడు. దక్షిణ మండలం డిసిపి సాయిచైతన్య శుక్రవారం పురానీహవేలీలో ఫలక్‌నుమా ఎసిపి సుధాకర్, బహదూర్‌పుర పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. పాకిస్తాన్ దేశంలోని స్వాట్ గ్రామం, షాన్‌గల్ జిల్లా, ఖబర్ పంక్తూంఖ్వా ప్రాంతానికి చెందిన ఫయాజ్ అహ్మద్(24).. 2018లో దుబాయిలోని షార్జాకు జీవనోపాధి కోసం వెళ్లాడు. అక్కడ వస్త్ర పరిశ్రమలో పనిచేస్తున్నాడు.

కాగా హైదరాబాద్ పాతబస్తీ కిషన్‌బాగ్‌కు చెందిన నేహాఫాతిమా 2019లో షార్జాకు ఉపాధి కోసం వెళ్లింది. ఇద్దరికి పరిచయం ఏర్పడింది. ఫయాజ్ అహ్మద్ నేహాఫాతిమాకు మిలీనియం ఫ్యాషన్ పరిశ్రమలో ఉద్యోగం ఇప్పించాడు. 2019లో ఫయాజ్‌అహ్మద్ నేహా ఫాతిమాలు వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం వారికి మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. నేహా ఫాతిమా 2022 అక్టోబర్‌లో షార్జా నుంచి కిషన్‌బాగ్‌లోని తల్లిదండ్రుల వద్దకు వచ్చింది. ఫయాజ్ అహ్మద్ 2022వ సంవత్సరం నవంబరులో పాకిస్తాన్ నుంచి నేపాల్‌లోని ఖాట్మాండ్‌కు వచ్చాడు. అక్కడ నుంచి ఉత్తరప్రదేశ్ మీదుగా ఫయాజ్ అహ్మద్ హైదరాబాద్‌లోని కిషన్‌బాగ్‌కు వచ్చాడు. ఈ విషయంలో నేహా ఫాతిమా తల్లిదండ్రులైన షేక్‌జుబేర్, అఫ్జల్‌బేగం ఫయాజ్‌కు సహకరించారు. కిందటేడాది నవంబరు నుంచి ఫయాజ్‌అహ్మద్ ఎటువంటి పత్రాలు లేకుండా, అక్రమంగా కిషన్‌బాగ్‌లోని నంది ముస్లాయిగూడలో నివాసం ఉంటున్నాడు. కాగా ఫయాజ్‌అహ్మద్ నేహాఫాతిమా సోదరుడైన మహ్మద్‌గౌస్ పేరుతో ఆధార్ కార్డు ఇప్పించేందుకు జుబేర్‌షేక్, అఫ్జల్‌బేగం పథకం వేశారు. ఈ నేపథ్యంలోనే మాదాపూర్‌లోని ఆధార్ కేంద్రంలో జనన ధ్రువపత్రం సమర్పించారు. సమాచారం అందుకున్న బహదూర్‌పుర పోలీసులు పాకిస్తాన్ యువకుడైన ఫయాజ్ అహ్మద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి గడువు ముగిసిన పాకిస్తాన్ పాస్‌పోర్టు, వీసా, సెల్‌ఫోన్, పాకిస్తాన్ గుర్తింపుకార్డు, బర్త్ సర్టిఫికెట్, విమానం టిక్కెట్లు, బస్‌టిక్కెట్లు, ఆధార్ ఎన్‌రోల్ ఫారం కాపీలను పోలీసులు సీజ్ చేశారు. ఈ కేసును బహదూర్‌పుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నేటి నుంచి డబుల్‌బెడ్ డిగ్నిటీ ఇళ్ల పంపిణీ

- మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించడానికి తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఉచితంగా మొదటి విడత సెప్టెంబరు 2వ తేదీ నుంచి పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, లెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హౌజింగ్ ఓఎస్‌డి సురేష్‌లతో కలిసి బెడ్‌ఇళ్ల పంపిణీపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లా డారు. హైదరాబాద్‌లోని ఎనిమిది లొకేషన్‌లలో సెప్టెంబరు 2వ తేదిన మంత్రులు, మేయర్, డిప్యూటీ స్పీకర్ ఇతర ప్రజాప్రతినిధులు 11,700 ఇళ్లను జిహెచ్‌ఎంసి పరిధిలో 24నియోజక వర్గాలకు చెందిన లబ్దిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూం ప్లాట్లు లబ్దిదారుల సమక్షంలోనే లాటరీ ద్వారా కేటాయించనున్నట్లు తెలిపారు.



శుక్రవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్. వేదికపై మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి తదితరులు

దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి డబుల్‌బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. జిహెచ్‌ఎంసి పరిధిలో ఏడు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, అందులో 95వేల మాత్రమే అర్హులుగా నిర్ధారించినట్లు తెలిపారు. వీరికి సంబందించిన వెరిఫికేషన్‌ను రెవెన్యూశాఖ చేపట్టిందన్నారు. మొదటి దఫాలో 11,700 మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయింపు సమాచారాన్ని అందించామన్నారు. లబ్దిదారులను కేటాయింపు చేసిన లోకేషన్ తీసుకుని రావడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో, నోడల్ ఆఫీసర్లు కో ఆర్డినేట్ చేస్తారన్నారు. లబ్దిదారులను కేటాయింపు చేసిన లోకేషన్లకు తీసుకుని రావడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్, ఎమ్మార్వోలు, నోడల్ అధికారులు, కో ఆర్డినేట్ చేస్తారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్ నగరంలో వినూత్నంగా పేదవారికి పైసా ఖర్చు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలతో డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇస్తుందన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ డ్రీమ్ ప్రాజెక్టు అన్నారు. ఐడిహెచ్ కాలనీలో డబుల్ బెడ్ రూం ఇళ్లను సందరనఇశంచి అప్పటి గవర్నర్ నరసింహన్ ఢిల్లీలో ఐఏఎస్, ఐపిఎస్‌లకు ఇచ్చే క్వార్టర్స్ కంటే బాగున్నాయని కితాబు ఇచ్చారని గుర్తుచేశారు.

పది, పదిహేను రోజులకొకసారి మొత్తం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పంపిణీచేస్తామన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు గృహలక్ష్మి పథకం కింద పేదవారికి ఇళ్లు కట్టుకునేందుకు రూ.3లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామన్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లు ఇరుకుగా ఉండేవని, ప్రస్తుతం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్లు విశాలంగా 560 చదరపు అడుగుల విస్తీర్ణలో నిర్మించి ఇస్తున్నట్లు తెలిపారు. గతంలో మురళీదర్‌బాగ్, ముషీరాబాద్, సనత్‌నగర్, సికిందరాబాద్, ఖైరతాబాద్, జుబ్లిహిల్స్, నెక్లెస్ రోడ్, అంబేద్కర్ నగర్‌లలో డబుల్‌బెడ్ ఇళ్లను పారదర్శకంగా పంపిణీచేసినట్లు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు.

## మానసికవేదనతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య



రామచంద్ర (ఫైల్)

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** కుటుంబ కలహాలు కారణంగా వివాహం జరిగిన తొమ్మిది నెలలకే రాజమండ్రికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రికి చెందిన ఎం. రాజారావు కుమారుడైన రామచంద్ర (30) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అత్తాపూర్‌లోని మారుతినగర్‌లో రామచంద్ర ఉంటున్నాడు. రామచంద్రకు దాదాపు తొమ్మిది నెలలు క్రితం బంజారాహిల్స్‌కు చెందిన ప్రశాంతితో వివాహం జరిగింది. కాగా గత కొంత కాలం నుంచి భార్యభర్తలు మధ్య వివాదాలు జరుగుతున్నాయి. భార్య ప్రశాంతి బంజారాహిల్స్‌లో ఉంటున్నది. కుటుంబ కలహాలతో తీవ్రమానసిక ఆవేదనకు గురైన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రామచంద్ర శుక్రవారం మారుతినగర్‌లోని ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రామచంద్ర మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం ఉసా మ్రనియా మార్చురికి తరలించారు. రామచంద్ర బావ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు 16 దాకా అవకాశం

ప్రైవేటు కాలేజీల్లో చేరితే లేట్‌ఫీజు రూ. 1000 చెల్లించాలి: ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వం, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు పొందడానికి గడువును ఈ నెల 16 వరకు పొడిగించారు. అయితే ప్రభుత్వ, ప్రభుత్వరంగ జూనియర్ కాలేజీల్లో చేరే వారికి ఎటువంటి లేట్ ఫీజు వసూలు చేయ కూడదని.. ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చేరే వారికి రూ. 1000 లేట్ ఫీజు వసూలు చేయాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు ఆగస్టు 31 వరకు గతంలో అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. అయితే రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలను మంజూరు చేయడంతోపాటు.. నప్రభుత్వరంగ కాలేజీల్లో చేరే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని భావించిన సర్కార్ అడ్మిషన్లకు ఈ నెల 16 వరకు పొడిగించినట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 4,92,873 మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో చేరినట్టు అధికారులు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 83,177 మంది చేరగా.. ప్రభుత్వ గురుకులాల్లో 98,536 మంది చేరారు. ఇక ప్రైవేటు కాలేజీల్లో 3,11,160 మంది చేరారని ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు.

## అదానీ గ్రూపు ఆస్తులను జాతీయం చేయాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్టు నివేదిక ప్రకారం ఆదానీ వ్యాపారంలో ఆనేక అవతవకలు, మోసాలు ఉన్నాయని తాజాగా వచ్చిన ప్రకటనల ద్వారా మరోసారి రుజువైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ ఆరోపించారు. గతంలో హిండెన్‌బర్గ్ కూడా ఇలాంటి ఆరోపణలే చేసిన విషయం తెలిసిందేనని, ఆరోజు దేశంలో ప్రధాని నరేంద్రమోడీ అనుచరవర్గం, కుహనా దేశభక్తులు హిండెన్‌బర్గ్ నివేదించిన రిపోర్టు అన్యాయమని, హిండెన్‌బర్గ్ చేస్తున్న దాడి ఆదానీ సంస్థమీద కాదని ప్రకటిస్తూ ఆదానీ మీద దాడిచేస్తే అది ఇండియా మీద దాడి చేసినట్లేనని దేశవ్యాప్తంగా మహాగందరగోళం చేశారని ఆయన గుర్తుచేశారు. కాని వాస్తవంలో ఆదానీ కంపెనీల షేర్లు పడిపోవడం, అవి నేటికి కూడా కోలుకోని పరిస్థితి ఏర్పడటం వాస్తవమన్నారు. 2014లో మోడీ అధికారంలోకి వచ్చాక ఆదాని ఆస్తులు విష వృక్షంలాగా అక్రమంగా పెరిగిపోయాయని దానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పూర్తి సహకారం ఉందనడానికి ఆధారాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

ఆస్ట్రేలియా దేశంలో ఆదానీ బొగ్గు సంస్థ చేసుకున్న ఒప్పందంలో మోడీ పాత్ర ఉన్నదనేది వాస్తవమని, ఆ ఒప్పందం అక్రమమని ఆస్ట్రేలియాలోని ప్రతిపక్ష పార్టీలు ప్రత్యక్ష ఆందోళనలు చేయడం కూడా ప్రపంచం గమనించిందని, ఆదేవిధంగా శ్రీలంకతో కుదుర్చుకున్న ఒప్పందంలో కూడా అక్రమాలు జరిగాయని అక్కడి విద్యుత్ శాఖ మంత్రి స్వయంగా వెల్లడించిన విషయం ప్రపంచ ప్రజలు మరిచిపోకముందే నేడు ఆర్గనైజ్డ్ క్రైమ్ ఆండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్టు భారత ప్రజల ముందుకు వచ్చిందన్నారు. ఆదానీకి పూర్తి అనుకూలంగా వ్యవహరిస్తున్న మోడీ తన అధికార పరపతిని ఉపయోగించి దేశంలో బొగ్గును ఎక్కువ ధరకైనసరే తప్పనిసరిగా కొనాలని ఆంక్షలు విధించి ఆదేశాలు జారీ చేసిందని ఆరోపించారు. ఆదానీ సరఫరా చేస్తున్న బొగ్గు భారతదేశంలోని కోల్ ఇండియా సంస్థ సరఫరా చేస్తున్న బొగ్గుకు టన్నుకు 100 రేట్లు ఎక్కువ ఖరీదైనప్పటికీ విద్యుత్ సంస్థలకు ప్రభుత్వ ఆదేశానుసారం తప్పనిసరిగా కొనాల్సి న పరిస్థితి ఏర్ప డిందన్నారు. దీనితో విద్యుత సంస్థలకు నష్టం ఆదానీ బొగ్గు సంస్థకు విపరీతమైన అక్రమ లాభాలు ఏర్పడ్డాయని దేశంలోగాని, విదేశాల్లోగాని ఆదానీ చేస్తున్న వ్యాపారాలన్నింటికి కేంద్రప్రభుత్వ సహకారం ఉన్నదనేది జగమెరిగిన సత్యమన్నారు.

2014 తరువాత ఆదానీ గ్రూపులు సంపాదించిన ఆస్తులన్నీ అక్రమ ఆస్తులేనని ప్రభుత్వం వాటిని జాతీయ చేయా లని బోస్ డిమాండ్ చేశారు. అతని అక్రమవ్యాపారాన్ని నిగ్గుతేల్చడానికి జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని ఆదానీ వ్యాపారాలపై తీసుకున్న చర్య ఇతర కార్పొరేట్ సంస్థలకు వారు చేస్తున్న అక్రమాలకు హెచ్చరికగా ఉండేలా శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- సిపిఎస్‌ను రద్దు చేయాలి : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, టిజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొ. కోదండరాం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యలు తక్షణమే రద్దు చేయాలని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి, తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పెన్షన్ విద్రోహదినం సందర్భంగా ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు.

ఈ ధర్నాకు వారు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కూడా సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, జూలై ఒకటి నుండి ఉపాధ్యాయుల మధ్యంతర భృతి ప్రకటించాలని అన్నారు. ఉపాధ్యాయుల చేస్తున్న న్యాయపోరాటానికి అండగా ఉండి, సమస్యలు పరిష్కా రానికి తమవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు కే.జంగయ్య, అశోక్ కుమార్, ఎం.సోమయ్య, చావరవి మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల కోడ్‌ను రూపొందించాలని, భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతుల్లో ఇతర స్కూల్ అసిస్టెంట్స్‌తో సమానంగా సీనియారిటీకి రక్షణ కల్పించాలని, జూనియర్ లెక్చరర్ పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్స్ కు 40శాతం ప్రమోషన్ కోటాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 317 అమలు కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులు, ఉద్యోగులను వారి స్వంత జిల్లాలు, జోన్లకు బదిలీ చేయాలని, 317 అమలు అనంతరం బ్లాక్ చేసిన 13 జిల్లాల స్పౌజ్ బదలీలు తక్షణమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. గురుకుల ఉపాధ్యాయులకు పనిభారానికి తగిన విధంగా వేతనాలు అమలుచేయాలని, కేజీబీవీ, యుూ ఆర్ఎస్, సమగ్రశిక్ష, గురుకులాలు, ఆశ్రమపాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశ అవస రాలకు అనుగుణంగా లేని నూతన జాతీయ విద్యావిధానం-2020ను రద్దుచేసి, భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా లౌకిక, ప్రజాస్వామిక, శాస్త్రీయ విలువలతో కూడిన ప్రత్యామ్నాయ విద్యా విధానం ప్రవేశపెట్టాలని, దేశ వ్యాప్తంగా విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి, విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ మహాధర్నాకు ప్రొఫెసర్ హరగోపాల్ హాజరై మద్దతు తెలుపగా టీపీఆర్‌పె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.కృష్ణమూర్తి, టిఎస్‌సి పిఎస్‌టి ఇఎ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాముక కమలాకర్, చీటి భూపతిరావు, యుఎస్‌పిసి సభ్యులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మహాధర్నాలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి



## క్లీన్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు రెడీ అవ్వండి

పాన్‌ఇండియా స్థాయిలో కంప్లీట్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి. యంగ్ టాలెంటెడ్ హీరో నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్క జంటగా నటించారు. ఈసినిమా తాజాగా సెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది. ఈచిత్రం క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అంటూ మొదటి నుంచి టీం చెబుతున్న మాటలు సెన్సార్ సర్టిఫికెట్‌తో ప్రూవ్ అయ్యిందని చెప్పవచ్చు. రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కథతో ఈచిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ నిర్మాణంలో దర్శకుడు మహేష్‌బాబు.పి తెరకెక్కిస్తున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సెప్టెంబర్ 7న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈసినిమాను విడుదల చేయనున్నారు.టీజర్, పాటలు ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ప్రమోషన్లలో భాగంగా టూర్స్ నిర్వహించనున్నారు. హీరో నవీన్ పోలిశెట్టి, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, నెల్లూరులో ఆయన పర్యటించనున్నారు.

# సకుటుంబంగా ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తున్నారు

### ఖుషి సక్సెస్ మీట్‌లో టీం




విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించిన ఖుషి సినిమా శుక్రవారం ప్రేక్షకులముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకుంది. ఈసినిమాను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై దర్శకుడు శివనిర్వాణ రూపొందించారు. లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ప్రేమను ఏకగ్రీవంగా పొందుతున్న ఖుషి సక్సెస్ మీట్‌ను యూనిట్ కార్యాలయంలో నిర్వహించారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, ఈసినిమాను ప్రేక్షకులు యూనానిమస్‌గా సూపర్‌హిట్ చేశారన్నారు. ఫ్యామిలీ, యూత్ ఆడియెన్స్ అందరూ ఖుషి మూవీని ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. విజయ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ వచ్చాయన్నారు. ఈ మధ్య కాలంలో ఇలాంటి సినిమా రాలేదన్నారు. మంచి మూవీ కాబట్టి అవార్డులు కూడ వచ్చే అవకాశం ఉందన్నారు. నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ,మేం ఖుషి కథ విన్నపుడు ఎలాంటి నమ్మకం పెట్టుకున్నామో ఆ నమ్మకాన్ని నిజం చేసేలా రిజల్ట్ వచ్చిందన్నారు. బాక్సాఫీసు నంబరు పెరుగుతున్నాయన్నారు. మా సంస్థకు ఇంతటి సూపర్‌హిట్ ఇచ్చినందుకు శివగారికి థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు శివ నిర్వాణ, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్ , సినిమాటోగ్రాఫర్ జి.మురళి, మైత్రీ డిస్ట్రిబ్యూటర్ శశి తదితరులు మాట్లాడారు.

# శివకార్తికేయన్ 21 కాశ్మీర్ షెడ్యూల్ కంప్లీట్



స్టార్ హీరో శివకార్తికేయన్ హీరోగా ఉలగనాయగన్ కమల్‌హాసన్ రాజ్‌కమల్‌ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ నిర్మాణలో ఓ భారీ చిత్రం రూపొందనుంది. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో శివకార్తికేయన్‌కు జోడీగా సాయిపల్లవి నటిస్తోంది. తాజాగా ఈచిత్రం సంబంధించి హ్యాజ్ కాశ్మీర్ షెడ్యూల్ పూర్తయింది.. 75 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్‌లో చిత్రంలోని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.. కాశ్మీర్‌లోని అద్భుతమైన లొకేషన్లలో చిత్రీకరించిన సన్నివేశాలు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచబోతున్నారు. ఎస్‌కె21 శివకార్తికేయన్‌ను ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా బిగ్‌స్క్రీన్‌పై ప్రజెంట్ చేయబోతున్నారు. గట్స్ అండ్ గోర్ దేశభక్తి కథాంశంతో ఈచిత్రం ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు.



## మాసివ్ ఫెస్టివల్ ట్రీట్: భగవంత్ కేసరి నుంచి గణేష్ సాంగ్

భగవంత్ కేసరి మేకర్స్ రెండు రోజుల క్రితం విడుదల చేసిన ఫస్ట్‌సింగిల్ గణేష్ సాంగ్ ప్రోమోతో అలరించారు. శుక్రవారం పూర్తి లిరికల్ వీడియోను విడుదల చేశారు.. నందమూరి బాలకృష్ణ, శ్రీలీల గణేష్ చతుర్తి సెలబ్రేట్ చేసుకుంటూ బాబాయ్ అమ్మాయిగా సందడి చేశాఉ.. గణేష్ పాట కోసం థమన్ మాస్ ట్యూన్ కంపోజ్ చేశారు.. తెలంగాణ యాసలో ఉన్న పాట ఆకట్టుకుంది. కాసర్ల శ్యామ్ రాసిన సాహితయం కట్టిపడేసింది. బాలకృష్ణ, శ్రీలీల క్రేజీ డ్యాన్స్‌తోపాటను మరోస్థాయికి తీసుకెళ్లారు. వారి కాస్ట్యూమ్స్ గెటప్‌లు డ్యాన్సులు అన్నీ పాటకు పర్ఫెక్ట్‌గా అన్పించాయి. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. శేఖర్ మూస్టర్ కొరియోగ్రఫీ అందించారు.. పోస్టర్లు, ప్రోమోలు సెట్ చేసిన అంచనాలను ఈ పాట అందుకుంది. దర్శకుడు అనిల్ రావిపూడి పాటల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. షైన్ స్క్రీన్స్ ప్రొడక్షన్ మ్యూజికల్ జర్నీని చార్ట్‌బస్టర్ నోట్‌లో ప్రారంభించింది. సాహుగారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్నారు. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. దసరా కానుకగా అక్టోబర్ 19న భగవంత్ కేసరి విడుదల కానుంది.




శుక్రవారం న్యూఢిల్లీలోని ఒక స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి హార్దీప్ సింగ్‌పురి

## నౌకాదళం లోనికి మరో యుద్ధ నౌక 'మహేంద్రగిరి'




**ముంబయి, సెప్టెంబరు 1:** భారత నావికాదళంలోకి మరో అధునాతనయుద్ధనౌక వచ్చింది. ప్రాజెక్టు 17ఎ లోభాగంగానిర్మించిన మహేంద్రగిరియుద్ధనౌఐకను ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్ సతీమణి సుధేశ్ ధన్‌ఖడ్‌చేతులమీదుగా శుక్రవారం ముంబయి తీరంలో జలప్రవేశంచేయించారు. 75శాతం స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో ఇక్కడి మజగావ్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ ఈ యుద్ధనౌకను నిర్మించింది. తూర్పు కనుమల్లో భాగమైన ఒడిశాలోని మహేంద్రగిరి పర్వతం పేరును ఈ యుద్ధనౌకకు పెట్టారు. నౌకాదళంలో స్వావలంబన దిశగా మన దేశం సాధించినపురోగతికి మహేంద్రగిరి ఒక నిదర్శనమని ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ అన్నారు. నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్ హరికుమార్, మహారాష్ట్ర గవర్నర్ రమేష్‌బౌస్, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే తదితరులు పాల్గొన్నారు. శత్రుదేశ రాడార్లకు చిక్కనిసామర్థ్యం కలిగిన ఏడు యుద్ధనౌకలనను తయారుచేసేందుకు నౌకాదళం ప్రాజెక్టు 17ఎ ప్రారంభించింది. ఈ ప్రాజెక్టుకింద నిర్మించిన నీలగిరి క్లాస్ యుద్ధనౌకల్లో మహేంద్రగిరి ఏడో, చివరి యుద్ధనౌక. తొలి ఆరునౌకలు 2019 నుంచి 2023 మధ్యకాలంలో జలప్రవేశంచేసాయని అధికారులు తెలిపారు.

# ఖమ్మంలో కాంగ్రెస్ జోరు

**సీనియర్ల రాకతో పూర్వ వైభవం**
**నిన్న పొంగులేటి.. నేడు తుమ్మల**
**నేడో రేపో హస్తం గూటికి జలగం వెంకట్రావ్**
**కారు పార్టీకి కష్టాలు తెచ్చిపెట్టిన అభ్యర్థుల ఎంపిక**
**ఖమ్మం నియోజకవర్గంలో మాత్రమే బీఆర్ఎస్‌కు విజయావకాశాలు**
**కమ్యూనిస్టులకు భద్రాచలం, వైరా, పెద్దపల్లి, మునుగోడు స్థానాలు?**







**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** ఆది నుండి కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆ పార్టీ మరింత జోరు పెంచింది. బలమైన నాయకులు లేకపోయినా గత ఎన్నికల్లో ఆరు స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో మరింత బలం పుంజుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గత శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరుపున ఖమ్మం నుండి పోటీ చేసిన పువ్వాడ అజయ్‌కుమార్ మాత్రమే విజయం సాధించగా రెండు స్థానాల్లో టిడిపి, ఆరు స్థానాల్లో కాంగ్రెస్, వైరాలో స్వతంత్య్ర అభ్యర్థి విజయం సాధించారు. అయితే కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన ఆరుగురు శాసనసభ్యుల్లో కొత్తగూడెం, పినపాక,ఇల్లందు, పాలేరు శాసనసభ్యులు బిఆర్ఎస్‌లో చేరగా టిడిపి నుండి గెలిచిన సత్తుపల్లి, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు కూడా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో బీఆర్ఎస్ అన్ని నియోజకవర్గాల్లో బలంగా ఉందని భావిస్తున్న తరుణంలో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరగడం జిల్లా రాజకీయాలను శాసించగల మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు కాంగ్రెస్ బాట పట్టడంతో రాజకీయ వాతావరణమే మారిపోయింది. బీఆర్ఎస్ సిట్టింగ్ శాసనసభ్యుల్లో ముగ్గురుపై తీవ్ర ఆరోపణలు ఉండటం, తిరిగి వారికే టిక్కెట్లు కేటాయించం అసమ్మతికి ప్రధాన కారణంగా మారింది. కాంగ్రెస్‌లీఓ తుమ్మల నాగేశ్వరరావు చేరిక ఇప్పటికే ఖరారు కాగా నేడో రేపో జలగం వెంకట్రావ్ కూడా ఆ పార్టీలో చేరడానికి గాను ఇప్పటికే చర్చలు కూడా ముగిశాయి. జిల్లాలో బలమైన రాజకీయ నేపథ్యం కలిగిన తుమ్మల, జలగం చేరిక ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 స్థానాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు మెండుగా ఉండటంతో కారు పార్టీలో కలకలం ఆరంభమైంది. జిల్లా కేంద్రమైన ఖమ్మంతో పాటు సత్తుపల్లి, పినపాక నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు విజయవకాశాలు ఉన్నట్లు ఇటీవల బీఆర్ఎస్ నిర్వహించిన సర్వేలో తెలినట్లు తెలుస్తుండగా తుమ్మల, జలగం చేరికతో ఖమ్మం మినహా మిగిలిన స్థానాలపై బీఆర్ఎస్ ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఖమ్మంలో మాత్రం సామాజిక సమీకరణాలు, గత పదేళ్ళలో జరిగిన అభివృద్ధి, పటిష్టమైన క్యాడర్ వెరసి పువ్వాడ అజయ్‌ను గట్టెకించే అవకాశాలు ఎక్కువ శాతం కనిపిస్తున్నాయి.

అదలా ఉండగా కాంగ్రెస్ పార్టీలో తన పార్టీని విలీనం చేయడానికి వైఎస్ షర్మిల నిర్ణయించుకున్న నేపథ్యంలో ఆమెను ఖమ్మం పార్లమెంట్ స్థానం నుండి పోటీకి దింపే దిశగా కాంగ్రెస్ పార్టీ అడుగులు పడుతున్నాయి. ఆది నుండి ఆమె పాలేరుపై ఆశలు పెట్టుకోగా తుమ్మల నాగేశ్వరరావుకు ఈ సీటు విషయమై ఏఐసిసి పెద్దలు హామీ ఇచ్చిన నేపథ్యంలో సికింద్రాబాద్ నుండి అసెంబ్లీ గాని, ఖమ్మం పార్లమెంట్ స్థానం గానీ పోటీ చేయాలని అధిష్టానం ఆమె ఎదుట రెండు ఆప్షన్లు పెట్టినట్లు తెలుస్తోంది.

**కామ్రేడ్స్‌కు నాలుగు సీట్లు :** బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన వరకు ఆ పార్టీతో పొత్తులకు గాను ఆశపడ్డ ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు సీఎం కేసీఆర్ శూన్య హస్తం చూపారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో కామ్రేళ్ళు కాంగ్రెస్‌తో కలిసి నడవాల్సిన పరిస్థితి అనివార్యంగా మారింది. ఇప్పఇకే కాంగ్రెస్ పెద్దలు సిపిఐతో చర్చలు జరపగా, నేడో రోపో సిపిఎంతోనూ చర్చించనున్నారు. అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరగడంతో పాటు సీనియర్ నేతలు సైతా ఆ పార్టీకి జై కొడుతుండటంతో కమ్యూనిస్టులకు సీట్ల సర్దుబాటు అనేది కాంగ్రెస్ పార్టీకి కష్టంగానే మారింది. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో జనరల్ స్థానాలైన ఖమ్మం, పాలేరు, కొత్తగూడెం స్థానాల నుండి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జలగం వెంట్రావులు కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీలో ఉండే అవకాశాలుండటంతో ఈ స్థానాలకు ఆ పార్టీ వదులుకునే అవకాశాలు ఏ మాత్రం కనిపించడం లేదు.

ఒకవేళ కమ్యూ నిస్టులు గట్టిగా పట్టుబడితే సిపిఎంకు భద్రాచలం, సిపిఐకి వైరా స్థానాలతో పాటు ఇతర జిల్లాల్లో మరో రెండు స్థానాలు కేటాయించే అవకాశాలు మాత్రం లేకపోలేదు. ఇప్పటికే భద్రాచలం, వైరా, మునుగోడు,పెద్దపల్లి నియోజకవర్గాల సీట్లు కేటాయించే విషయమై ప్రాథమిక చర్చలు కూడా జరిగినట్లు సమాచారం.

# దేశంలో కరోనా తాజా కేసులు-49

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 49 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,97,216కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,63,788మంది కోలుకోగా 1498మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,930కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 81,70,737కి చేరగా,80,21,989 మంది వరకు కోలుకున్నారు.1,48,557 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,216కి చేరింది.అందులో 68,34,256మంది కోలుకున్నారు.71,949మంది మరణించారు.

# విశాఖలో ప్రపంచశ్రేణి వర్సిటీ

**జగదాంబ,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని విశాఖలో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రపంచశ్రేణి యూనివర్శిటీ ఏర్పాటు కానుంది.అత్యుత్తమ విద్యాప్రమాణాలతో రూపుదిద్దుకోనున్న ఈ విద్యాసంస్థ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రైవేటు యూనివర్శిటీ కాబోతుంది. ఉన్నత చదువులకోసం ఇతర దేశాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా అంతర్జాతీయస్థాయి యూనివర్శిటి ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు సంకల్ప బలంతో కార్యాచరణకు సిద్దమౌతున్నారు. ఉన్నత విద్యలో వివిధ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చి చూస్తే మనర్యాంకులు అంత ఆశాజనకంగా లేవు.దీంతో ఉన్నత విద్యకోసం మన విద్యార్థులు అమెరికా, ఇంగ్లాండ్ వంటి ఇతర దేశాల బాట పడుతున్నారు. ఉన్నత విద్యకోసం ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రపంచంలోనే టాప్ 50లో ఉన్న అత్యుత్తమ యూనివర్శిటీలతో ఒప్పందం కుదుర్చుకుని ప్రపంచపు అత్యుత్తమ విద్య విశాఖలో అందుబాటులోకి తేనున్నారు. అంతరా ్జతీయ స్థాయి నైపుణ్యం గల మానవ వనరుల తయారీకి విశాఖ కేరాఫ్ అడ్రస్ కానుంది. సుమారు 200 ఎకరాల్లో రూపుదిద్దకుంటున్న అంతర్జాతీయ యూనివర్శిటీలో క్రీడల అభివృద్ధికోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఆర్థిక రాజధానిగా గురి ్తంపు పొందిన విశాక ఈ అతిపెద్ద యూనివర్శిటి రాకతో రాష్ట్రానికి విద్యారాజధాని కూడా కానుంది. ప్రపంచస్థాయి విద్య అభ్యసించాలన్న మనవిద్యార్థుల కల అతిత్వరలో నెరవేరబోతుంది. ఇతరదేశాలకువెళ్ళాల్సిన పని తప్పడంతో విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారంగణనీయంగా తగ్గనుంది. మరోవైపుఅతి పెద్ద అంతర్జాతీయ యూనివర్శిటీరాకతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందనుంది. యువతకు వేల సంఖ్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ప్రపంచస్థాయి యూనివర్శిటీ విశాఖకు రావడంతో ఇక్కడి విద్యార్థులకు విద్యాపరంగా ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని, అంతర్జాతీయంగా పోటీ పడగల సత్తా, నైపున్యాలు మెరుగుపడతాయని విద్యావేత్తల అభిప్రాయపడుతున్నారు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మేధావి వర్గం భావిసు ్తంది. మరో వైపు అభివృద్ధిని అడ్డుకోవడంతో ఎల్లప్పుడూ ముందుండే విపక్షాలు విద్యాసంస్థలపైనా రాజకీయాలు చేస్తున్నాయని మేధావి వర్గానికి చెందిన పలువురు మండిపడుతున్నారు. రాష్ట్రం ఏ రంగంలోనైనా అభివృద్ధిచెందడానికి కావాల్సింది నైపుణ్యంతో కూడిన వనరులు. విద్యారంగం అభివృద్ధి చెందితే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్టే. అయితే రాష్ట్ర తిరోగమనమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్న విపక్షాలు యూనివర్శిటి విషయంలో అనవసరమైన రాద్ధాంతం సృష్టిస్తున్నాయి. అసత్యప్రచా రాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నాయి.అనుకూల పత్రి కలు,ఛానళ్ల సహకారంతో అభివృద్ధికి ఆటంకం కల్గిస్తున్నాయి.

## కుమారులతో మాట్లాడేందుకు ఇమ్రాన్‌కు అనుమతి

**ఇస్లామాబాద్, సెప్టెంబరు 1:** పాకిస్థాన్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ పార్టీ (పిటిఐ) అధినేత ఇమ్రాన్‌ఖాన్‌కు తోషఖానా కేసులో పడిన జైలు శిక్షను నిలిపివేస్తూ ఇస్లామాబాద్ హైకోర్టు తీర్పు వెలువరించిన వెంటనే మరో కేసు ఆయన మెడకు చుట్టుకుంది. అయితే ఈ నేపథ్యంలో ఇమ్రాన్ తన కుమారులతో మాట్లాడేందుకు అనుమతి కోరుతూ, బుధవారం పిటిషన్ దాఖలు చేయగా, గురువారం ప్రత్యేక కోర్టు అనుమతి మంజూరు చేసింది. జైలు నియమాలకు అనుగుణంగా షరతులతో కూడిన నిబంధనలను జారీచేస్తూ, నిందితులు కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడేందుకు ఏర్పాట్లు చేయాలని అటక్ జైలు అధికారుల్ని కోట్లు ఆదేశించింది. తోషాఖానా అవినీతి కేసులో ట్రయల్ కోర్టు విధించిన మూడేళ్ల జైలు శిక్షను ఇస్లామాబాద్ హైకోర్టు మంగళవారం నిలిపివేసిన విషయం విదితమే. దీంతో ఆయన జైలు నుంచి విడుదలవుతారని భావిస్తున్న తరుణంలో బుధవారం మరో కేసులో ఆయన జ్యుడిషియల్ రిమాండును సెప్టెంబరు 13 వరకు పొడిగించారు. అధికారిక రహస్యాలను బహిర్గతం చేసినట్లు ఇమ్రాన్‌పై నమోదైన కేసులో ప్రత్యేక న్యాయమూర్తి జైల్లోనే విచారణ జరిపిన అనంతరం ఈ ఆదేశాలు జారీచేశారు. ప్రస్తుతం ఇమ్రాన్‌ఖాన్ పంజాబ్ ప్రావిన్సులోని అటక్ జైల్లో ఉన్నారు.



ఆరోగ్య మనో,
ఉత్సాహం నింపడానికనో.. పిల్లల్ని స్కూలు నుంచి వచ్చాక కొద్దిసేపు ఆడుకోనిస్తాం. బయటేమో వర్షాలు. తడిస్తే జలుబు, జ్వరాలంటూ ఇబ్బంది పడతా రని మన భయం. వాళ్లకేమో నీళ్లలో ఆడటమంటే సరదా.

# పిల్లలతో ఇలా ఆడేయండి..

**అలాగని ఇంట్లోకూర్చొని ఆడుకోమంటే బోర్ అనేస్తుంటారు. అలాంటప్పుడు ఈ మార్గాల్ని అనుసరించేయండి.**

- ఎంత నచ్చి కొనుక్కున్నా ఒకే బొమ్మలతో రోజూ కూర్చొని ఆడమంటే వాళ్లకి మాత్రం ఏం ఉత్సాహముంటుంది? కాబట్టి, ఎక్కువసేపు కూర్చోబెట్టే ఆటలపై దృష్టిపెట్టండి. ఒక డబ్బాలో కొన్ని పదాలను రాసి చిన్న చీటిలుగా చేయండి. డ్యాన్స్, ఎక్సర్‌సైజ్, ఆలోచనకు పదునుపెట్టే ఏదైనా పని చేయడం, పొడుపు కథలు.. ఇలా భిన్న అంశాలకు ప్రాధాన్యమివ్వండి. వ్యాయామం, బుర్రకు పదును, చదవడం.. ఇలా బోలెడు విషయాలకు చోటిచ్చినట్లవుతుంది. అయితే మీరూ భాగస్వాములవ్వడం తప్పనిసరి.
- జిగ్‌సా పజిల్స్.. ఒక ఫొటో లేదా పెయింట్ చిన్న చిన్న ముక్కలుగా విడిపోయి ఉంటుంది. వాటన్నిటినీ ఒకచోట చేరిస్తే కానీ దాని అందం తెలీదు. సమయం తీసుకోవడమే కాదు. బోలెడు విషయాల్నీ నేర్పిస్తుంది. పూర్తిచేయడానికి ఏకాగ్రత, ఓపిక నిశిత పరిశీలన వంటి ఎన్నో లక్షణాలు కావాలి. అవన్నీ అలవడతాయి. మీరూ ఓ చేయి వేస్తే.. ఇంకాస్త ఉత్సాహంగా పూర్తిచేస్తారు.
- బొమ్మలతో కూడిన పజిల్స్ దొరుకుతున్నాయి. బొమ్మకు తగ్గ స్పెల్లింగ్ చేర్చడం, రంగులు వేయడంలాంటి భిన్న రకాలను ఎంచుకుంటే సరి. ఇద్దరు ముగ్గురుండి కలిసి పూర్తిచేస్తే బోలెడు కాలక్షేపం పైగా ఆలోచనతోపాటు భావప్రకటన నైపుణ్యాలూ మెరుగుపడతాయి.
- రంగు రంగుల క్లేని తెచ్చి నచ్చిన వాటిని రూపొందించమనండి. లేదూ మీరే పిండిలో రంగులు కలిపిచ్చినా సరే. ఆ చిన్న మెదళ్లలో ఎంత సృజనాత్మకత ఉందో తెలుస్తుంది. వాళ్లకు తెలియలేదా.. మీరే ఫలానా నువ్వు, పండు, జంతువును చేయమని చెప్పండి. ఉత్సాహంగా చేస్తేస్తారు. మీరూ వాళ్లతో పోటీపడి చేస్తే ఇంకా మంచిది. అయితే రసాయన రహితమైన వాటిని ఎంచుకోవడం మాత్రం మర్చిపోవద్దు. ❑

# కొత్త కలలకు రూపాన్నిచ్చింది..

**ఆమె కలగన్న లక్ష్యం. ఒకటైతే. విద్యార్హత మరొకటి. ఆపై ఆసక్తిని పెంచుకున్న రంగం ఇంకొకటి. అందరూ భావించేటట్లు ఈ గమనం తనని కుంగుబాటుకి గురిచేయలేదు. కొత్త కలలకు రూపాన్నిచ్చింది. అంతిమంగా అవకాశాలెన్నో సృష్టించుకునే శక్తినిచ్చింది. ఇదంతా వర్మీకంపోస్ట్ తయారీతో కోట్ల రూపాయల టర్నోవర్ అందుకుంటోన్న 32 ఏళ్ల సనాఖాన్ గురించే...**

చేసే పని మనసుకు నచ్చితే, దాన్ని చేరుకోవడానికీ, స్ఫూర్తి పొందడానికీ 'సూది మొన' కూడా సాయం చేస్తుందనేది నా నమ్మకం అదే నన్ను నడిపించింది అని అంటారు సనా. ఆమెది ఉత్తర్ ప్రదేశ్‌లోని మేరఠ్. తండ్రి టైలర్ అమ్మానాన్నలతోపాటు అన్నయ్య జునైద్‌ఖాన్ తనని బాగా చదివించాలని భావించేవారు. దాంతో ఊహ తెలియని వయసు నుంచే సనా డాక్టరు చదువు చదవాలని కలలు కనేవారు. అయితే అనుకున్నట్లు సీటు రాకపోవడంతో బిటెక్‌లో చేరాల్సి వచ్చింది. ఘజియాబాద్‌లోని ఎమ్మెఎస్ ఇంజినీరింగ్ కాలేజీలో చేరాక మొదటిసారి వర్మీకంపోస్ట్ తయారీని గమనించారు. అక్కడ శిక్షణ పొందే అవకాశం ఉందని తెలియడంతో సరదాగా చేరారు. ఇక్కడ చెప్పిన పాఠాల్లో సేంద్రియ వ్యవసాయ విధానాలు ఆకట్టుకోవడంతో ఇందులోనే కెరియర్‌ని వెతుక్కోవాలనుకున్నా. ఈ శిక్షణతోపాటు ఇంజినీరింగ్ పూర్తిచేశా. ఈ రంగాన్ని ఎంచుకున్న విషయాన్ని ఇంట్లో చెబితే అందరూ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇంజినీరింగ్ చదివి, ఇదేం పనని తిట్టిపోశారు. మల్టీ నేషనల్ కంపెనీలో పని చేయాల్సిన దానివి. మట్టిలో దిగుతావా అన్నారు. ఏడాదిలో చేసి చూపిస్తా. లాభదాయకంగా లేకపోతే ఉద్యోగానికి వెళతానని వారికి మాటిచ్చా. ఎలాగో చివరకు ఒప్పించాన'ని గుర్తు చేసుకుంటారు సనా.

**విఫలమైనా...** ఏ పనైనా ఆలోచన వరకూ చాలా సులువుగా అనిపిస్తుంది. ఆచరణలోనే ఇబ్బందులు తెలుస్తాయి. వర్మీకంపోస్ట్ తయారీకి అవసరమైన పేడ సేకరణ పెద్ద సమస్య. డెయిరీలకు వెళ్లి వారికి మా ఆలోచన చెప్పి.. దాన్ని తీసుకొచ్చేవాళ్లం. అలా వానపాముల పెంపకం మొదలు పెట్టాం. నా స్టార్టప్‌కి ప్రారంభం పెట్టుబడి అన్నయ్యే ఇచ్చాడు. దాంతోనే 'ఎస్‌జే ఆర్గానిక్స్' ప్రారంభించాం' అంటూ తన ప్రయాణాన్ని వివరించారు సనా. మొదటి ప్రయత్నంలో కంపోస్ట్ తయారీ సరిగా రాకపోవడంతో దానిపై మరింత పరిశోధన చేశారామె. అప్పుడామెకు ఘజియాబాద్ నుంచి మేరఠ్‌లోని ప్రభుత్వ కాలేజీలని వర్మీకంపోస్ట్ కేంద్రానికి గృహ, పశుశాలల వ్యర్థాలను తరలించే ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ల గురించి తెలిసి వారిని సంప్రదించారీమె. వారి నుంచి కొన్ని వ్యర్థాలను తెప్పించి ఎరువులా తయారుచేసి ఆ మిశ్రమానికి ఆవు మూత్రం కలిపి కంపోస్ట్ తయారు చేసేవారు. 'ఇలా చేసిందాన్ని సహజ ఎరువుగా, పురుగుల మందుగా పనిచేస్తుందని తెలిశాక ల్యాబ్ టెస్టింగ్‌కి పంపించి ఒకే అనుకున్నాకే రైతులకు అందించడం మొదలు పెట్టాం. ఈ ప్రయోగం ఫలించడంతో మార్కెట్‌కీ, నర్సరీలు, ఎరువుల దుకాణాలకూ అందజేసేవాళ్లం. ఈ విక్రయాలు క్రమంగా పెరిగాయి అని చెబుతారామె.




**అవగాహన కల్పిస్తూ....** రసాయనికి ఎరువుల వినియోగానికి అలవాటు పడిన రైతుల వర్మీ కంపోస్టు వాడేలా చేయడం పెద్ద సవాల్. అందుకే ఊరూరా తిరిగి అవగాహన కల్పించేదాన్ని. భూసారం పెరిగితే సహజంగానే దిగుబడి మెరుగ్గా ఉంటుందని ఒప్పించేదాన్ని. క్రమంగా వారిలో మార్పు వచ్చింది. ఇప్పుడు నెలకు 150 టన్నుల కంపోస్ట్‌కు ఆర్డర్లు వస్తున్నాయి. సంస్థను ప్రారంభించిన తక్కువ కాలంలోనే రూ.కోటి టర్నోవర్ సాధించాం. ఖతార్, లండన్, ఆస్ట్రేలియా వంటి దేశాల నుంచీ ఆర్డర్లు వస్తున్నాయి. టెడెక్స్ వంటి వేదికలపై ప్రసంగించే అవకాశంతో పాటు.. 2018లో మన్‌కీబాత్‌లో ప్రధాని మోదీ నుంచి అందుకున్న ప్రశంస నాలో రెట్టింపు ఉత్సాహాన్నిచ్చింది. ఇప్పుడు రైతులే స్వయంగా ఈ ఎరువుని తయారు చేసుకునేలా శిక్షణ ఇస్తున్నా. వంద మందికి ఉపాధీ కల్పిస్తున్నా. మా సహకారంతో మేరఠ్‌లోని 104 పాఠశాలలు వర్మీ కంపోస్ట్ కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నాయి. మార్పుకి ముందుడుగు మొదలైంది. అనడానికి ఇదే నిదర్శనం అంటారు సనా. ❑

# స్టైల్ రఫుల్ చీరెలు

ఈ తరం అమ్మాయిలు చీరకట్టు కూడా స్టైల్ స్టేట్‌మెంట్‌లా ఉండాలని భావిస్తున్నారు. అందుకే ఆధునిక రూపాల్లో రెడీ టూ వేర్ రకాలెన్నో వచ్చేశాయి. అలాంటిదే ఈ రఫుల్ శారీ. చీర అంచుల్లో కుచ్చిళ్ల అలల్లా తేలియాడే ఈ డిజైనర్ వేర్ శారీ కట్టుకోవడానికి సౌకర్యంగా ఉండటమే కాదు. సోయగాన్నీ తెచ్చిపెడుతుంది. మరింకెందుకాలస్యం మీరూ ఓ సారి ప్రయత్నించండి.













ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో చర్మ వ్యాధులు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**కెరటోసిస్ పైలారిస్ (చికెన్ స్కిన్):** చిన్న మొటిమల వంటి గుల్లలు, రాష్ లాగా వీపు, చేతుల వెనుక భాగం గరుకుగా, సంపులుగా, దట్టంగా విటమిన్ల, పోషకాహారలోపం వల్ల వస్తుంటాయి. ఇవి ఎటువంటి హాని చేయవు. యుక్తవయస్సు రాగానే తగ్గిపోతాయి.

**పిటిరియాసిస్ రోసియోసా :** ఎర్రటి పొట్టుతో కూడిన రాష్ పాచెస్‌గా దురదతో వచ్చి 2-12 వారాలకి లేదా 5 నెలలకి దానంతట అదే తగ్గిపోతాయి. కొందరిలో 10-35 సంవత్సరాల మధ్య కూడా వస్తుంటాయి.

**ఎగ్జిమా :** చర్మం పొడిఆరి ఎర్రగా కంది ఇరిటేషన్‌గా ఉంటుంది. ఇది ఎలర్జీ వల్ల వస్తుంది. ఇది పసిపిల్లల ముఖంపై వస్తుంది. ఇది ఎక్కువ రోజులుండి చర్మం జిడ్డుగా మారి చీము పట్టి పసుపులేదా తెల్లని పొట్టులాగా 5-10 సంవత్సరాల పిల్లల్లో కన్పిస్తుంది. ఇది పిల్లల మోకాళ్ళు, మోచేయి వెనుక, మెడ, చెవి, కళ్ళుపై భాగంలో వస్తుంది. దీన్నే ఎటొపిక్ ఎగ్జిమా అంటారు. ఇది వంశంలో ఎవ్వరికైనా ఉన్నా, అస్మా క్షయ, చర్మయ వ్యాధుల్ని అణిచివేయడం వల్ల వస్తుంది.

**ఎరిథిమా మల్టీఫార్మా :** ఎలర్జిక్ రియాక్షన్ వల్ల కాళ్ళు చేతులు ముఖంపై ఎర్రటిరాష్ డార్క్ కలర్‌లతో పసిపిల్లల్లో కన్పిస్తుంది.

**సన్‌బర్న్స్ :** ఎండాకాలంలో యువి కిరణాలరేడియేషన్ వల్ల పిగ్మెంటేషన్, ఎర్రటి రాష్, చర్మం కందిపోయి వస్తుంది.

**హీట్ రాష్ :** దీన్నే మిలిరియా రూబ్రా అంటారు. దురదతో కూడిన చిన్న ఎర్రటి గుల్లలలాంటి రాష్ ముఖం, మెడ, వీపు ఛాతీ, తొడలపై వస్తుంది. చెమట గ్రంథులు మూసుకొని పోవడం వల్ల వస్తుంది.

**వైరల్ ఇన్ఫెక్షన్స్ వల్ల వచ్చే చర్మ వ్యాధులు.**

**ఫిఫ్త్ డిసీజ్ :** దీన్నే స్లాప్డ్ చీక్ డిసీజ్ అంటారు. ఇది పార్వో వైరస్ బి19 వల్ల 6-10 సంవత్సరాల పిల్లల్లో బుగ్గలపై ఎర్రటి రాష్ వస్తుంది. కొన్ని సార్లు జ్వరం కూడా వస్తుంది. రాష్ తగిన తర్వాత కొందరిలో పింక్ కలర్ పాచెస్ కాళ్ళు, చేతులపై వస్తాయి. ఇవి 1-3 వారాలకి తగ్గిపోతాయి. ఇది ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపించే అంటువ్యాధి.

**రోజియోలా :** హ్యూమన్ హెర్పిస్ వైరస్ 6 వల్ల సడన్‌గా జ్వరం వస్తుంది. తగ్గిన తర్వాత ఛీతీ, పొట్టపై చిన్న చిన్న పింక్ కలర్ రాష్ వస్తుంది.

**కోల్డ్ సోర్స్ :** నోరు పెదవులు, పెదవుల చుట్టూ ఎర్రటి నొప్పితో కూడిన నీటి పొక్కులు మంటగా ఉంటాయి. దీంతో పాటు జ్వరం, వళ్లునొప్పులు, లింఫ్‌నోడ్స్ వాపు వంటి లక్షణాలుంటాయి.

**చికెన్‌పాక్స్ :** వెరిసెల్లా జోస్టర్ వల్ల ముఖం, ఛాతీవెనుక వీపు మీద దురదతో రాష్ వచ్చి శరీరమంతటా వ్యాపిస్తుంది. రాష్ తగిన తారవ్త దురదతో కూడిన నీటి పొక్కులు వచ్చి 1-2 వారాలకి తగ్గుతాయి. ఇది 5-10 సంవత్సరాల పిల్లల్లో కన్పించే అంటువ్యాధి.

**మీజిల్స్ :** మార్బిలి వైరస్ వల్ల ముఖంపై మొదట రాష్ వచ్చి చెవి వెనుక నోటి చుట్టు, శరీర మంతట ఎర్రటి పొక్కులు వస్తాయి. నోటి లోపలిపొక్కుల్ని కాప్లిక్ స్పాట్స్ అంటారు. రాష్‌తోపాటు జ్వరం, జలుబు, దగ్గు, వళ్లు నొప్పులుంటాయి.

**జర్మన్ మీజిల్స్:** మాబెల్లా వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి ఎర్రటి లేదా పింక్ కలర్ రాష్ ముఖం, మెడ నుండి శరీరమంతట వ్యాపించి మూడు రోజులుంటాయి. రాష్ రావడానికి ముందు జ్వరం, దగ్గు, ముక్కు కారడం ఉంటుంది.

**మొలస్కమ్ కాంటజియోసమ్ :** ఇది పాక్స్ వైరస్ వల్ల వస్తుంది. చర్మంపై ఎర్రటి పింక్ కలర్ రాష్ ముఖం, ఛాతీ కడుపు కాళ్లు చేతులపై వస్తుంది. ఇది అంటువ్యాధి 1మి.మి నుండి 10 మి.మి సైజ్‌లో గుంపులుగా ఉండి 6-8 వారాలుంటాయి. కొందరిలో 1 1/2 -2 సంవత్సరాలకి తగ్గిపోతాయి. 1-5 సంవత్సరాల పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది.



**హ్యాండ్‌ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ :** ఇది ఎంటరోవైరస్‌వల్ల 5-10 సంవత్సరాల పిల్లల్లో వస్తుంది. ఎర్రటి రాష్ అరికాళ్ళు, అరిచేతుల్లో వచ్చి నోటి అల్సర్స్, నీటి పొక్కులుగా మారి బాధిస్తాయి ఇది 1-2 వారాలుండే అంటువ్యాధి. ❑

**చెలి చిట్కా**
ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి.

# నిత్యాగ్నిహోత్రం



**హోమం, యజ్ఞాలు** ఒకప్పుడు దేవతలు చేసేవారు. ఆ తరువాత రాజ్యం సుభిక్షంగా ఉండటంకోసం రాజులు ప్రజల యొక్క మేలుకోరి, రాజ్యం ఎప్పటికి పచ్చగా పాడి పంటలతో కళకళలాడుతూ ఉండాలని కరువుకాట కలు రాకూడదని చేసేవారు. రానురాను యజ్ఞ యాగాదులు, హోమాలు నిర్వహించడం చాలా తక్కువైపోయింది. ఎక్కువగా దేవాలయాల్లో పండుగలు, పుణ్యదినాల్లోనే చేయడం చూస్తు న్నాము. హోమాలు, యజ్ఞ యాగాదులంటే పెద్ద ఎత్తున వ్యయంతో కూడుకున్నవి. సాధారణ మానవుడు వీటిని చేయడం కొంచెం కష్టమే అయినప్పటికీ వారికున్నటువంటి కిడు తొలగి పోయి ఆయురారోగ్యాలతో , కీర్తి సంపదలతో విలసిల్లాలని కొంత మంది హోమాలు చేస్తున్నారు. ఇలా హోమాలు నిర్వహించినపుడు బ్రాహ్మణులతోపాటు నల్గురికీ, చుట్టాలు, బంధువులు, ఆత్మీయులు, అనార్థులకు భోజనం కడుపు నిండా పెట్టడం ఆచారం, అన్న దానం చేయడమనేది హోమాలు, యజ్ఞ యాగాదులు చేసినదానితో సగం పుణ్యకార్థం, అందుకే 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అంటాము. ప్రతీ మనిషి కూడా ఆకలితో ఎదురుచూడకుండా ఏ పూట కాపూట (రెండు పూటలు) అన్న తిటున్నట్లయితే (దొరికితే) జీవితంలో సగం ఇబ్బందులు తొలగి ఎంతో కొంత సాధించినట్లే అంతటి ప్రాముఖ్యత, ప్రాధాన్యత, పవిత్రత అన్న ప్రసాదానికి ఉంటుంది. హోమాలు, యజ్ఞ యాగాదులు జరిపించి అన్నదానాలు చేసినట్లయితే ఆ పరమాత్మునికి నైవేద్యం పెట్టి ఆయన ఆకలి తీర్చినట్లే. ఇక చెప్పుకుంటూ పోయినట్లయితే ప్రతి ఇళ్లు ఒక నిత్యాగ్నిహోత్రమే అవుతుంది. ఎందు కంటే ప్రతీ నిత్యం ప్రతి ఇంట్లో వంట చేయడానికి పొయ్యి వెలిగిస్తూనే ఉంటారు. అననదాని చేయడం చాలా గొప్పదే అయితే ఒక స్త్రీ ప్రతిరోజూ వంటచేసి భర్త, పిల్లకు, కుటుంబసభ్యులకు, బంధువులకు, పండుగలు, పర్వదినాల్లో వచ్చే అతిధులకు, అనార్థులకు, సాధువులకు భజనం వండి పెట్టే శక్తి స్త్రీకే ఉంటుంది. యజ్ఞ యాగాదులు, హోమాలు చేసినటువంటి పుణ్యం, వేద మంత్రోచ్చారణ చేసినంత ఫలితం వస్తుంది. వంట చేసేడప్పుడు శూచి, శుభ్రతలు పాటించాల్సి ఉంటుంది. మైల అంటకూడదు. ఇంకా కొన్ని కొన్ని కుటుంబాల్లో మడి కట్టుకుని మరీ మంటలు చేస్తుంటారు. మనిషి తినే ప్రతీది దైవ ప్రసాదమే అలాగే భావించాలి కూడా అలాంట పవిత్రమయిన వంటను స్త్రీలు బహిష్థ సమయాల్లో చేయరాదు. చేసినప్పటికి సాధువుల లాంటివారికి పెట్టకూడదు. వీలయితే మగవారు ఆ రోజుల్లో వంట చేస్తే మంచిది. ఆచారాలు, వ్యవహారాల పేరుతో అలాటును మార్చుకోలేని పరిస్థితి. అగ్ని అనేది పంచభూతాల్లో ఒకటి. అతి పవిత్రమయినదికూడా కాబట్టి అంతాటి మహత్తుగల అగ్నిని అపవిత్రం చేయడం ధర్మంకాదు. ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సాంప్రదాయాలను కొన్ని కట్టుబాట్లు బ్రతికించగలవు. భారతదేశంలో హిందూ మతానకి సంబంధించి స్త్రీకి గొప్ప ప్రాధాన్యత ఉంది. ఇలాంటి విషయాల్లో స్త్రీని కించపరచడం లేదా తక్కువ చేయటం కాదుగానీ, సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవడంలో భాగమేనని చెప్పుకోవడంలో అతిశయోక్తి ఎంత మాత్రమూ లేదు. కాబట్టి ప్రతీ ఇళ్ల, ఇంట్లోని పొయ్యి ఒక నిత్యాగ్నిహోత్రమే అదే విధంగా వంట చేసే ప్రతీ స్త్రీ ఒక వేదమంత్రాలు చదివే ఒక వేదాలు నేర్పిన మహిళగానే చెప్పుకోవచ్చు. అంతటి గొప్పతనం స్త్రీదే. ❑

ఆధ్యాత్మికం

# కిడ్నీలో స్టోన్స్ పోవాలంటే..

శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్, ఉప్పు, కాల్షియంను కిడ్నీలు వడబోసి బయటకు పంపిస్తాయి. కాల్షియం, మినరల్స్, యూరిక్‌ఆసిడ్ వంటి వాటి కలయిక వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడు తుంటాయి. కిడ్నీలో రాళ్లు చిన్నసైజులో ఉంటే అవి మూత్రం ద్వారా బయటపడిపోతాయి. అయితే పెద్ద సైజులో ఉండే రాళ్లు కిడ్నీలోనే ఉండి భరించలేని నొప్పిని కలగజేస్తాయి. అయితే జీవనశైలిలో మార్పులు చేసుకోడం ద్వారా కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా చూసుకోవచ్చు. 'కిడ్నీ స్టోన్స్' నుంచి తప్పించు కోవాలంటే....



**కిడ్నీ బీన్స్ :** వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే కిడ్నీలో రాళ్లు పొడి కావాల్సిందే కిడ్నీ బీన్స్‌ను నానబెట్టి తరువాత ఉడికించుకుని ఇంగువ కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ఉండే ఫైబర్ కిడ్నీ స్టోన్స్‌ను మూత్రం ద్వారా బయటకు విసర్జించేలా చేస్తుంది.

**ఆపిల్ సిడార్ వెనిగర్ :** ఇది కాల్షియం ఆక్సలేట్, ఇతర మినరల్స్ వల్ల ఏర్పడిన రాళ్లను ముక్కలు చేస్తుంది. భోజనానికి ముందు ఒక టేబుల్‌స్పూన్ ఆపిల్ సిడార్ వెనిగర్ తీసుకుంటే కిడ్నీలో ఏర్పడిన రాళ్లు ముక్కలు మారి మూత్రం ద్వారా బయటకు పోతాయి.

**తులసి ఆకులు :** ఎండిన తులసి ఆకులను నీళ్లలో వేసి మరిగించి, ఆ నీటిని తాగినా ఫలితం ఉంటుంది. రోజూ మూడుసార్లు ఈ నీరు తాగితే రాళ్లు ఇట్టే కరిగిపోతాయి.

**దానిమ్మరసం :** రోజూ దానిమ్మ, నిమ్మరసం తాగినా ఫలితం ఉంటుంది. ❑

# చీజ్ పరోటా



**కాలసినవి :** గోధుమ పిండి-120 గ్రాములు, ఉప్పు-తగినంత, నూనె-సరిపడా, చీజ్-అరకప్పు, తరిగిన ఉల్లిపాయలు-పావుకప్పు, పచ్చిమిర్చి-రెండు, మిరియాల పొడి-అర టీస్పూన్, గోధుమపిండి-కొద్దిగా (పొడిపిండి అద్దడం కోసం )

**తయారీ విధానం :** ఒక మిక్సింగ్ బౌల్‌లో గోధుమపిండి తీసుకుని అందులో కొద్దిగా నూనె, ఉప్పు వేసి, తగినన్ని నీళ్లు పోసుకుంటూ మెత్తటి మిశ్రమంలా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. ఒక ప్లేట్‌లో తురిమిన చీజ్, తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, మిరియాల పొడి వేసి కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. పిండిలో నుంచి కొద్ది కొద్దిగా మిశ్రమం తీసుకుని రెండు చపాతీల్లా ఒత్తుకోవాలి. ఒక చపాతీపై చీజ్ మిశ్రమం పెట్టాలి. తరువాత దానిపై మరో చపాతీపెట్టి చివర్లు వేళ్లతో ఒత్తాలి. పొడి పిండి అద్దుకుంటూ చపాతీ కర్రతో నెమ్మదిగా ఒత్తుకోవాలి. స్టవ్‌పై పెనం పెట్టి ఈ పరోటాను కాల్చుకోవాలి. కొద్దిగా నూనె వేసుకుంటూ రెండు వైపులా కాల్చుకోవాలి. సాయంత్రం స్నాక్స్ గా ఈ పరోటాలు సర్వ్ చేసుకోవచ్చు. ❑

# పాక్‌తో అమీతుమీకి భారత్ సై!



## నేడు క్యాండీ వేదికగా భారత్ పాక్ జట్ల మ్యాచ్

**క్యాండీ:** యావత్‌క్రికెట్‌ప్రపంచం ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌కు అంతా సిద్ధం అయింది. క్రికెట్ ప్రపంచంలో దాయాదుల పోరును మించిన మ్యాచ్ లేదంటే అతిశయోక్తిలేదు. కేవలం ఐసిసి, ఎసిసి టోర్నీల్లో మాత్రమే తలపడుతుండటంతో భారత్ పాక్ మ్యాచ్‌క్రేజ్ ఏమాత్రం తగ్గడంలేదు. శనివారం క్యాండీ వేదికగా అమీతుమీకి సిద్ధం అవుతున్నాయి. 2019 వన్డే ప్రపంచ కప్ తర్వాత భారత్ పాకిస్థాన్ మధ్య ఒక్క వన్డే మ్యాచ్‌కూడా జరగలేదు. దాంతోనే ఆసియాకప్ హై ఓల్టేజి పోరులో ఎవరు ఫేవరేట్ అనేది చెప్పడం కష్టంగా ఉంది. గతంలో భారత బ్యాటర్లు, పాకిస్థాన్ బౌలర్లమధ్యనే పోరు నడిచింది. ఈసారి కూడా అదే రిపీట్ అవుతున్నది. షాహిన్‌షా అఫ్రిది, నసీమ్‌షా, హ్యారిష్ రవూఫ్‌ల బౌలింగ్, రోహిత్ శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, సత్తాకు పరీక్షగా నిలుస్తుంది. టీమిండియాలో నాలుగునెంబర్‌లో ఆడే శ్రేయస్ అయ్యర్ కీలకం కానుండగా పాకిస్థాన్‌లో షాహిన్‌షా అఫ్రిది బౌలింగ్‌పైనే జట్టు విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. 2019 వన్డే ప్రపంచకప్ తర్వాత నెంబర్ 4లో బ్యాటింగ్ చేసిన అయ్యర్ 47.35 సగటుతో 805 పరుగులు చేసాడు.

అయితే గాయం కారణంగా ఆతడు గత కొన్ని నెలలుగా జట్టుకు దూరం అయ్యాడు. పూర్తి ఫిట్‌నెస్ సపాధించిన ఆతడు మునుపటిలా చెలరేగితే భారత్‌కు తిరుగేలేదు. రవీంద్రజడేజా తర్వాత సత్తా ఉన్న టెయిలెండర్లు భారత జట్టులో లేరు. బ్యాటింగ్ డెప్త్‌కోసం శార్దూల్‌ఠాకూర్‌ను తీసుకుంటే మహ్మద్‌షమీని పక్కనపెట్టాలి. అపుడు పేస్ బాధ్యతలు పూర్తిగా బుమ్రా, సిరాజ్‌లపైనే ఉంటాయి. ఓపెనర్‌గా మంచి రికార్డు ఉన్న ఇషాన్‌కిషన్ ఐదోస్థానంలో ఉంటాడు. ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్ బరిలోకి దిగుతారు. విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, ఇషాన్‌కిషన్‌లు మిడిలార్డరులోకి రానుంఒడగా హార్ధిక్ పాండ్యా, రవీంద్రజడేజా ఫినిషర్ల పాత్ర పోషించనున్నారు.

జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్, పేస్ బాధ్యతలు పంచుకోనుండగా కుల్దీప్ యాదవ్ స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా బరిలోకి దిగుతాడు. శార్దూల్‌ఠాకూర్, మహ్మద్ షమీల్లో ఒకరికి అవకాశం వస్తుంది. పాక్ జట్టులో ఎలాంటి మార్పులు లేవు. మహ్మద్‌నవాజ్ స్థానంలో షాహిమ్ అష్రఫ్‌ను తీసుకోవాలని భావించినా భారత్‌లో ఐదుగురు రైట్ హ్యాండ్ బ్యాటర్లు ఉన్నందున మార్పులుండకపోవచ్చు.

భారత్ జట్టులో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, ఇషాన్‌కిషన్, హార్ధిక్ పాండ్యా, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌సిరాజ్, బుమ్రాలు ఉంటారు.

ఇక పాకిస్థాన్ జట్టులో బాబర్ ఆజమ్, షాదాబ్ ఖాన్, ఫకార్‌జమాన్, ఇమామ్‌ఉల్‌హక్, మహ్మద్ నవాజ్, షాహిన్‌షా అఫ్రిది, నసీమ్‌షా, హ్యారీస్ రవూఫ్‌లుంటారు.



## ఆనంద్ రికార్డ్ బ్రేక్‌చేసిన చెస్ గుకేశ్

**చెన్నై:** యువ గ్రాండ్ మాస్టర్ డి.గుకేశ్ చదరంగంలో సంచలనం సృష్టించాడు. మూడు దశాబ్దాలుగా భారత్ చెస్‌ప్రపంచం ఏలుతున్న దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ రికార్డును బ్రేక్ చేసాడు. 1986 జులైనుంచి ఇండియా నంబర్‌వన్‌గా కొనసాగుతున్న ఆనంద్‌ను గుకేశ్ అధిగమించాడు. తాజాగా వెల్లడించిన ఫిడే ర్యాంకింగ్స్‌లో 17 ఏళ్ల ఈ చెన్నై గ్రాండ్‌మాస్టర్ ఎనిమిదోర్యాంకు సాధించాడు. తొలిసారి టాప్ 10లో చోటు దక్కించుకుని ఆనంద్‌కంటే ముందువరుసలో నిలిచాడు. ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ అయిన విశ్వనాథన్ ఆనంద్ ప్రస్తుతం తొమ్మిదో ర్యాంకులో ఉన్నాడు. తనమెంటార్ ఆనంద్‌పేరిట ఉన్న 37 ఏళ్ల రికార్డును బ్రేక్‌చేసి గుకేశ్ భారత్‌తరపున నంబర్‌వన్ ర్యాంకర్‌గా వచ్చాడు. ఆగస్టు ఒకటినుంచి రేటింగ్ మెరుగుపరుచుకుంటూ మూడుస్థానాలు పెరిగిన గుకేశ్ ప్రస్తుతం 2758 పాయింట్లు కలిగి ఉండగా ఆనంద్‌స్కోరు 2754. ఫిడే ప్రపంచకప్ 2023 రన్నరప్‌గా నిలిచిన ప్రజ్ఞానంద 2727 పాయింట్లతో 19వ ర్యాంకుసాధించి భారత్‌తరపున టాప్3లో నిలిచాడు. వీరితోపాటు విదిత్ సంతోష్ గుజరాతి 27వ ర్యాంకులోను, తెలంగాణనుంచి ఇరిగేసి అర్జున్ 29వ ర్యాంకులోను కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ గ్రాండ్ మాస్టర్ పి.హరికృష్ణ 31వ స్థానంలో ఉన్నాడు.



## అందంలోనూ దాయాదుల మధ్య పోటీయే!

**క్యాండీ:** క్రికెట్‌లోనే కాదు మ్యాచ్ యాంకరింగ్‌లోకూడా దాయాదుల మధ్య పోటీ ఉంది. క్రికెట్ వ్యాఖ్యాతలుగా ఇపుడు ఇద్దరు మహిళామణులు కీర్తిగడించారు. భారత్‌నుంచి మయంతి లంగర్, పాకిస్థాన్‌నుంచి రోహా నదీమ్‌లు వీరిద్దరూ కూడా క్రికెట్ వ్యాఖ్యాతలుగా ఆసక్తికరమైన వ్యాఖ్యానంతో ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. భారత్‌లో క్రికెట్ ఎంత ఫేమస్ అయిందో మయంతికూడా అంతే ఫేమస్ అయింది. ఐపిఎల్‌లోగ్రౌండ్‌లో సందడిచేసేస్తుంది. మయంతికోసమే క్రికెట్ చూసేవాళ్లుకూడా ఉన్నారు. ఇండియన్ క్రికెటర్ స్టువర్ట్ బిన్నీని మయంతి లంగర్‌ప్రేమ వివాహంచేసుకుంది. ఇక పాకిస్థాన్‌కు చెందిన మహిళా యాంకర్ నదీమ్ ఒక్కసారిగా లైఫ్‌లైన్‌లోకి వచ్చింది. ఆసియాకప్‌లో నేపాల్ పాక్‌జట్లమధ్య జరిగినమ్యాచ్ సమయంలో తళుక్కున మెరిసింది. యాంకర్ రోహా నదీమ్‌నుచూస్తే ఎవ్వరైనా చూపు మరల్చుకోరు.

## మ్యాచ్‌కు ఒక్కరోజు ముందు పాక్ టీమ్ వెల్లడి

**క్యాండీ:** ఆసియాకప్ 2023లోభాగంగా భారత్‌తో తలపడే తేుదిజట్టును పాకిస్థాన్ బోర్డు మ్యాచ్‌కు ఒక్కరోజు ముందు మాత్రమే ప్రకటించింది. అదికూడా సోషల్‌మీడియా వేదికగా ప్రకటించింది. తుదిజట్టులో ఎలాంటి మార్పులు చేయకుండా నేపాల్‌తో తొలిమ్యాచ్ ఆడిన టీమ్‌నే కొనసాగించింది. భారత్‌తో మ్యాచ్‌లోనూ పాక్ ఎలాంటి మార్పులులేకుండా బరిలోకి దిగుతుందని పాక్‌బోర్డు ట్వీట్‌చేసింది. భారత్‌తో శనివారం జరిగే మ్యాచ్‌లోకూడా తొలిమ్యాచ్‌తీరులోనే ఉండాలని నిర్ణయించింది. నేపాల్‌తోమ్యాచ్‌కు ముందురోజు మాత్రమే తన జట్టును ప్రకటించినపాక్ భారత్‌తోమ్యాచ్‌కు కూడా అదేవిధంగా టీమ్‌ను ప్రకటించింది. తమ జట్టుపై ఎంతో ధీమాగా ఉన్నందువల్లనే ఒక్కరోజు ముందుమాత్రమే జట్టును పాక్‌బోర్డుప్రకటించింది. 2019 వన్డేప్రపంచకప్ తర్వాత భారత్ పాకిస్థాన్‌మధ్య ఒక్క వన్డేమ్యాచ్‌కూడా జరగలేదు. గత ఆసియా కప్ టి20 ఫార్మాట్‌లోజరిగింది. టి20 ప్రపంచకప్‌ల్లో రెండుసార్లు దాయాదులు పోటీపడ్డారు. వన్డే మ్యాచ్‌లు ఆడకపోవడంతోనే శనివారం జరిగే మ్యాచ్‌లో ఎవరు ఫేవరేట్ అనేది చెప్పలేనిస్థితి ఉంది. గతంలో జరిగినట్లే ఈసారి కూడా పాక్ బౌలర్లు, భారత్ బ్యాటర్లమధ్యనే పోటీ ఉంటుందని అంచనా.



## మరోసారి సత్తాచూపించిన రింకూసింగ్




**ముంబయి:** ఐపిఎల్ 2023లో తనదైనశైలి బ్యాటింగ్‌తో పతాకశీర్షికలను తాకిన రింకూసింగ్ మరోసారి టాప్‌లో నిలిచాడు. యుపి టి20 లీగ్‌లో భాగంగా కాశీరు డ్రాస్, మీరట్ మావెరిక్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో రింకూ మరోసారి హ్యాట్రిక్ సిక్స్‌లు బాది గెలిపించాడు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శివసింగ్ వేసినసూపర్ ఓవర్‌లో తొలి బంతిని కనెక్ట్‌చేయలేకపోయిన రింకూ తర్వాత మూడు బంతులను సిక్స్‌లుగా మలిచాడు. మీరట్ తరపున ఆడుతున్న రింకూ సూపర్‌ఓవర్‌లో తన జట్టుకు 17పరుగులు అవసరం అయితే హ్యాట్రిక్ సిక్స్‌లు బాది గెలిపించాడు. అంతకుముందు రెండు జట్లు 20 ఓవర్లలో సరిగ్గా 181 రుగులేచేసాయి. దీనితో మ్యాచ్ టైగా ముగిసింది. కాశీరుడ్రాస్‌పై 15 బంతులు ఆడిన రింకూ 22 పరుగులేచేసాడు. మ్యాచ్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయినా సూపర్ ఓవర్‌లో మాత్రం ఫ్రాంచైజీ యాజమాన్యం ఆతడినే బ్యాటింగ్‌కు పంపించింది. రింకూసింగ్ ఇటీవలే టీమిండియా తరపున టి20ల్లో అరంగేట్రంచేసాడు. తొలి మ్యాచ్‌లో రింకూకు బ్యాటింగ్ అవకాశం రాలేదు. రెండోమ్యాచ్‌లో 21 బంతుల్లో 38 రన్స్‌చేసిన రింకూ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా వచ్చాడు. ఈ నెలాఖరులోజరిగే ఆసియా క్రీడల్లో కూడా రింకూ జట్టుసభ్యుడే.

# వేదాంతపై ఒసిసిఆర్‌పి ఫైర్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** అదానీ గ్రూప్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన 'ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్' (ఒసిసిఆర్‌పి) తాజాగా మరో భారత కంపెనీపైనా విరుచుకుపడింది. ఈ సారి మైనింగ్ దిగ్గజం వేదాంతను లక్ష్యంగా చేసుకొని ఆరోపణలు గుప్పించింది. కరోనా విజృంభిస్తున్న సమయాన్ని ఆసరాగా తీసుకొని వేదాంత రహస్యంగా నిబంధనలకు తూట్లు పొడిచేందుకు యత్నించినట్లు పేర్కొంది. మహమ్మారి మాటున పర్యావరణ నిబంధనలను సడలించేలా రహస్య లాబీయింగ్ నిర్వహించినట్లు ఆరోపించింది. వేదాంత ప్రతిపాదించిన మార్పులను భారత ప్రభుత్వం ఆమోదించినట్లు ఒసిసిఆర్‌పి ఎలాంటి ఆధారాలను బయటపెట్టకుండానే ఆరోపించింది. అక్రమ పద్ధతుల ద్వారా వాటిని అమలు కూడా చేసినట్లు తెలిపింది. కొత్త ఎలాంటి పర్యావరణ అనుమతులు లేకుండా మైనింగ్ కంపెనీలు తమ ఉత్పత్తిని 50 శాతం పెంచుకునేలా వేదాంత రహస్యంగా లాబీయింగ్ నడిపినట్లు పేర్కొంది. మరోవైపు వేదాంత చమురు వ్యాపారం కెయిర్న్ ఇండియా ప్రభుత్వ వేలంలో పొందిన చమురు బ్లాక్‌లలో అన్వేషణాత్మక డ్రిల్లింగ్ కోసం పబ్లిక్ హియరింగ్‌లను రద్దు చేయడానికి విజయవంతంగా లాబీయింగ్ చేసినట్లు ఒసిసిఆర్‌పి ఆరోపించింది. అప్పటి నుంచి స్థానికంగా వ్యతిరేకత ఉన్నప్పటికీ, రాజస్థాన్‌లో ఆరు వివాదాస్పద ఆయిల్ ప్రాజెక్టులు కెయిర్న్‌కు లభించినట్లు పేర్కొంది. ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు వేదాంత అధికారికంగా స్పందించలేదు. 2013 నుంచి 2018 వరకు అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల విలువను గణనీయంగా పెంచారని ఒసిసిఆర్‌పి గురువారం విడుదల చేసిన ఓ నివేదికలో ఆరోపించిన విషయం విదితమే. అందు కోసం మారిషస్‌కు చెందిన 'అజ్ఞాత' పెట్టుబడి సంస్థలను ఉపయోగించి అదానీ సంబంధీకులు రహస్యంగా రూ.లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు ఒసిసిఆర్‌పి తెలిపింది. అయితే వీటిని అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది.



## వాణిజ్య సిలిండర్ ధర తగ్గింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ప్రతి నెలా మొదటి తారీఖున దేశంలోని చమురు కంపెనీలు గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గిస్తాయనే విషయం విదితమే. ఈ క్రమంలో కమర్షియల్, డొమెస్టిక్ సిలిండర్ల వినియోగదారులకు పెద్ద ఊరట లభించింది. ఎన్నికల సీజన్ దగ్గర పడడంతో మోడీ ప్రభుత్వం హయాంలో రూ.800 మేర పెరిగిన డొమెస్టిక్ సిలిండర్ ధర రూ.200 తగ్గింపును పొందింది. ఇది గృహ వినియోగదారులకు స్వల్ప ఊరట అని చెప్పుకోవాలి. విపక్షాలు దీనిని ఎన్నికల తాయిలంగా వ్యవహరిస్తున్నప్పటికీ, ద్రవ్యోల్బణ సమయంలో ప్రజల భారాన్ని కొంత తగ్గించడంలో దోహదపడుతోంది. దీంతో దేశవ్యాప్తంగా 14.2 కిలోల సిలిండర్ ధరలు ఢిల్లీలో రూ.903, కోల్‌కతాలో రూ.929, ముంబైలో రూ.902.50, చెన్నైలో రూ.918.50గా ఉంది. ఉజ్వల కింద వినియోగదారులు మొత్తం రూ.400 తగ్గింపును పొందుతున్నారు. ఇదే క్రమంలో సెప్టెంబరు 1 నుంచి 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధర రూ.157 తగ్గిస్తున్నట్లు చమురు సంస్థలు ప్రకటించాయి. దీంతో ఢిల్లీలో సిలిండర్ ధర రూ.1,522.50, కోల్‌కతాలో రూ.1,636, ముంబైలో రూ.1,482, చెన్నైలో రూ.1,695కి అందుబాటులోకి రానుంది. ఇదే క్రమంలో కేంద్రం ప్రకటించిన రూ.200 తగ్గింపును కాంపెన్ సేట్ చేసే క్రమంలో చమురు కంపెనీలకు కూడా పన్ను ఊరటను కలిగించింది. అలా తగ్గించిన పన్ను మొత్తాన్ని పరోక్షంగా తగ్గింపు పేరుతో ప్రజలకు అందించే ప్రయత్నం మోడీ ప్రభుత్వం చేసినట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇందుకోసం దేశీయ లిక్విడ్ పెట్రోలియం గ్యాస్, లిక్విఫైడ్ ప్రొపేన్, లిక్విఫైడ్ బ్యూటేన్‌లపై దిగుమతులపై అమల్లో ఉన్న 15శాతం అగ్రి సెస్ మొత్తాన్ని సెప్టెంబరు 1, 2023 నుంచి సున్నాకు తగ్గించింది. తద్వారా కంపెనీలు తగ్గింపు ధరలను ప్రభుత్వ హామీ మేరకు సామాన్యులకు అందించడానికి వీలు ఏర్పడింది.



## 1000 కోట్లకు చేరువలో యుపిఐ లావాదేవీలు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** దేశీయ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) చెల్లింపుల్లో సరికొత్త రికార్డులు నమోదయ్యాయి. ఈ యేడాది ఆగస్టులో తొలిసారిగా 1000 కోట్ల లావాదేవీలతో చారిత్రాత్మక మార్కును అధిగమించినట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ఒక ప్రకటనలో తెలిపింది. అయితే కచ్చితమైన గణాంకాలను ఎన్‌పిసిఐ వెల్లడించలేదు. ఆగస్టు 29 నాటికి 989 కోట్ల యుపిఐ లావాదేవీలు జరిగాయని ఎన్‌పిసిఐ స్పష్టం చేసింది. ఆగస్టు నెలలో రోజుకు సగటున 33 కోట్ల లావాదేవీలు జరిగాయి. దీని ప్రకారం ఆగస్టు నెల మొత్తానికి దాదాపు 1050 కోట్ల యూపిఐ లావాదేవీలు నమోదు కానున్నాయి. ఇది నెలవారీగా 5శాతం వృద్ధి.



ఎన్‌పిసిఐ డేటా ప్రకారం, జులైలో మొత్తం 996 కోట్ల లావాదేవీలు నమోదవగా, వాటి విలువ రూ.15.34 లక్షల కోట్లకు చేరుకున్నాయి. 2016లో యుపిఐ చెల్లింపుల విధానం ప్రారంభమవగా, 2019 అక్టోబర్‌లో తొలిసారి 100 కోట్ల లావాదేవీలు జరిగాయి. ఆ తర్వాత 2020 కోట్లబర్‌కు 200 కోట్లు, 2021 జులైలో 300 కోట్లు, 2021 అక్టోబర్‌లో 400 కోట్లు, 2022 మార్చిలో రూ.500 కోట్లు, 2022 జులైలో 600 కోట్లు, 2022 అక్టోబర్‌లో 700 కోట్లు, 2023 జనవరిలో 800 కోట్లు, 2023 మేలో 900 కోట్ల లావాదేవీల మార్కు నమోదయ్యాయి. యుపిఐ లావాదేవీలు 2018-2022 మధ్య విలువ పరంగా 1,320 శాతం, సంఖ్యాపరంగా 1,876శాతం పెరిగాయి. 2018లో మొత్తం 374.63కోట్ల లావాదేవీలు జరగ్గా, 2022లో 7,403.97 కోట్లకు చేరుకున్నాయి. విలువపరంగా 2018లో రూ.5.86లక్షల కోట్లు కాగా, 2022లో రూ.83.2 లక్షల కోట్లని ఎన్‌పిసిఐ పేర్కొంది.

## టాప్ 15 స్టార్టప్‌ల్లో అంబానీ పెట్టుబడులు

**ముంబై, సెప్టెంబరు 1:** ఆసియాలోనే అత్యంత సంపన్నుడిగా ఉన్న వ్యాపారవేత్త ముఖేష్‌అంబానీ. మారుతున్న టెక్నాలజీ, వ్యాపార విపణిలో తాను వెనకపడకుండా టాప్ స్టార్టప్ కంపెనీలను వెతికి పెట్టుబడులు పెడుతూ రిలయన్స్ ఇండస్ట్రీస్‌ను ముందుకు తీసుకెళుతున్నారు. స్థానిక స్టార్టప్ కంపెనీల్లో వేల కోట్లు పెట్టుబడిగా పెడుతున్నారు. ముందుగా కిరాణా డెలివరీ యాప్ డన్జోలో రూ.1,490 కోట్ల పెట్టుబడితో 25.8శాతం వాటాను దక్కించుకున్నారు. అలాగే ఆన్‌లైన్ మందుల వ్యాపారంలో ఉన్న నెట్ మెడ్స్ కంపెనీని స్వాధీనంచేసుకోగా, రూ.620 కోట్ల పెట్టుబడితో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ ఆగస్టు 2020లో మెజారిటీ విటలిక్‌ని కొనుగోలు చేసింది. అలాగే బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఆస్టేరియా అనే రోబోటిక్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డ్రోన్‌ల తయారీ కంపెనీలో 51.78శాతం వాటాలనురూ.23.12 కోట్లకు కొనుగోలు చేసింది. అలాగే ఏఐ ఆధారిత లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ ఎంబిబేలో సుమారు రూ.1,40కోట్లను పెట్టుబడిగా పెట్టింది. అలాగే హైదరాబాద్ ఆధారిత దేశీయ ఎస్‌ఎఎస్ స్టార్టప్ నౌఫ్లోట్స్ టెక్నాలజీస్‌ను 2019లో రూ.141 కోట్లకు కొనుగోలు చేసింది. ఇలాగే గ్లోబల్ రోబోటిక్స్ కంపెనీ యాడ్‌వెర్బ్ స్టార్టప్ కంపెనీని రిలయన్స్ రిటైల్ 4,12 మిలియన్లకు కొనుగోలు చేసింది. ఇది ఇంట్రాలాజిస్టిక్స్ ఆటోమేషన్ రంగంలో పనిచేస్తోంది. ఓపెన్ టెలికం



ప్లాట్‌ఫారమ్ సొల్యూషన్‌ల ర్యాడిసేస్ పేరుతో జూన్ 2018లో 74మిలియన్ డాలర్లకు దక్కించుకుంది. మహిళల లోదుస్తుల బ్రాండ్ క్లోవియాను రూ.950కోట్లకు కొనుగోలు చేసింది. రిటైల్ వ్యాపారాలు వృద్ధిని వేగవంతం చేయడంలో సహాయపడే ఫైండ్ కంపెనీలో రూ.190 కోట్లు ఇన్వెస్ట్‌చేసింది. రిలయన్స్ జియో డిజిటల్ సర్వీసెస్ సంభాషణ ఏఐ ప్లాట్‌ఫారమ్ అయిన హాప్టిక్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.700 కోట్లకు డీల్ జరిగింది. స్థానిక భాషా సాంకేతికతను అందించే రెవెరీని రూ.190 కోట్లతో మెజారిటీ వాటాలను సొంతం చేసుకుంది. ముంబైకి చెందిన హైపర్-లోకల్ లాజిస్టిక్స్ స్టార్టప్ గ్రాబ్ సర్వీసులో 83శాతం వాటా కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.146 కోట్లు చెల్లించింది. సాఫ్ట్‌వేర్ కంపెనీ సి-స్క్వేర్‌లో రిలయన్స్ దాదాపు 82 శాతం ఈక్విటీ కేపిటల్ కోసంరూ.82 కోట్లను చెల్లించింది. ఈ-లెర్నింగ్ వస్తువులు, సేవలను ఉత్పత్తి చేసే బెంగళూరుకు చెందిన ఫన్‌టూట్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ 90.5శాతం వాటాను రూ.71.64 కోట్లకు కొనుగోలు చేసింది. చివరగా 5జి ఫిక్స్‌డ్ వైర్‌లెస్ కనెక్షన్ అందించే మిమోసా నెట్‌వర్క్స్‌ను జియోరాడిసిస్ కార్పొరేషన్ ద్వారా 60 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది.

## వాణిజ్యం

## ఇక కందిపప్పు ధరల వంతు..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** నూనెలు, ఉల్లిపాయలు, టమాటాలు అయిపోయాయి. ఇప్పుడు కందిపప్పు వంతు వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో గత 8 నెలల్లో కందిపప్పు ధర 55 శాతం ధర పెరిగింది. ప్రస్తుతం కిలో రూ.160-170మధ్య పలుకుతుండగా, బ్రాండెడ్ కందిపప్పును రూ.180కిపైనే విక్రయిస్తున్నారు. మున్ముందు ధర రూ.200దాటే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. సాగు తగ్గడమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. ఈ యేడాది జనవరిలో కిలో కందిపప్పు ధర రూ.98 నుంచి రూ.110 వరకు ఉంది. ఆగస్టులో రూ.170కి చేరుకుంది. అంటే గత 8 నెలల్లో 55శాతం పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో గతంలో గరిష్టంగా 8.50 లక్షల ఎకరాల్లో కందిపప్పు సాగుచేసేవారు. గతేడాది ఇది 6 లక్షల ఎకరాలకు పడిపోయింది. ఈ పంట ద్వారా 1.09 లక్షల టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేయగా, వర్షాల కారణంగా దిగుబడులు పడిపోయాయి. మరోవైపు ఈ యేడాది కందిసాగు దారుణంగా పడిపోయింది. ఆగస్టు నెలాఖరు నాటికి 292 లక్షల ఎకరాల్లోనే సాగు చేశారు. దేశవ్యాప్తంగానూ కంది సాగు గణనీయంగా తగ్గడం కూడా ధరల పెరుగుదలకు కారణంగా చెబుతున్నారు. 2018లో దేశంలో 43 లక్షల కందిపప్పు ఉత్పత్తి కాగా, ఈ యేడాది ఇప్పటి వరకు 34 లక్షల టన్నులకు పడిపోయింది. ఈ నేపథ్యంలో ధరల పెరుగుదలను నియంత్రించేందుకు కందిపప్పును దిగుమతి చేసుకోవాలని కేంద్రం భావిస్తోంది.

## పాక్‌లో రూ.300 దాటిన పెట్రో డీజిల్

**ఇస్లామాబాద్, సెప్టెంబరు 1:** పొరుగు దేశం పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. దాంతో ధరల భారం మోయలేక ప్రజలు అల్లాడి పోతున్నారు. తాజాగా వారిపై మరో పిడుగు పడింది. పెట్రోల్, డీజిల్ ధరలు రూ.300 మార్క్ దాటేశాయి. పాక్ చరిత్రలో చమురు ధరలు ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. పాకిస్థాన్ ఆర్థిక మంత్రిత్వ శాఖ చమురు ధరలపెంపుపై ప్రకటన చేసింది. రూ.14.91 పెరగడంతో లీటరు పెట్రోల్ ధర రూ.305.36కు చేరింది. హైస్పీడ్ డీజిల్ ధర రూ.311.84కి పెరిగింది. హెస్‌డి ధరను రూ.18.44 మేర పెంచడంతో ఈ మార్పు చోటు చేసుకుంది. ప్రస్తుతం డాలరుతో పోలిస్తే పాక్ రూపాయి మారకం విలువ రూ.305.6గా ఉంది. కరెన్సీ విలువ భారీగా పతనమవుతుండడంతో సెంట్రల్ బ్యాంకు వడ్డీరేట్లను పెంచాల్సిన పరిస్థితి నెలకొంది. పెరుగుతున్న విద్యుత్ బిల్లుల భారం మోయలేక ప్రజలు ఇటీవల దేశవ్యాప్తంగా పలుచోట్ల నిరసనకు దిగారు. తమ బిల్లుల్ని కాల్చివేశారు. పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అధికారులతో ఘర్షణకు దిగారు. ఈ సమస్య పరిష్కారానికి తాము ప్రయత్నిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రస్తుత పరిస్థితుల్లో పాకిస్థాన్ అంతర్జాతీయ ద్రవ్యనిధి ఇచ్చే రుణాలపైనే ఆధారపడుతోంది.



## లాభాల్లో స్టాక్ సూచీలు

**ముంబై, సెప్టెంబరు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఉదయం సెన్సెక్స్ 64,855.51 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 555.75 పాయింట్లు పెరిగి 65,387.16 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 19,258.15 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 181.50 పాయింట్లు పెరిగి 19,435.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.71 వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, ఎల్‌అండ్‌టి, సన్‌ఫార్మా మినహా మిగిలిన షేర్లన్నీ లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మారుతి సుజుకి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా బజాజ్ ఫైనాన్స్, విప్రో, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.